# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ శుక్రవారం 05-04-2024 సంపుటి: 17 సంచిక: 26 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్ఠి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్ఠి ఆదివారము వరకు ఇంథలి తిధులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

**జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్**



హైదరాబాద్,ఎప్రిల్4: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మిగతా 2లో..

## స్టీఫెన్ రవీంద్రపై డిఎస్పీ ఫిర్యాదు



హైదరాబాద్,ఏప్రిల్4: సైబరాబాద్ మాజీ సీపీ, ప్రస్తుత హోంగార్డ్స్ ఐజీ స్టీఫెన్ రవీంద్రపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కమాండ్ కంట్రోల్ డీఎస్పీ గంగాధర్ ఫిర్యాదు చేశారు. తాను నార్సింగి సీఐగా ఉన్నప్పుడు భూ వివాదంలో జోక్యం చేసుకున్నానని ఆరోపిస్తూ

మిగతా 2లో..

# మద్యం కేసులో అసలు సూత్రధారి కవితే

అవినీతి కేసుల్లో ఆడవారికి బెయిల్ ఇవ్వరాదు

అప్రూవర్‌కు బెదిరింపులు.. ఆధారాలు ధ్వంసం

కవితపై కోర్టులో ఈడీ వాదనలు

సోమవారానికి తీర్పును వాయిదా వేసిన కోర్టు

కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట

సిఎం పదవి తొలగించాలన్న పిటిషన్ తిరస్కరణ



న్యూఢిల్లీ,ఏప్రిల్4: కవితకు వ్యతిరేకంగా చాలా ఆధారాలు ఉన్నాయి. దిల్లీ మద్యం కుంభకోణానికి కవితే ప్రణాళిక రచించారు. ఆమె తన ఫోన్ డేటాను డిలీట్ చేశారు. దర్యాప్తులో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. పది ఫోన్లు ఇచ్చినా అన్నీ ఫార్మాట్ చేసే ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన తర్వాత 4 ఫోన్లను కవిత ఫార్మాట్ చేశారు. నిందితులు వందల డిజిటల్ డివైజ్‌లను ధ్వంసం చేశారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని కవిత బెదిరించారు. తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దని బెదిరించారు. ఆమె చిన్న కుమారుడు ఒంటరి కాదు. సోదరుడు, కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నారు. కుమారుడి పరీక్షల కోసం మధ్యంతర బెయిల్ అడిగారు. కొన్ని పరీక్షలు ఇప్పటికే

మిగతా 12లో..

**దిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై రౌజ్ అవెన్యూ కోర్టులో వాదనలు ముగిశాయి. ఈడీ దాఖలు చేసిన కౌంటరుపై కవిత తరఫు న్యాయవాదులు రిజాయిండర్ దాఖలు చేశారు. కుమారుడి పరీక్షల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కవిత తరఫున మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్షులను ప్రభావితం చేస్తారని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు.**



**నల్లగొండ పార్లమెంటుపై ప్రధాన రాజకీయ పార్టీలు ఫోకస్ పెట్టాయి. ఆయా ప్రధాన పార్టీలు ముమ్మర కసరత్తు అనంతరం అభ్యర్థులను ప్రకటించాయి. సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ గట్టి పట్టుదలతో ఉంది. గతంలో ఇక్కడి నుంచి ఉత్త్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట మినహా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ జెండా పాతింది. ఈ క్రమంలో ఎలాగైనా కాంగ్రెస్‌ను ఢీకొని సత్తా చాటాలని కమలం, గులాబీ పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. నియోజకవర్గాల వారీగా ఆయా పార్టీల అంతర్గత సమావేశాలతో అభ్యర్థులు తమ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు. నల్గొండలో పాగా వేసేందుకు ప్రధాన పార్టీలు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నాయి. గెలుపు కోసం అధికార, విపక్షాలు వ్యూహరచనల్లో మునిగి తేలుతున్నాయి.గతంలో మాదిరిగానే ఎంపి ఎన్నికల్లో అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత కలసి వస్తుందని గులాబీ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తమ సిట్టింగ్ పార్లమెంటు స్థానాన్ని నిలబెట్టుకునేందుకు హస్తం పార్టీ నేతలు వ్యూహరచన చేస్తున్నారు.**

# నల్లగొండలో త్రిముఖపోరు!



గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్తాచాటిన కాంగ్రెస్

మరోమారు విజయంపై దృష్టిపెట్టిన హస్తంపార్టీ

నల్గొండ,ఏప్రిల్4 : కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో తండ్రి జానారెడ్డి, రఘువీర్ రెడ్డి సోదరుడైన నాగార్జునసాగర్ కాంగ్రెస్ నాయకుడు కుందూరు జయవీర్ రెడ్డి సైతం ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. పార్లమెంటు పరిధిలోని సీనియర్లయిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మిగతా ఎంఎల్‌ఎలంతా కలసి తన కుమారుడు రఘువీర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని జానారెడ్డి కోరినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయా నియోజకవర్గాల పరిధిలో ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో 5 లక్షల మెజార్టీ లక్ష్యంగా పని చేయాలని సీనియర్ నాయకుడు జానారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 1952లో నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ ఏర్పాటు తర్వాత మొదట్లో కమ్యూనిస్టులు గెలవగా ఆ తరువాత ఓసారి టిడిపి, అనంతరం కాంగ్రెస్ అభ్యర్థుల హవా

మిగతా 12లో..

## ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం మరో కీలకమలుపు

లోతైన దర్యాప్తుతో వెలుగులోకి సంచలన విషయాలు

ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలోనూ ట్యాపింగ్

రాధాకిషన్‌రావు కనుసన్నల్లో మొత్తం వ్యవహారం

ఫలితాల తరువాత హార్డ్‌డిస్క్‌ల ధ్వంసం

వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్ వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్4: పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. ఈ వ్యవహారం రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారింది. కేసు లోతుల్లోకి వెళ్లేకొద్దీ.. సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫాంహౌస్ ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్ సంచలన విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు. గురువారం నాడు ఆయన మీడియాకు పలు విషయాలను వెల్లడించారు.

మిగతా 2లో..

# ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌కే సాధ్యం

బిఆర్‌ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదు

గత పాపాలకు బాధ్యత లేదన్నట్లుగా బిఆర్‌ఎస్ వైఖరి

వ్యక్తిగత, రాజకీయ అవసరాలకు ట్యాపింగ్ దుర్వినియోగం

బిఆర్‌ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ చేయదు

తెలంగాణలో 12నుంచి 14 సీట్లు గెలవబోతున్నాం

తుక్కుగూడ నుంచే కాంగ్రెస్ సమరశంఖం పూరిస్తాం

డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



రంగారెడ్డి,ఎప్రిల్4: దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకైక దిక్కు కాంగ్రెస్ మాత్రమేనని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అవాస్తవాలు మాట్లాడే బీఆర్‌ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదని ఎద్దేవా చేశారు. 10 ఏళ్లు పాలించిన బీఆర్‌ఎస్ నాయకులు గత పాపాలకు బాధ్యత లేదంటే ఎలా అని నిలదీశారు. దేశ భద్రతకు వాడాల్సిన కమ్యూనికేషన్ వ్యవస్థను కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిగత అవసరాలకు వినియోగించారని ధ్వజమెత్తారు. తుక్కుగూడలోని ' జన గర్జన' సభ ఏర్పాట్లను గురువారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కదం తొక్కుదాం.. కాంగ్రెస్ తడాఖా దేశానికి చాటుదామని

మిగతా 2లో..

# ఉన్నతస్థాయి దర్యాప్తు సాగాలి

ఫోన్ ట్యాపింగ్‌లో కేసీఆర్ కుటుంబాన్ని విచారించాలి

బిఆర్‌ఎస్ గుర్తింపును ఈసీ వెంటనే రద్దుచేయాలి

పౌరులహక్కులకు భంగం కలిగించిన వారిని శిక్షించాలి

ఈ వ్యవహారంలో ఉన్నతస్థాయి దర్యాప్తు సాగాలి

గవర్నర్‌ను కలిసి దర్యాప్తు కోసం విన్నవిస్తాం

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్4: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రమైన అంశమని, ఇది రాజకీయ స్వప్రయోజనాలకు వాడుకున్న కెసిఆర్‌పై చర్యలు తసీఉకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఇది అషామాషీ కేసు కాదని.. కక్ష సాధింపు చర్యేనని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేలా బీఆర్‌ఎస్ వ్యవహరించిందని మండిపడ్డారు. పౌరుల హక్కులకు బీఆర్‌ఎస్ భంగం కలిగించదన్నారు. రాజకీయపరమైన లబ్ది కోసమే ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. దుబ్బాక, మునుగోడు బైపోల్ టైమ్ లో కూడా

మిగతా 2లో..

**జపాన్‌లో భారీ భూకంపం..**

రిక్టరు స్కేలుపై 6.3గా తీవ్రత నమోదు..!

టోక్యో,ఏప్రిల్4: గత కొద్దీ రోజుల నుండి తూర్పు ఆసియా దేశాలను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. ఇందులో

మిగతా 12లో..

## రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

**అభినందించిన ఖర్గే, పార్టీ నేతలు**

**రాజ్యసభ సభ్యునిగా వద్దిరాజు ప్రమాణం**

న్యూఢిల్లీ,ఏప్రిల్4: రాజ్యసభ సభ్యురాలిగా సోనియా గాంధీ ప్రమాణం చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌కడ ప్రమాణం చేయించారు. ఇన్నాళ్లు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సారి లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. వయసు రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ తరవాత ఆమెని కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ నుంచి

మిగతా 12లో..





## ఆర్టికల్ 370 పునరుద్ధరిస్తాం

సీఏఏ, ఉగ్రవాద వ్యతిరేక చట్టాల రద్దు

సీపీఎం(ఐ) పార్టీ మేనిఫెస్టో విడుదల

న్యూఢిల్లీ,ఏప్రిల్4: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సీపీఎం పార్టీ తన మేనిఫెస్టోను విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం, మనీలాండరింగ్ నిరోధక చట్టం వంటి కఠినమైన చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రకటించిన

మిగతా 12లో..



## సందేశ్‌ఖాళీ ఘటనపై హైకోర్టు ఆగ్రహం

ప్రభుత్వానికి ఇది సిగ్గుచేటన్న ధర్మాసనం

టీఎంసీ నేత షేక్ షాజహాన్ అకృత్యాలపై మండిపాటు

నిందితుడిని పట్టుకునేందుకు 55 రోజులు కాలయపాన

మమతా బెనర్జీ ప్రభుత్వ తీరుపై ఆక్షేపణ

12లో

# సంపాదకీయం

## కాంగ్రెస్‌కు తుక్కుగూడ సెంటిమెంట్ !

గత ఎన్నికల్లో విజయఢంకా మోగించిన కాంగ్రెస్ పార్టీకి సెంటిమెంట్ పట్టుకుంది. అదే తుక్కుగూడ. గత ఎన్నికల్లో తుక్కుగూడా నుంచే కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రకటించింది. ఆరు గ్యారెంటీలను సోనియాతో ప్రకటించారు. ఇది బాగా కలసి వచ్చింది. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ తెలంగాణలో అధికారం హస్తగతం చేసుకుంది. దివంగత వైఎస హయాంలో చేవెళ్ల సెంటిమెంట్ ఉండేది. ఆయన ఏ పనిచేసినా అక్కడినుంచే మొదలు పెట్టారు. చేవెళ్ల నుంచే పాదయాత్ర చేసి విజయం సాధించారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు తుక్కుగూడ బాగా కలసివచ్చింది. అందుకేనేమో మరోమారు పార్లమెంట్ ఎన్నికల ముందు ఇక్కడి నుంచే కాంగ్రెస్ ఎన్నికల సభ నిర్వహించింది. దేశ ముఖచిత్రాన్ని మార్చివేసే కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే ఎన్నికల శంఖారావం ఊదాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఇక్కడే జాతీయస్థాయి మేనిఫెస్టో విడుదల చేయబోతున్నారు. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని పదేళ్ల ఎన్డీఏ పాలనకు చరమగీతం పాడాలనే కృతనిశ్చయం తో ఉంది. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోను తెలంగాణ గడ్డమీద, అదీ శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించిన తుక్కుగూడ వేదికగానే విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ సెంటిమెట్‌ను బాగా నమ్ముకున్న కాంగ్రెస ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్న ధీమా తో ఉన్నారు. ఇదే జరిగితే తెలంగాణ కాంగ్రెస్‌కు కూడా కలసివచ్చే అంశంగానే చూడాలి. ఈ నెల 6వ తేదీన తుక్కుగూడలో 'జనజాతర' పేరిట నిర్వహించే భారీ బహిరంగ సభలో మేనిఫెస్టోతో పాటు తాము అధికారంలోకి వస్తే అమలు చేయనున్న అయిదు గ్యారంటీలను కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్రకటించనుంది. అందుకే సిఎం రేవంత్ సహా మంత్రులు తుక్కుగూడా ఏర్పాట్లపై దృష్టి సారించారు. తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో జన జాతర బహిరంగ సభను కాంగ్రెస్ నిర్వహించనుంది. మైదానం పక్కనే వాహనాల పార్కింగ్‌కు సుమారు 300 ఎకరాల స్థలం అందుబాటులో ఉంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పాలనసాగిస్తున్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలను కాంగ్రెస్ అమలు చేస్తోంది. అన్ని వర్గాలకు సంక్షేమం అందజేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెబుతోంది ప్రభుత్వం. ఈ నేపథ్యంలో జనజాతర సభకు ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు అన్నిగ్రామాలు, పట్టణాలు, నగరాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇప్పటికే తుక్కుగూడ జన జాతర సభ ప్రాంగణాన్నిసందర్శించి సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వాసనసభ ఎన్నికలకు తుక్కుగూడ నుంచే ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సమరశంఖం పూరించింది. తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబరు 17న తుక్కుగూడలో విజయభేరి పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించింది. విజయభేరి వేదిక మీద నుంచే సోనియగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. ఆమె ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందని సెంటిమెంట్ గా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమకు కలిసివచ్చిన తుక్కుగూడ నుంచే లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. తుక్కుగూడ వేదికగా నిర్వహించిన విజయభేరి సభలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరుతుందని కుండబద్దలు కొట్టి చెప్పారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ప్రజలంతా ఆహ్వానితులేనని ప్రకటించారు. అవే మాటలను ఆయన ఎన్నికల ప్రచారంలో పదే పదే పునరుద్ఘాటించారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. డిసెంబరు 9కి రెండు రోజులు ముందే ఏడో తేదీన రేవంత్ రెడ్డి సర్కార్ కొలువుదీరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తుక్కుగూడ వేదికగానే.. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఢిల్లీ రాంలీలా మైదాన్‌లో జూన్ 9 న ఎర్రకోటపై జెండా ఎగురవేస్తామని ప్రకటించనున్నట్లు సమాచారం. శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన ప్రతి మాట ప్రజల్లో బలమైన ముద్ర వేయడంతో పాటు నిజమవడంతో ఇప్పుడు ఆయన చేసే ప్రకటనలపై ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అందుకే తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ ఎన్నికల సమరశంఖం పూరించబోతోంది. ఇక్కడే దేశానికి పలు హామీలు ఇవ్వనుంది. మోడీ నాయకత్వంలో దేశం ఎలా దెబ్బతిన్నదీ వివరించబోతున్నది. కాంగ్రెస్ వస్తే ఏమేం మంచి పనులు చేస్తారో కూడా ప్రకటించబోతున్నది. మోడీని ఎందుకు దూరం పెట్టాలో కూడా వివరించబోతున్నది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంతవరకు ఈ ఎన్నికలు జీవనమరణ సమస్య లాంటివి. ఈ ఎన్నికల్లో ఓటమి పాలయితే ఇక మోడీని ఆపడం కష్టమే గాకుండా నిలవరించలేమని కాంగ్రెస్ పార్టీకి తెలుసు. అందుకే ఈ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ఇండియా కూటమి కలసి ప ఓటో చేస్తోంది. సీట్ల షేరింగ్‌లో కూడా కాంగ్రెస్ కొంత పట్టువిడుపులతో ముందుకు సాగుతోంది. రేవంత్ రెడ్డి ప్రోద్భలంతోనే తుక్కుగూడను ప్రచారానికి ఎంచుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక తదితరలుఉ సమావేశానికి వస్తారు. దక్షిణాదిలో పట్టు సాధించాలని చూస్తున్న బిజెపికి లేదా మోడీకి చెక్క పెట్టేందుకే ఇక్కడ సభను నిర్వహించాలన్న ఆలోచన కూడా ఉండివుంటుంది. మొత్తంగా తుక్కుగూడ కలసివస్తుందా లేదా అన్నది చూడాలి.

### ప్రజాస్వామ్య పరిరక్షణ

# కాంగ్రెస్‌కే సాధ్యం



మొదటిపేజీ తరువాయి..

పిలుపునిచ్చారు. తుక్కుగూడ ' జన గర్జన' సభ ఈ దేశానికి దిశానిర్దేశం చేయ నుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోను తుక్కుగూడ సభ నుంచే ఏఐసీసీ నాయకత్వం ప్రకటించనుందని తెలిపారు. వ్యక్తిగత కుటుంబ జీవితాలు, వ్యాపారాలు, అధికారులు, జడ్జీలు ఏం మాట్లాడుకుంటున్నారో నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ నేతలు తెలుసుకున్నారని విరుచుకుపడ్డారు. జూన్ మాసంలో వచ్చిన వర్షాలను కేసీఆర్ ఒడిసి పట్టలేదన్నారు. అవసరం లేకున్నా గొప్పల కోసం నాగార్జున సాగర్ నీటిని కిందికి ఎందుకు వదిలారని ప్రశ్నించారు. 64.75 లక్షల మంది రైతులకు రైతుబంధును రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. రైతుబీమా కింద రూ. 1500 కోట్ల ప్రీమియం ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు. ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులు, పెన్షనర్లకు జీతాలు అందజేస్తున్నామని చెప్పారు. 30 వేల ఉద్యోగాలను మూడు నెలల్లో ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామని అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు వరంగల్ నుంచి మహబూబ్‌నగర్ వరకు తుక్కుగూడ సభకు కదలి రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ చేతగాని తనం వల్లే తెలంగాణలో నీటి ఎద్దడి వచ్చిందని భట్టి విక్రమార్క అన్నారు. వర్షాకాలంలో పడిన వర్షాల కారణంగా వచ్చిన నీటిని వడిసి పట్టుకోకుండా ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు నీటిని ఎందుకు అందించడం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అయినా రాష్ట్రంలో నీటి సమస్య ఉండకూడదని యుద్ధ ప్రాతిపదికన పనిచేసి నీటి సమస్య లేకుండా చేశామని చెప్పారు. పొలాల్లో పెట్టే దిష్టి బొమ్మల వలే పొలాల వెంట మాజీ సీఎం కేసీఆర్ తిరుగుతూ నీళ్లు అందించలేదని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దశాబ్ద కాలంలో కాంగ్రెస్ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 12 నుంచి 14 ఎంపీ సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో గతంలో ఉన్నవారు కూడా కాంగ్రెస్ నాయకులేనని బీఆర్ఎస్ ఖాళీ అవ్వడం ఖాయమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కాంగ్రెస్‌కి పోటీనే కాదని భట్టివిక్రమార్క చెప్పారు. దేశంలో బీజేపీ పతనం మొదలైంద న్నారు. యువత భవిష్యత్ దృష్ట్యా ఆచి తూచి ఓటు వేయాలని కోరారు. మనందరి భవిష్యత్ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మనం వేసే ఓటు మీద ఆధారపడి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను, వనరులను అల్లకల్లోలం చేసిన దుర్మార్గపు పార్టీకి ప్రజలు గుణ పాఠం చెప్పారన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎవరినైనా ప్రశ్నించాలంటే భయం, రాయాలంటే భయపడే పరిస్థితుల నుంచి ప్రతి పౌరుడు ఓటు వేసి ఆ పార్టీని బొంద పెట్టారని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని కరెంట్ సమస్యలు రాకుండా మెరుగైన విద్యుత్ అందిస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి దగ్గర నుంచి మొదలు పెడితే తనతో పాటు ప్రతి మంత్రి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ వలే రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టం, పెట్టలేమన్నారు. సీఎం, మంత్రులు ఎవరు ఢిల్లీ వెళ్లిన ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలకు కావాల్సిన నిధులు తీసుకు రావడానికేనని వివరించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కావాల్సిన పనులకు అడ్డంకులు ఉంటే సీఎం రేవంత్ వెంటనే ఆ అడ్డంకులు తొలగించారని చెప్పారు. 10 ఏళ్ల నుంచి అభివృద్ధి పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికొదిలేస్తే వాటిని గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేవలం మూడు నెలల్లో ఏయే శాఖల్లో పెండింగ్ పనులు ఉన్నాయో ఆ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మ్మం జిల్లా సింగరేణి పుట్టిన ప్రాంతం, ఈ రోజు సింగరేణి గానీ, అత్యంత విద్యుత్ వెదజల్లే ప్రాంతమని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కూడా రవాణా ఖర్చు తగ్గించేందుకు కృషి చేస్తున్నార న్నారు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పని చేస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తుక్కుగూడ లో బహిరంగ సభ ఏర్పాటు చేసి 6 గ్యారెంటీలు ప్రకటించామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ గ్యారెంటీలను అమలు చేశామని తెలిపారు. ఇప్పుడు అదే ప్రాంతంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి దేశంలో అమలు చేసే గ్యారెంటీల గురించి ఏఐసీసీ అగ్ర నేతలు ప్రకటిస్తారని అన్నారు. బహిరంగ సభను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి విజయవంతం చేయాలని భట్టివిక్రమార్క పిలుపునిచ్చారు.

### ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం

# మరో కీలకమలుపు

మొదటిపేజీ తరువాయి..

మాజీ డీసీపీ రాధ కిషన్ రావు పోలీస్ కస్టడీపై కోర్టు అనుమతితో ఆయనను తిరిగి కస్టడీలోకి తీసుకున్నామని చెప్పారు. 10 తేదీ వరకు టాస్క్ ఫోర్స్ రాధా కిషన్ రావును విచారిస్తుందని వెస్ట్ జోన్ డీసీపీ తెలిపారు. ఈ కేసులో ఆయన నుంచి చాలా విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని డీసీపీ తెలిపారు. ఎస్ఐబీలో హార్డ్ డిస్కుల ధ్వంసం కేసులో కుట్రధారుడిగా రాధాకిషన్ రావు ఉన్నారని చెప్పారు. ఈ కేసులో కొంతమంది ప్రముఖుల ప్రొఫైళ్లను అనధికారకంగా తయారుచేసి అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు.ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించి పలువురి ప్రొఫైల్లని రాధాకిషన్ రావు తయారు చేశాడని వెస్ట్‌జోన్ డీసీపీ వెల్లడించారు. ఆయన బెదిరింపులకు పాల్పడి ఒక పార్టీకి డబ్బులు చేరే విధంగా చేశాడన్నారు. కాంగ్రెస్‌కి అనుకూలంగా ఫలితాలు రావడంతో హార్డ్ డిస్కులను ధ్వంసం చేయించాడన్నారు. ఎస్ఐబీలోని హార్డ్ డిస్కులను ధ్వంసం చేసిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకి రాధాకృష్ణ సహకరించాడని చెప్పారు.



పలువురి ప్రొ÷ల్స్‌కు సంబంధించిన వ్యవహారాలను బయటకు రాకుండా ఉండటానికి ఆధారాలను ధ్వంసం చేశారని వెస్ట్ జోన్ డీసీపీ తెలిపారు. కాగా.. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులోమాజీ డీసీపీ రాధ కిషన్ రావు పాత్ర ఉన్నట్లు విచారణలో తేలింది. ఫాంహౌస్ ఎపిసోడ్ పూర్తిగా ఫోన్ ట్యాపింగ్ వల్లే జరిగినట్లు హైదరాబాద్ పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫాంహౌస్‌లో ఆపరేషన్ కంటే ముందు రాధ కిషన్ రావు 74 డివైసులను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఆయన నేతృత్వంలోనే ఎమ్మెల్యేల కొనుగోలు ఎపిసోడ్ నడిచినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం రాధ కిషన్ రావు పరిధిలో లేకపోయినా గత కేసీఆర్ ప్రభుత్వం ఆయన కనుసన్నుల్లోనే నడిపించినట్లు తెలుస్తోంది. నంద కుమార్ ఫోన్ ట్యాపింగ్ చేసి ఫాంహౌస్ ఎపిసోడ్‌కు రాధ కిషన్ రావు స్కెచ్ వేసినట్లు సమాచారం. ఈ కేసులో భాగంగానే సీసీటీవీ కెమెరాలను ఐటీ ఇన్‌స్పెక్టర్ జూపల్లి రమేష్ రావు మానిటరింగ్ చేసినట్లు తెలుస్తోంది. రాధ కిషన్ రావుని కస్టడీకి అనుమతిస్తే మొదట ఫాంహౌస్ కేసుపై హైదరాబాద్ పోలీసులు విచారించే అవకాశాలు ఉన్నాయి. సీసీటీవీ కెమెరాలు, స్పై కెమెరాలు, వాయిస్ రికార్డర్లు, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైస్‌ను రాధ కిషన్ రావు ఏర్పాటు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మునుగోడు ఉపఎన్నికల హడావుడిలో ఉన్న సమయంలో హైదరాబాద్ లో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులకు సంబంధించి వ్యక్తులను అరెస్టు చేసిన కేసులో సంచలన విషయం వెలుగు చూసింది. ఈ కేసుకు మూలం ఫోన్ ట్యాపింగేనని కస్టడీలో ఉన్న మాజీ డీసీపీ రాధాకిషన్ రావు చెప్పినట్లుగా తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు రావు గువ్వల బాలరాజు, రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు, బీరం హర్షవర్ధన్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేశారు. వారు బీజేపీ తో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా తెలియగానే.. ప్రణీత్ రావు ప్రభుత్వ పెద్దలకు తెలియచేసినట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత రాధాకిషన్ రావుతో కలిసి స్పెషల్ ఆపరేషన్ కు ప్లాన్ చేశారని భావిస్తున్నారు. నందకుమార్ తో పాటు స్వామిజీని .. అప్పటి తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ కు పిలిపించారు. అంతకు ముందే ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ హైకమాండ్ ఈ అంశంపై మాట్లాడింది. బేరాల గురించి మొత్తం తెలిసిపోయిందని.. రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేందుకు సహకరించాలని సూచించినట్లుగా తెలుస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్లు ఆఫర్ చేయడంతో వారు అంగీకరించిటన్లుగాతెలుస్తోంది. రోహిత్ రెడ్డికి తెలిసే ఆయన ఫామ్ హౌస్‌లో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ట్రాప్ కెమెరాలను రాధాకిషన్ రావు అండ్ కో ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. చివరికి అనుకున్నట్లుగా ట్రాప్ చేశారు. పట్టుకున్నారు. ఈ కేసు సంచలనం అయింది. ఈ కేసులో ఎమ్మెల్యేలతో బేరాలాడి పట్టుబడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. కేరళకు చెందిన తుషార్ తో పాటు బీజేపీ ముఖ్య నేత బీఎల్ సంతోష్ పేరు కూడా తెరపైకి వచ్చింది. దీంతో వీరిద్దరిని అరెస్టు చేసేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నించారు. ఈ కేసు విచారణకు సీఎం కేసీఆర్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ సిట్ బృందం నోటీసులు ఇవ్వడానికి ప్రత్యేక విమానాల్లో వెళ్లింది. విచారణ సందర్భంగా అధికారులు విమానాల్లో ప్రయాణించడం కామనే అయినా కేవలం నోటీసులు ఇచ్చేందుకు ప్రత్యేక విమానం వినియోగించడం తీవ్ర దుమారం రేపుతోంది. ఇక ఆ ప్రత్యేక విమానం బీఆర్ఎస్ నేతకు చెందినదిగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ప్రత్యేక విమానంలో అధికారులు ఢిల్లీ, కేరళకు వెళ్లారు. బీఎల్ సంతోష్, తుషార్‌కు నోటీసులు ఇవ్వడానికి స్పెషల్ ఫ్లైట్ ను వీరు వినియోగించారు.

### స్టీఫెన్ రవీంద్రపై

# డిఎస్పీ ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి..

రవీంద్ర సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. భూ కబ్జాదారులతో చేయి కలిపి, ఎలాంటి విచారణ చేయకుండానే తనను సస్పెండ్ చేశారన్నారు. దీనివల్ల



పదోన్నతి అవకాశం కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతి అవకాశం పరిశీలించాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ.. న్యాయస్థానం ఉత్తర్వులను స్టీఫెన్ రవీంద్ర లెక్క చేయలేదని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పలువురు కిందిస్థాయి అధికారులను ఆయన ఇబ్బంది పెట్టారంటూ.. ఫిర్యాదు కాపీని సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తా, హోంశాఖ, డీవోపీటీకి పంపించారు.

### జగ్జీవన్‌రామ్ జీవితం

# స్ఫూర్తిదాయకం

మొదటిపేజీ తరువాయి..

బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని బాబూజీ సేవలను సీఎం రేవంత్ స్మరించుకున్నారు. అత్యంత పేదరికంలో జన్మించిన



జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని పేర్కొన్నారు. జాతీయోద్యమం లో పాల్గొన్న ఆయన రాజ్యాంగ పరిషత్ సభ్యునిగానూ సేవలందించారని, స్వాతంత్యానం తరం తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగానూ సేవలు అందించారని తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని సీఎం పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తామన్నారు.

## రాహుల్ ఆస్తుల విలువ 20కోట్లు

న్యూఢిల్లీ,ఏప్రిల్4: కాంగ్రెస్ సీనియర్ రాహుల్ గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేయనున్నారు. బుధవారం ఆయన నామినేషన్‌తో పాటు ఆఆస్తులకు సంబంధించిన అఫిడవిట్ దాఖలు చేశారు. ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ.20 కోట్లు. సొంత వాహనం,ఫ్లాట్ లేవని ఆ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఈ రూ.20 కోట్లలో చరాస్తులు రూ.9.24 కోట్లు. ఇందులో రూ.55 వేల నగదు, రూ.26.25 లక్షల బ్యాంకు డిపాజిట్‌లు, బాండ్‌లు, షేర్‌ల విలువ రూ.4.33 కోట్లు, మ్యూచ్యువల్ ఫండ్స్ విలువ రూ.3.81 కోట్లు, రూ.15.21 లక్షల విలువైన గోల్డ్ బాండ్స్, రూ.4.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలున్నట్టు అఫిడవిట్‌లో రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఇక స్థిరాస్తుల విషయానికొస్తే...వీటి విలువ రూ.11.15 కోట్లుగా ఉంది. ఢిల్లీలోని మెహరౌలీలో వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని రాహుల్‌తో పాటు ప్రియాంక గాంధీ కలిసి కొనుగోలు చేశారు. గురుగావ్‌లో సొంతగా ఆఫీస్ ఉందని అఫిడవిట్‌లో తెలిపారు. ప్రస్తుతం ఈ భూమి విలువ రూ.9 కోట్లుగా ఉంది. అయితే...ఈ భూమి వారసత్వంగా వచ్చినట్టు వివరించారు.

# ఉన్నతస్థాయి దర్యాప్తు సాగాలి

మొదటిపేజీ తరువాయి..

ట్యాపింగ్ జరిగిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. పారిశ్రామికవేత్తలు, ప్రముఖుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని కిషన్ రెడ్డి చెప్పారు. ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసి డబ్బులు వసూల్ చేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరగాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ



అంశంపై మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులోనుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈసీ రూల్స్ ను కేసీఆర్ బ్రేక్ చేశారని ఆరోపించారు. దీనిపై ఈసీ బాధ్యత కూడా ఉందన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని కోర్టు కూడా సుమోటోగా స్వీకరించాలన్నారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ఎజెండాగా పెట్టుకుందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం కరెక్ట్ కాదన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు దమ్ముంటే రాజీనామా చేసిన పార్టీలు మారాలన్నారు. పార్టీ ఫిరాయింపులు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

తెలంగాణలో ఎన్నికల వేళ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నాయకులను కలవరపెడుతోంది. తీగలాగితే డొంక కదిలినట్లు పోలీసుల దర్యాప్తు సాగుతోంది. ఇందులో ఎవరి ప్రమేయం ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. ప్రజాస్వామ్యం, వ్యక్తిగత స్వేచ్ఛను బిఆర్ఎస్ ప్రభుత్వం హరించివేసిందని ఆయన ఆరోపించారు. ఇందులో కేసీఆర్, ఆయన కుటుంబసభ్యుల పాత్రపై ఉన్నతస్థాయి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈసీ కూడా దీన్ని సుమోటోగా స్వీకరించి, బీఆర్ఎస్ గుర్తుపై పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్ష నేతలకు చెందిన ఫోన్లను ఇష్టాను సారంగా ఫోన్ ట్యాంపింగ్ చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారాలను కారణం ఎవరని.. నాటి ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నానన్నారు. ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను సైతం ట్యాంపింగ్ చేసి బెదిరింపులకు పాల్పడినట్లు ఇప్పుడు విచారణలో బయటపడుతోందన్నారు. ఇది చాలా తీవ్రమైన అంశమని పరిణామాలు కూడా తీవ్రంగా ఉంటాయన్నారు.

దేశ భద్రత, సమగ్రతకు ముడిపడిన అంశమన్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి లిఖిత పూర్వకమైన అనుమతి తీసుకునే ట్యాప్ చేయాలని చెప్పారు. నేషనల్ ఇంటిగ్రిటీకు సంబంధించి ఒక వ్యక్తి గురించి పూర్తి వివరాలు అందజేసి, అతను దేశ విద్రోహ శక్తులకు పాల్పడుతున్నట్లు అనుమానం ఉందని, దానికి సంబంధించిన పూర్తి వివరాలు హోం శాఖ కార్యదర్శికి పంపిన తర్వాతే ఫోన్ ట్యాపింగ్ చేయాలని తెలిపారు. కానీ వీటిని ఎక్కడా పాటించకుండా, చట్టాలను గౌరవించకుండా గత ప్రభుత్వం పాలన సాగించిందన్నారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కల్గించడమే అన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర గవర్నర్‌ను కలిసి దర్యాప్తుకు ఆదేశించాల్సిందిగా కోరతానన్నారు. ఇందులో ఎవరు ఉన్నా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఎన్నికల కమిషన్ కూడా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తానన్నారు.

# అమేథీలో స్మృతిపై పోటీకి వాద్రా

### రంగంలోకి దింపాలని కాంగ్రెస్ యోచన
### రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రియాంక భర్త వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్4: యూపిలోని అమేథీ నుంచి కేంద్రమంత్రి స్మృతి ఇరానీని ఢీకొనేందుకు కాంగ్రెస్ రంగం సిద్ధం చేసింది. ప్రియాంక భర్త వాద్రాను రంగంలోకి దింపాలని యోచిస్తోంది. కాంగ్రెస్ వారసత్వంలో ఇప్పుడు అల్లుడు కూడా దిగబోతున్నాడు. ఈ క్రమంలో రాజకీయాల్లోకి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా వెల్లడించారు. తాను రాజకీయాల్లోకి రావాలని అమేథి నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. అమేథి ప్రస్తుత ఎంపీ స్మృతీ ఇరానీ వల్ల నియోజకవర్గ ప్రజలు బాగా నిరాశకు గురయ్యారని చెప్పారు. అందుకే గాంధీ కుటుంబ సభ్యుడిని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్మృతీ ఇరానీని ఎంపీగా గెలిపించి తప్పు చేశామనే భావన ఇప్పటికే ఈ నియోజకవర్గంలో ఉందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అమేథి నియోజకవర్గ ఎంపీగా స్మృతీ ఇరానీ.. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటు పడలేదని.. కేవలం గాంధీ కుటుంబంపై ఆరోపణలు చేయడానికి, వారిని కించ పరచడం కోసమే ఆమె పని చేశారని రాబర్ట్ వాద్రా వివరించారు. అలాగే స్మృతీ ఇరానీని గెలిపించి తప్పు చేశామని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారని.. అందుకే గాంధీ కుటుంబ సభ్యుడు రావాలని వారు ఆకాంక్షిస్తున్నారన్నారు. రాయబరేలి లేదా అమేథి నుంచి ఎన్నికల బరిలో దిగి.. ఆయా



నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. అలాగే వారి భద్రత కోసం పాటు పడతానని చెప్పారు. ఇప్పటికే అమేథి, రాయబరేలి, సుల్తాన్‌పూర్, జగదీష్‌పూర్ ప్రజల కోసం గాంధీ కుటుంబం చాలా పాటుపడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మరోవైపు రాయబరేలి లేదా అమేథి నుంచి ప్రియాంకా గాంధీ బరిలో దిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకోసం ఆమె అభ్యర్థిత్వంపై పరిశీలన జరుగుతోన్నట్లు సమాచారం. ఇక అమేథి నుంచి మళ్లీ రాహుల్ గాంధీ పోటీ చేయాలని నియోజకవర్గ పార్టీ శ్రేణులు చాలా బలంగా కోరుకుంటున్నారు. అయితే గత ఎన్నికల్లో అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో దిగారు. ఆమె చేతిలో రాహుల్ గాంధీ ఓటమి పాలయ్యారు. మరోవైపు కేరళలోని వాయునాడు నుంచి కూడా రాహుల్ గాంధీ బరిలో దిగారు. దీంతో ఆయన వాయునాడు ఎంపీగా కొనసాగారు. ఇక ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్ర రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించడం ఇదే తొలిసారి కాదు. గతంలో అంటే 2022, జులైలో నాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, అత్త సోనియా గాంధీని నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీ ల్యాండరింగ్ కేసులో ఈడీ ప్రశ్నించింది. ఆ సమయంలో సైతం తాను రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తానని రాబర్ట్ వాద్రా ప్రకటించిన సంగతి తెలిసిందే.

# యథేచ్ఛగా మొరం తవ్వకాలు



నేరడిగొండ మార్చి 4 (ప్రజాజ్యోతి ):

అక్రమ మొరం దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. కొందరు అక్రమార్కులు సహజ సంపదను కొల్లగొట్టి ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు, ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు సాగిస్తుండడంతో లక్షల రూపాయల్లో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది, నేరడిగొండ మండలంలోని తర్ణం బి గ్రామ శివారులోని గుట్టను కొందరు అక్రమార్కులు అనుమతులు లేకుండానే కరిగిస్తున్నారు, గుట్టను పందికొక్కుల తోడేస్తున్నారు,నిఘా బెట్టి చర్యలు చేపట్టాల్సిన సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు,ఈ అక్రమ దందా వ్యాపారంలో పాత్ర ఉన్న బడా బాబులు మొరం మట్టి తరలింపు ట్రాక్టర్ల ను పట్టుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



**ఏం జరుగుతోంది:** నేరడిగొండ పరిసర గ్రామాల్లో రోడ్లు, గృహ నిర్మాణాల కు మొరం అవసరం కావడంతో తార్నామ్ బి గుట్టపై అక్రమ వ్యాపారుల కన్ను పడింది, ప్రభుత్వ స్థలంలో విస్తరించి ఉన్న గుట్టను తోడేస్తూ మొరం తవ్వకాలు చేస్తుండటంతో రాబోయే రోజుల్లో గుట్ట కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతోంది, అక్రమ వ్యాపారులు జేసీబీ యంత్రాలతో రాత్రి పగలు వేళల్లో గుట్ట మొరం మట్టిని తోడేస్తూ ట్రాక్టర్ల, ద్వారా గృహ రోడ్ల నిర్మాణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు, ఒక్కొక్క ట్రాక్టర్ లోడ్ మొరం మట్టికి రూ. 2500 తీసుకుంటూ లక్ష రూపాయల్లో అక్రమార్జన చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గుట్టని తోడేస్తున్న వారిలో కొందరు పలుకుబడి గలవారు ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. సంబంధిత శాఖల అధికారులు అక్రమ మొరం మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను చూసి చూడనట్టు ఉంటున్నారు,



**నిబంధనలు బేఖాతరు..** ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో మొరం, మట్టి తవ్వకాలు చేపట్టాలంటే మండల రెవెన్యూ, భూగర్భ గనుల అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఈ మేరకు వాల్టా చట్టం ప్రకారం ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించి తవ్వకాలు చేపట్టాలి. ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ విషయమై సంబంధిత ఆయా శాఖల అధికారులను సంప్రదించగా మాకు సంబంధం లేనట్టుగ వ్యవహరించారు, ఎలాంటి అనుమతులు లేకుండా మొరం మట్టిని తరలించే వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.




## 7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

మందమర్రి , ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి) :



మందమర్రి మోడల్ స్కూల్ లో 2024-25 విద్యా సంవత్స రంలో ప్రవేశం కొరకు దరఖా స్తు చేసుకున్న విద్యార్థులు పరీక్ష హాల్ టికెట్ ను %telanganams. cgg.gov.in% నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జయకృష్ణ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 7న ఆరో తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్నాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని వెల్లడించారు. మందమర్రి పట్టణంలోని మోడ ల్ స్కూల్, కార్మెల్ స్కూల్, సింగరేణి పాఠశాల లను పరీక్ష కేంద్రాలుగా నిర్ణయించినట్లు, నాణ్యమైన విద్య మంచి వసతుల కొరకై దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తప్పకుండా పరీక్షకు హాజరు కావాలని తెలిపారు.

## గేడం నగేష్ ఎన్నికల ప్రచారం



నేరడిగొండ ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి ):

బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గేడం నగేష్ మండలంలోని నారాయణపూర్, బంధం రేగడి, కోర్టికల్, లింగట్ల, యాపాలగూడ, గుప్తాల,గ్రామాలలో గురువారం గ్రామ నాయకులు గ్రామ పటేల్లతో సమావేశమై రానున్న ఎలక్షన్ లో కమలం పువ్వుకు ఓటేసి మోడీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పేర్కొన్నారు, అనంతరం గ్రామాలలో కలియ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నారాయణ సింగ్, బజార్ హత్నూర్ పిఏసిఎస్ చైర్మన్ వెంకన్న, మాజీ జెడ్పిటిసి లు మండల నాయకులు లింగంపల్లి సురేష్, ప్రశాంత్, అభిలాష్,ప్రవీణ్, ఆయన వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొట్టడంతో విద్యార్థి మృతి



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):

రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందిన దుర్ఘటన నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలంలో చోటుచేసుకుంది. కృష్ణ మండలంలోని ఆనంపల్లి గ్రామానికి చెందిన కావలి ప్రకాష్ అనే బాలుడు కున్సి జెడ్పి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరిగానే ఇవాళ కూడా తన స్వగ్రామం ఆనంపల్లి నుండి తన తోటి మిత్రులతో కలిసి సైకిల్ పై కున్సి గ్రామానికి వెళుతుండగా కున్సి గ్రామ స్టేజీ సమీపంలో పత్తి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ సైకిల్ కు తగలడంతో సైకిల్ పై ఉన్న ప్రకాష్ ట్రాలీ కింద పడడంతో తలకు తీరమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతడితో పాటు వెనకాలే సైకిళ్లపై వస్తున్న విద్యార్థులు విషయాన్ని కున్సి గ్రామస్తులకు తెలియజేశారు. ఇట్టి ఘోరమైన సంఘటనతో కున్సి పాఠశాలతో పాటు విద్యార్థి స్వగ్రామం ఆనంపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. రోడ్లపై తమ ఇష్టానుసారంగా అధిక లోడ్లతో వెళుతున్న వాహనాలను కట్టడి చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగిన సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు చూస్తూ ఉన్నారని ఇలాంటి దుర్ఘటనలు ఇకముందు చోటు చేసుకోకుండా తక్షణమే అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మహిళల రక్షణ కోసమే షీ టీంలు

మందమర్రి , ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి) :



మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవ చ్చునని, మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. గురువారం రామగుం డం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల షీ టీంల సభ్యుల పనితనానికి గౌరవంగా సీపీ తన కార్యాలయంలో "కాఫీ విత్ షీ టీం మెం బర్స్" ప్రోగ్రాం నిర్వహించి పనితీరును అభినందించారు. మహిళల, విద్యార్థుల రక్షణ కోసం వారు చేస్తున్న చర్యలు, అవగాహన కార్యక్రమాలు, భవిష్యత్తులో మహిళల రక్షణ కి చేయవలసిన కార్యక్రమాలపై సీపీ సమీక్ష సమావేశం నిర్వహించి వారితో మాట్లాడారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మహిళలు సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్త గా ఉండాలన్నారు. ఆకతాయిలు మహిళలను, విధ్యార్థినులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, యువతులు ఏలాంటి సమస్యలు ఉన్నా ఎవరూ మౌనం ఉండకుండా నేరుగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని, డయల్ 100 లేదా రామ గుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700 కు లేదా నేరుగా షీ టీమ్స్‌కు కూడా ఫిర్యాదు చేయవచ్చని, ఫేస్‌బుక్ ఇన్‌స్టాగ్రామ్ ట్విటర్ వేదికల మీదుగా కూడా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు. అనం తరం షీ టీం సభ్యులకు సీపీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపెల్లి షీ టీం ఇన్చార్జి ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్ మంచిర్యాల షీ టీం ఎస్ఐ హైమా, పెద్దపెల్లి మంచిర్యాల జిల్లాల షీ టీం సభ్యులు పాల్గొన్నారు.

## గూడ్స్ రైలు ఢీకొని మతిస్థిమితం లేని మహిళ మృతి



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):

గూడ్స్ రైలు ఢీకొని పోలమ్మ (45) అనే మహిళ మృతి చెందిన ఘటన గురువారం తెల్లవారుజామున మఖ్తల్ పట్టణ కేంద్రంలోని కొత్త గార్లపల్లి వెళ్లే రైల్వే బ్రిడ్జి సమీపంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ శివారులోని కొత్త గార్లపల్లి గ్రామ సమీపంలో రైల్వే బ్రిడ్జి పై తెల్లవారుజామున ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు ఢీ కొని మతిస్థిమితం లేని వివాహిత పోలమ్మ (45) అనే మహిళ మృతి చెందింది. ఇది చూసిన కొందరు వాకర్స్ సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతురాలు నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గార్లపల్లి గ్రామానికి చెందిన పోలమ్మ గుర్తించారు. మృతురాలు పొలమ్మకు 15 సంవత్సరాల క్రితం కొత్తగార్లపల్లీ గ్రామానికి చెందిన మారెప్పతో వివాహం జరిగింది, పెళ్ళైన తర్వాత తనకు పిల్లలు లేకపోవడంతో మృతురాలు తన స్వంత చెల్లితో భర్తకు రెండో వివాహం జరిపించింది, తన చెల్లికి పిల్లలు పుట్టడంతో తనకు పిల్లలు లేరని,గత కొద్ది రోజుల నుండి మతిస్థిమితం కోల్పోయి తరచూ కుటుంబసభ్యులతో గొడవపడుతు ఉండేదని తాను మతిస్థిమితం కోల్పోయి ఇష్టానుసారంగా గ్రామంలో సంచరిస్తు ప్రతిరోజు రాత్రి వరకు ఇంటికి చేరుకునేదని నిన్న రాత్రి ఇంటికి రాలేదని భర్త మారెప్ప ఉదయం లేచి గ్రామంలో వెతుకుతున్న సమయంలో రైలు పట్టాలపై మహిళా శివం పడి ఉన్నట్లు సమాచారం రావడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రైలు పట్టాలపై చనిపోయింది తన భార్య పోలమ్మనే అని నిర్ధారించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు ఇట్టి ప్రమాదంపై కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మఖ్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తామన్నారు.

## జిల్లాలో త్రాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ సక్రమంగా నిర్వహించాలి

: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 04 :



జిల్లాలో త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ, సక్రమంగా నిర్వహిస్తే ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు ఎదురు కావని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీల్లో ప్రతి రోజు త్రాగు నీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు ఏమైనా లికేజిలు , మరమత్తులు ఉంటే వెంటనే పరిష్కరించాల న్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ, గ్రామ స్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా చేయాలని , ట్యాంకుల నుంచి నల్లాలకు నీటిని సరఫరా చేసే క్రమంలో ఎక్కడ పైప్ లైన్స్ లీకేజీ కాకుండా, వాల్వుల వద్ద సమస్యలు తలెత్తకుండా తరచుగా అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ చేయాల న్నారు.ఈ వేసవిలో ఎక్కడ నీరు వృధా కాకుండా ప్రజలకు అధికారులు తెలియజేయా లన్నారు.ఈ విషయంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని నాలుగు పురపాలికల్లో కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారు లు, సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాల న్నారు.త్రాగు నీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు.

## తుక్కుగూడ 'జన జాతరకు'ప్రజలు తరలిరావాలి

:మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుళ్ళ నర్సిములు

ఏప్రిల్ 6న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్04:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జి ఏ తిరుపతి రెడ్డి గారి ఆదేశానుసారం తుక్కుగూడ "జన జాతర"కు ఏప్రిల్ 6న సాయంత్రం 04.00 గంటలకు భారీ బహిరంగసభ ఉంటుంది.జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తున్నారు. కాబట్టి మద్దూర్ మండల ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిములు కోరారు.ఈ భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకులు హాజరవుతారు కావున మద్దూర్ మండలం నుండికాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుళ్ళ నర్సింహా మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారేయవద్దు

డీఇఇ జే ఎస్ మాధవి



మల్కాజిగిరి, ఏప్రిల్ 4, (ప్రజాజ్యోతి):

బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై చెత్త పారేయవద్దని డీఇఇ జే ఎస్ మాధవి కోరారు. గురువారం 'బస్తీ ప్రణాళిక' కార్యక్రమం లో భాగంగా మల్కాజిగిరి శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ 139 డివిజన్ లోని శ్రీదేవి ఫంక్షన్ హాల్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రాం తంలో "చెత్త వేయరాదు" అని పారిశుద్ధ్య సిబ్బంది గోడపై రాతలు రాశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్ర మంలో మాధవి మాట్లాడుతూ..బస్తీ ప్రణాళిక కార్యక్రమం నిర్వహణ ముఖ్య ఉద్దేశం బహిరంగ ప్రదేశాలలో చెత్త పార వేయకుండా చూడట మ న్నారు. ఇళ్ళలోని చెత్త ను స్వచ్ఛ ఆటో టిప్పర్ పారిశుద్ధ్య కార్మికులకు అందచేసి, పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరారు. ఇందుకు కమ్యూనిటి ఆర్గనైజరస్(సీఓ )ద్వారా సంక్షేమ సంఘాలు, కాల నీ వాసులు పరస్పరం సహ కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎస్-ఎస్ శ్రీనివాస్, ఎస్ జె యాదగిరి, ఎస్ ఎఫ్ఏఎస్ లు రాములు, గిరి, వెంకటేష్,శాంతి ష, సంక్షేమ సంఘాల ప్రతి నిధులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలోనే 'ఖురాన్' ఆవిర్భావం

కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, ఏప్రిల్ 4, (ప్రజాజ్యోతి :

రంజాన్ మాసంలోనే పవిత్ర ఖురా న్ ఆవిర్భవించిందని, అందుకే రంజాన్ మాసానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందునిచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఇఫ్తార్ విందు మత సామరస్యతకు ప్రతీక అన్నారు. ఈ విందులో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనడం ఆనవాయి తీగా వస్తోందని తెలిపా రు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు సయ్యద్ మబ్బు, ఫారూక్, ఫరీద్, మేమిన్ బాష, గౌస్ బా య్, ఆరిఫ్, ఫైజల్, షకీ ల్,మజీద్, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు టి.వెం కటేష్ యాదవ్, ఆనంద్ బాగ్, మౌలాలి డివిజన్ ల అధ్యక్షులు ఉమేష్ సింగ్, పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు బి కే శ్రీనివాస్, నోరి.సత్య మూర్తి, పంజా శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయ ణ, బాబు, వెంకు,సంతోష్ రాం దాస్, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదానికి గురైన విలేఖరికి మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ (518) ఆర్థిక చేయూత



మల్కాజిగిరి,ఏప్రిల్ 4,(ప్రజాజ్యోతి):

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన మల్కాజిగిరికి చెందిన విలేఖరి నూనె ముంతల రాజుగౌడ్ కు గురువారం మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ (518) ఆర్థిక సహాయం అందచేసింది. బాధితుడి ముంచేతికి, పలు చోట్ల గాయాలవడంతో పాటు మణి కట్టు క్రింద భాగం విరిగింది. దాదాపు రెండు నెలల పాటు బాధితుడు ఇంటి వద్దే విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించడంతో ఇంటికే పరిమితమైనాడు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ (518) ఆధ్వర్యంలో బాధితుడు రాజు గౌడ్ కు రూ.14,500 ల చెక్కును అందజేశారు. ఈ సంద ర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.బాలరాజు, వై.విశాల్ లు మాట్లాడుతూ...ఆప దలో ఉన్న విలేకరులకు మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఎల్ల వేళలా అండగా ఉంటుం దని తెలిపారు. బాధి తుడు రాజుగౌడ్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యు లు సునీల్ రెడ్డి, రవి యాదవ్, చావా.శంకర్, మనోహర్, లవ కుమార్, శివకుమార్, శ్రీకాంత్, పవన్, సంగమేశ్వర్, కుమ్మరి రాజు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఎమ్మెల్యే
# సుడిగాలి పర్యటన

**5 గంటల్లో 14 వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే**
**రెండు ఆలయాలలో ప్రత్యేక పూజలు**



వనపర్తి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):

వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి నియోజకవర్గంలో గురువారం సుడి గాలి పర్యటన చేశారు.వనపర్తి , పెద్దమందడి, ఖిల్లా ఘనపురం, కొత్త కోట మండలంలో పర్యటించి 5 గంటలలో 14 వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి మండలం చిట్యాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో శివలింగం ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఆయన ప్రత్యేక పూజలల్లో పాల్గొన్నారు.వనపర్తి మండలం పెద్ద తాండ గ్రామానికి చెందిన లోక్య నాయక్ అనే యువకుడు డెన్మార్క్ లో బీఎస్సి హార్టికల్చర్ పర్యవేక్షకుడిగా ఉద్యోగం సాధించారు. గురువారం గుంపుగట్టు దర్గా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆ యువకుడిని శాలువాతో సత్కరించి సన్మానించారు.యువకులు ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత రంగాల్లో రాణించాలని,అందుకు నిదర్శనమే లోక్య నాయక్ అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ పెద్దలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తికి పాకిన ధాన్యం దొంగతనం

**14 వేల ధాన్యం బస్తాలు చోరీ**
**చోరీపై నిగ్గు తేలేనా**

కల్వకుర్తి రూరల్ ఏప్రిల్ 4 ( ప్రజాజ్యోతి)



కాదేదీ చోరీకి అనర్హం అనే విధంగా వ్యవహారం నడుస్తోంది వ్యాపారులు నిల్వ ఉంచుకున్న ధాన్యాన్ని చోరీ చేశారంటే పక్కా ప్రణాళికతో నే అని పలువురు అంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ లో భాగంగా రైస్ మిల్లు వ్యాపారులకు ధాన్యాన్ని కేటాయించింది ధాన్యం పెద్ద ఎత్తున రావడంతో వ్యాపారులు తమ మిల్లుల్లో స్థలం సరిపోక ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ గోదాములలో నిలువ చేసుకున్నారు కల్వకుర్తికు చెందిన సద్గురు రాఘవేంద్ర పారా బాయిల్డ్ మిల్లు యజమానికి ప్రభుత్వం సీఎంఆర్ లో భాగంగా జిల్లాలో అధికంగా ధాన్యం రావటం వల్ల ప్రభుత్వం మిల్లు గోదాం సామర్థ్యం నకు మించి అధిక ధాన్యం ఇవ్వటంతో వ్యాపారి రమేష్ బాబు వెల్దండ మండలం పెద్దాపూర్ ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ గోదాంలో నిల్వచేశారు అయితే గోదాం అద్దె చెల్లించలేదని మార్కెట్ అధికారులు వ్యాపారికి నోటీసులు జారీ చేసి గోదామును సీజ్ చేశారు, సీఎంఆర్ ధాన్యం నిల్వ ఉంచిన ప్రభుత్వం గోదాములకు అద్దె చెల్లించాల్సిన అవసరం లేదని వ్యాపారులు చెప్పిన మార్కెటింగ్ శాఖ అధికారులు జీవో కాఫీ చూపించాలని వితండవాదం చేసి సంవత్సర కాలంగా గోదాం తాళం చెవిలను తమ వద్ద ఉంచుకున్నారు అయితే ఇటీవల వనపర్తి జిల్లా చిన్నంబావి గ్రామంలో ధాన్యం చోరీలో నిందితుడు పట్టుబడ్డాడు ఆ సంఘటన మరువకముందే జిల్లాలోని బలుమూరు, కోడేరు గ్రామాలలో ఉన్న గోదాములలో ధాన్యం చోరీ జరిగినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ సంఘటన సంచలనం సృష్టించింది, అయితే కల్వకుర్తిలో మరోసారి ధాన్యం చోరీ సంఘటన వెలుగు చూడడంతో అందరూ అవాక్కయ్యారు, మిల్లర్ల వ్యవహారం కనిపెట్టిన వారే ఈ దొంగతనాలు చేశారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి దొంగతనానికి పాల్పడిన వారికి ఎవరైనా వెనక నుండి సహాయ సహకారాలు అందించారా అని అనుమానాల సైతం వెల్లువెత్తుతున్నాయి కోటి రూపాయలకు పైగా విలువ చేసే ధాన్యాన్ని ఎత్తుకెళ్లారంటే పకడ్బందీ ప్రణాళిక ప్రకారమే చేసి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, ప్రధాన రహదారి పక్కనే ఉన్న గోదాంలో లారీల ద్వారా లేదా ఇతర వాహనాల ద్వారా అయితేనేం ఇంత పెద్ద ఎత్తున చోరీ జరిగే అవకాశం ఉంటుందని పలువురు చెబుతున్నారు, చిన్నంబావిలో చోరీ చేసిన ముఠాతో పాటు మరికొందరిని ఆరా తీస్తే అసలు విషయం వెలుగులోకి వస్తుందని పలువురు అంటున్నారు, సంవత్సర కాలంగా గోదాం తాళాలు ఇవ్వకుండా వ్యవహారం కొనసాగడం వల్లే సమస్య వచ్చిందని వ్యాపారి అంటున్నారు మార్కెట్ అధికారులు వివక్షపూరితంగా వర్ణిస్తూ కిరాయి చెల్లించని వారిని కొందరిని పట్టించుకోకుండా మరికొందరిని ఇబ్బందులు పెడుతూ కొత్త సమస్యకు తెర తీశారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి, ధాన్యం చోరీ చేసే ముఠా దర్జాగా వేల సంఖ్యలో ధాన్యం బస్తాలను ఎత్తుకెళ్లి కోట్ల రూపాయల నష్టం చేస్తుండటంపై అనేక సమస్యలు వస్తున్నాయి, బుధవారం పెద్దాపూర్ గ్రామంలోని గోదామును మార్కెటింగ్ అధికారులు తాళాలు, తీసి రమేష్ బాబు ను పిలిపించారు దీంతో చోరీ సంఘటన వెలుగు వచ్చింది.

### చోరీపై విచారణ చేయాలి

వెల్దండ మండలం పెద్దాపూర్ మార్కెటింగ్ శాఖ గోదాంలో రాఘవేంద్ర ఫారాబాయిల్డ్ మిల్లు కు చెందిన దాదాపు 15 వేల బస్తాల ధాన్యం చోరీ అయిందని చోరీకి పాల్పడిన సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిందితులను శిక్షించడంతోపాటు తనకు న్యాయం చేయాలని సద్గురు రాఘవేంద్ర పారాబైల్డ్ మిల్లు యజమాని జూలూరు రమేష్ బాబు కోరారు జిల్లాలోని ఇతర ప్రాంతాలలో జరిగిన చోరీకి ఇక్కడికి ఏమైనా సంబంధం ఉందా అనే అంశంపై దృష్టి సారించాలని చోరీ సంఘటనపై పోలీసులకు సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు రమేష్ బాబు చెప్పారు

## ఓటు అనే వజ్రాయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా మహిళా సాధికారత మిషన్ కోఆర్డినేటర్ ఎస్. భాస్కర్**




వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):

పజాస్వామ్యయుత ప్రభుత్వం రావాలంటే ఓటు అనే వజ్రాయుధాన్ని ప్రతి ఒక ఓటరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత మిషన్ కోఆర్డినేటర్ ఎస్. భాస్కర్ సూచించారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం అంకూరు గ్రామంలోని ఉపాధి హామీ కూలీల దగ్గర స్వీప్ కార్యక్రమం నిర్వహించి ఓటు ప్రాధాన్యతను వివరించారు.ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారిక కేంద్రం వారు లోక్ సభ సాధారణ ఎన్నికల్లో భాగంగా అంకుర్ గ్రామంలోని ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న వారికి అవగాహన చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ అందరూ కూడా ఓటు హక్కు లేని వారు నమోదు చేసుకోవాలని మీ పిల్లలు 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు నమోదు చేయించి ఓటు వేసే విధంగా చూడాలన్నారు.ప్రజాస్వామ్యతమైన ప్రభుత్వం రావాలి అంటే ఓటు అనేది వజ్రాయుధమని దానిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలి అని సూచించారు.మన ఇంటిలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులు ,18 సంవత్సరాలు నిండిన వారు అందరూ కూడా ఓటు హక్కును ఉపయోగించుకోవాలని చెప్పారు.ఓటు వేసేటప్పుడు జాతి, మతం, కులం వర్గం ,భాష లాంటి వాటికి ప్రభావితం కాకుండా నిజాయితీతో మంచి వ్యక్తులకు ఓటు వేసి ఎన్నుకోవాలని దాని వల్ల దేశాభివృద్ధి జరుగుతుందని చెప్పడం జరిగింది.ఓటు హక్కు సంబంధించినటువంటి దానిపైన ఎలాంటి సందేహాలు ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు ఫోన్ చేయవచ్చని చెప్పారు.అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం నుండి డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్,జెండర్ స్పెషలిస్టులు, శ్రీవాణి, సలోమి, మరియు ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కార్మికులు పాల్గొనడం జరిగింది.

# వేసవిలో త్రాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

**స్పెషల్ ఆఫీసర్ శృతి ఓజా**

మహబూబ్ నగర్ ఏప్రిల్ 4 ( ప్రజాజ్యోతిబ్యూరో )

జిల్లాలో వేసవి లో త్రాగు నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని త్రాగు నీటి సమస్యపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ శృతి ఓజా ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లో జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లతో కలిసి మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులతో జిల్లాలో వేసవి లో త్రాగు నీటి సమస్య పై జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల పై ఆమె సమీక్షించారు. జిల్లాలో గ్రామాల్లో, పట్టణాల్లోత్రాగు నీటి వనరులు, డిమాండ్, సరఫరా, మిషన్ భగీరథ ద్వారా మంచి నీటి సరఫరా పరిస్థితి,నీటి సరఫరా కు తీసుకున్న చర్యలు, నీటి సమస్య లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు పై ఆమె సమీక్షించారు. త్రాగు నీటి సరఫరా సమస్య వస్తే వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ మాట్లాడుతూజిల్లాలో త్రాగు నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు,వేసవి లో గ్రామ స్థాయి లో వేసవి కార్యాచరణ ప్రణాళిక ప్రకారం గ్రామ, పట్టణ స్థాయి లో ప్రతి రోజూ సమీక్షిస్తున్న ట్లు తెలిపారు. జిల్లా లో త్రాగు నీటి సమస్య పకు నోడల్ అధికారి గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను నియమించినట్లు తెలిపారు.గ్రామ స్థాయి లో పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేక అధికారి, మండల, మున్సిపాలిటీలో జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించి త్రాగు నీటి సరఫరా సమస్యపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు కూడా మండల, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారుల తో సమన్వయము తో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా లో ప్రస్తుతం నీటి సమస్య లేదని అన్నారు. జిల్లాలో త్రాగు నీటి సోర్స్ నుండి గ్రామాల్లో ఓ.హెచ్.ఎస్.అర్ ల వరకు బల్క్ నీటి సరఫరా లో కాని, ఓ హెచ్.ఎస్.అర్ ల నుండి గ్రామాల్లో గృహాల వరకు నీటి సరఫరా లో ఎటువంటి సమస్య లేదని తెలిపారు. ఓ.హెచ్.ఎస్.అర్. ల నుండి బ్లీచింగ్ పౌడర్ క్లోరినేషన్ చేసి శుద్ది చేసిన నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా లో ఇబ్బంది ఉత్పన్నం అయితే గ్రామాల్లో ప్రత్యామ్నాయం గా వ్యవసాయ బోర్లు గుర్తించిన్నట్లు తెలిపారు.జిల్లా ఎల్లోర్ సెగ్మెంట్/శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి త్రాగు నీరు జిల్లాకు సరఫరా జరుగుతున్నట్లు మిషన్ భగీరథ ఎస్.ఈ.తెలిపారు. జిల్లాలో 441 జి.పి.లు, 882 హ్యాబి టేషన్ లకు 100 ఎల్.పి. సి.డి చొప్పున ప్రతి రోజూ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీలు, అంగన్ వాడి లు, పి.హెచ్.సి.లు, సబ్ సెంటర్ లు, హాస్టళ్లకు కూడా మిషన్ భగీరథ త్రాగు నీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరిం చారు.జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూజిల్లాలో మార్చి 7 నుండి 15 వరకు ప్రభుత్వ ఆదేశాలు ననుసరించి త్రాగు నీటి సమస్య పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సమస్య గుర్తించి రిపేర్ లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 2425 బోర్ వెల్ మోటార్ లలో 534 బోర్ వెల్ మోటర్లకు,101 హ్యాండ్ పంపు లకు రిపేర్ లు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు.19132 మీటర్ లు మేర పైప్ లైన్ లకు లీకేజీ లు అరికట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పంచాయతీ లలో పంచాయతీ త్రాగు నీటి సరఫరా పై 7 రిజిష్టర్ లు నిర్వహిస్తున్నట్లు, పంచాయతీ కార్యదర్శి వద్ద క్లోరో స్కోప్ ను అందు బాటు లో ఉంచినట్లు, దీని ద్వారా నీటి నాణ్యతను పరీక్షించి నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు జిల్లాలోని మహబూబ్ నగర్, జడ్చర్ల, భూత్పూర్ మున్సిపాలిటీల లో త్రాగు నీటి సరఫరా,డిమాండ్ , ఓ.హెచ్.ఎస్.అర్. లు, శుద్ధి చేసే విధానం గురించి పబ్లిక్ హెల్త్ ఈ.ఈ వివరించారు. మున్సిపాలిటీల లో త్రాగు నీటి సమస్య రాకుండా ముందు గానే పవర్ బోర్ వెల్స్, మోటార్స్ సేకరించి సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్. ఈ.వెంకట రమణ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇంట్రా ఈ ఈ పుల్లా రెడ్డి, గ్రిడ్ ఈ ఈ పుట్టా వెంకటరెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈ ఈ విజయ్ భాస్కర్ రెడ్డి లు పాల్గొన్నారు.అనంతరం ఆమె మహబూబ్ నగర్ మండలం జైనల్లి పూర్, గాజుల పేట భూత్పూర్ మండలం నెహ్రూ నగర్లలో అధికారులతో కలిసి పర్యటించి త్రాగు నీటి సరఫరా పై గ్రామస్థులు తో మాట్లాడారు. అదే విధంగా పాఠశాలలు, అంగన్ వాడి లను సందర్శించి మంచి నీటి సరఫరా పై అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ఎస్. ఈ.వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇంట్రా ఈ.ఈ పుల్లారెడ్డి, గ్రిడ్ ఈ.ఈ పుట్టా వెంకటరెడ్డి లు పాల్గొన్నారు.



## 5కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్04(ప్రజాజ్యోతి):

స్వీప్ యాక్టివిటిలో భాగంగా ఏప్రిల్ 6 న నిర్వహించే 5కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, యువజన సర్వీసులు, విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం, బాధ్యతాయుతంగా ఓటు వేయడం పై ఓటర్లకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యం తో ఎన్నికల కమిషన్ స్వీప్ యాక్టివిటీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా ఎక్కడైతే ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుందో అక్కడ అవగాహన కార్యక్రమం ఎక్కువగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు.ఇందులో భాగంగా ఏప్రిల్ 6న ఉదయం 6.30 నుండి స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి బస్ డిపో గుండా బాలుర పాటశాల,గోపాల్ పెట్ రోడ్డు వరకు దాదాపు 800 మంది ఓటర్లలో 5 కే రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు.దీనికొరకు అవసరమైన మౌలిక సదుపాయాలు తాగు నీరు, ఒ ఆర్.ఎస్ ప్యాకెట్ లు అల్పాహారం వంటివి ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నాణ్యమైన సౌండ్ సిస్టమ్,అంబులెన్స్, పోలీస్ బందోబస్తు, అవసరమైన మేరకు పి.ఈ.డి. లు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సూచించారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడి 5కే రన్ ను ప్రారంభిస్తారని తెలియజేశారు.స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రావు, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, డి.ఆర్.డి. ఒ, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

నారాయణపేట జిల్లా ప్రతినిధి
ప్రజాజ్యోతి ఏప్రిల్ 4:



నారాయణపేట జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాల యం నుండి ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నారాయణపేట ఆరెంజ్ అలర్ట్గా ప్రకటించిందని రానున్న మూడు రోజులలో ప్రజలు ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని తెలిపారు. బయటకు వెళ్ళితే తెల్లటి వస్త్రాలు,టోపీ ధరించాలన్నారు.మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఎండాకాలంలో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకో వద్దని,చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువు లను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్ర వాహా నాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. చర్మంపై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాం తులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి చికిత్స, అవసరమైన మందులు పొందాలని అన్నారు. ఓ.ఆర్. యస్. ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ అవసరమైన అన్ని రకాల మందులు ఆరోగ్య కేంద్రా లలో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

## యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా కదిరే మధు యాదవ్



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):

భారతీయ జనతా యువమోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కదిరే మధు యాదవ్ నియమిస్తూ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ ఉత్తర్వులు జారీ చేశారు.గురువారం ఈ విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ ,బిజెపి నాయకులు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మధు యాదవ్ ని ఘనంగా సన్మానించారు.మధు యాదవ్ గతంలో ఏబీవీపీలో జిల్లా బాగ్ కన్వీనర్, కో కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా,వికారాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి,సూర్యాపేట జిల్లాల సంఘటన మంత్రిగా పనిచేశా రు. అనంతరం బీజేవైఎంలో చేరి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేస్తూ ప్రస్తుతం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పజెప్పినందుకు రాష్ట్ర అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి రామ్మోహన్, కోశాధికారి కుమారస్వామి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ఉపాధ్యక్షులు అరవింద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ పట్టణంలోని సమస్యలను పరిష్కరించాలి

**అధికారులకు సిపిఎం వినతిపత్రాలు**

అలంపూర్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 04:



జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం తాహాసిల్దార్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు జి.రాజు, మండల కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ... అలంపూర్ పట్టణంలోని ఆయా వార్డుల్లో అంతర్గత సీసీ రోడ్లు పూర్తిస్థాయిలో వేయడం లేదన్నారు. గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన సిసి రోడ్ల పనులు పూర్తి చేయలేదన్నారు. ఆయా ప్రాంతాల్లో వీధిలైట్లు వెలగడం లేదని కోతుల బెడద వల్ల సర్వీసు వైర్లు తెగిపోతున్నాయన్నారు. కొన్ని వార్డుల్లో డ్రైనేజీ కాలువలు మురికి నీరు రోడ్లపై పారుతున్నాయని, సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మించాలని నాయకులు డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలో ఉన్న కొత్త పంపులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే 2009 వరద బాధితులకు కేటాయించిన ఇండ్ల స్థలాలను నేటికీ పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వరద బాధితుల కోసం ప్రభుత్వం 43ఎకరాల స్థలం కేటాయించిన ఇప్పటివరకు వరద బాధితులకు ఇండ్ల పట్టాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా అల్లంపూర్ పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. తాహాసిల్దార్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో అధికారులు అధికారులు ఎన్నికల శిక్షణకు వెళ్లడంతో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు వెంకటస్వామి, గంగన్న, సిద్దయ్య, ఆశన్న తదితరులు ఉన్నారు.

# దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు

మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్




**తొర్రూరు, ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి ):** ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు గురువారం పట్టణ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా, హరిపిరాల క్రాస్ రోడ్డు దగ్గర రెండు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవికాలం పూర్తయ్యే వరకు చలివేంద్రాలను స్వచ్ఛమైన తాగు నీటిని అందించనున్నట్లు తెలిపారు. కావున పట్టణ ప్రజలు ఇక చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మేనేజర్ కట్టస్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రంను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్



**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 4:** గురువారం రోజున భూపాలపల్లి లోని అంబేద్కర్ సెంటర్ వద్ద వేసవికాలంను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ఉండుటకు మున్సిపల్ పరిధిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి వెంకటేశ్వర్లు హాజరై ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఎండ తీవ్రతను తట్టుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ఆర్ఐ భాస్కర్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి.రమేష్ జన్మదిన వేడుకలు

(ప్రజా జ్యోతి )రేగొండ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బీజేపీ వరంగల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి గౌరవ శ్రీ ఆరూరి రమేష్ గారి పుట్టినరోజు వేడుకలను బిజెపి ఉమ్మడి రేగొండ మండల ఉపాధ్యక్షులు బొట్ల సుమన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆరూరి రమేష్ గారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ...ఈ సందర్భంగా బొట్ల సుమన్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు లో కాషాయం జెండా ఎగరడం ఖాయమని ప్రజలందరూ మోడీ గారి పాలన కోరుకుంటున్నారని మోడీ గారికి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించి బహుమతి ఇస్తామని అన్నారు ...కార్యకర్తలు అందరూ కష్టపడి కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని అన్నారు... ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి ,దయ్యాల కిరణ్ ,కొడగాని రాకేష్, ఎర్రబాటి శివకృష్ణ ,చల్ల విక్రమ్, అంబటి రాజకుమార్ ,రాజు, తదితరులు పాల్గొన్నారు..

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ..



**రేగొండ,ఏప్రిల్4(మన తెలంగాణ రేగొండ)** ఉమ్మడి గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన సిరికొండ అభిమాని గుమ్మడి వారి రిసెప్షన్ వేడుకల్లో తెలంగాణ తొలి స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి వేడుకల్లో తన కార్యకర్తలు నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర తొలి శాసన సభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి రావడంతో ఉమ్మడి మండలంలోని పలువురు నాయకులు అభిమానులు తరలి రావడంతో రిసెప్షన్ వేడుకల్లో సందడి సందడిగా రిసెప్షన్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. టిఆర్ఎస్ పార్టీ నాయకుడు సిరికొండ అభిమాని గుమ్మడి కుటుంబం వారు ఆప్యాయతగా ఆహ్వానం పంపడంతో ప్రత్యేకంగా ఎమ్మెల్సీ సిరికొండ వేడుకల్లో పాల్గొన్న నూతన వధూవరులను దీవించారు. నూతనంగా ఒకటైన దంపతులను ఆశీర్వదిస్తూ నూరేళ్లు సుఖసంతోషాలతో పిల్లాపాపలతో వర్ధిల్లాలని దీవించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లెంకల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఈర్ల సదానందం, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపు బిక్షపతి,పసుల అశోక్, గుర్రాల సుమన్ రెడ్డి, చింతల అనిల్, బింగి బిక్షపతి, ఉమ్మడి రేగొండ మండల గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ సిరికొండ

**టేకుమట్ల ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి న్యూస్** మండలంలోని సుబ్బక్కపల్లె గ్రామ వాస్తవ్యులు రేణికుంట్ల రాజ్ కుమార్ వెడ్స్ మను శ్రీ కమలాపూర్ మండల్ కన్నూరు గ్రామంలో వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి శాసనసభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి.ఈ కార్యక్రమంలో రఘు,సుధాకర్, సంపత్, కుమార్, తిరుపతి,రవీందర్, భాస్కర్,రాజయ్య, శ్రీనివాస్,లక్ష్మణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

- ఉపాధ్యాయులపై విచారణ లేనట్లేనా..
- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు
- కొమటిపల్లి ఉపాధ్యాయులపై గ్రామస్తులు ఫిర్యాదు చేసి దాదాపు రెండు వారాలు గడుస్తున్న చర్యలు శూన్యం
- మొన్న కొమటిపల్లి,నిన్న లక్ష్మిపూరం
- పది కావస్తున్న తెరవని లక్ష్మిపూరం పాఠశాల
- విద్యార్థుల జీవితాలతో చెలగాటమా..
- అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఎంటి..?

# ఎంక్వైరీ ఏమైనట్టు...?




**ఇనుగుర్తి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):** మండలంలోని కొమటిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సమయానికి రాకుండా,టైమ్ పాస్ జాబులు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జిల్లా విద్యా అధికారికి చరవాణి ద్వారా ఫిర్యాదు చేస్తూ ఉపాధ్యాయుల తీరుపై మీడియా సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే.కొమటిపల్లి పాఠశాలలో విద్యార్థులు సమయానికి వచ్చిన ఉపాధ్యాయులు సమయానికి రాకపోవడంతో విద్యార్థులే ప్రార్థన చేసుకున్న సంఘటన గ్రామస్థులను కలవర పరిచింది.గ్రామస్థులు పాఠశాలకు చేరుకొని అసలు విషయం ఆరా తీస్తే పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో విధులలో ఉన్నాం అంటూ సాకులు చెబుతున్నారు. కాని ఏడుగురు ఉపాధ్యాయుల్లో కేవలం ఒకరికి మాత్రమే పరీక్ష కేంద్రం వద్ద విధులలో ఉన్నారనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు మిగతా ఆరుగురు ఉపాధ్యాయులు డుమ్మ కొడుతున్నట్లు గ్రహించి మండల విద్యాధికారికి పలు సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడంతో జిల్లా విద్యాధికారికి పాఠశాల ఆవరణం నుండి చరవాణి ద్వారా ఫిర్యాదు చేసిన కనీసం విచారణ కరువైదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఒంటి పూట బడిలో లక్ష్మిపూరం ప్రాథమిక పాఠశాల పది గంటల వరకు తెరవని చిత్రం మా ప్రజా జ్యోతి ప్రతినిధికి చిక్కింది.

**ఫిర్యాదులు చేసిన ఉన్నత అధికారులు పట్టించుకోవడం లేదు: కూరెళ్ళి సతీష్.కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు**




మండలంలోని ఉపాధ్యాయులు ఒంటి పూట బడిలో సమయ పాలన పాటించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆ డుతున్నారు. మండల విద్యాధికారికి ఫిర్యాదు చేస్తే పట్టించుకో కుంటే,జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేసిన ఫలితం లేదు. ఉపాధ్యాయులు ఉన్నత అధికారులు లోపకారి ఒప్పందం చేసుకుని పార్ట్ టైం జాబ్ లా వ్యవహరిస్తే సహించేది లేదు. అవసరమైతే విద్యా శాఖ బోర్డుకు ఫిర్యాదు చేయడం జరుగుతుంది.

# తప్పుడు సమాచారాన్ని నమ్మకండి



మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్

**తొర్రూరు, ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి ):** తొర్రూరు మున్సిపాలిటీ పేరుతో వ్యాపారస్తులకు మేము మున్సిపాలిటీ నుంచి ఫోన్ చేస్తున్నామని మీ టాక్స్ పెండింగ్ ఉంది అని చెప్పి కొన్ని ఫేక్ కాల్స్ వస్తున్నాయన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ బుధవారం ఒక సూపర్ మార్కెట్ కు అగంతక వ్యక్తి ఫోన్ చేసి మీ ట్రేడ్ లైసెన్స్ 9990 రూపాయలు ఈ సంవత్సరం కడితే మీకు పర్మినెంట్ లైఫ్ కార్డు వస్తుందని మరలా టాక్స్ కట్టాల్సిన అవసరం లేదని సదర్ సూపర్ మార్కెట్ కు అగంతక వ్యక్తి ఫోన్ చేసి నేను బిల్ కలెక్టర్ మరల కమిషనర్ మాట్లాడుతున్నాను అని వారితో పదేపదే వాగ్వాదం చేస్తూ ఈ నెంబర్ కి ఫోన్ పే చేస్తే మీకు పర్మినెంట్ లైఫ్ కార్డ్ వస్తుందని వారితో అనడం జరిగిందన్నారు. కావున పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఇలాంటి ఫేక్ కాల్స్ ని ఎవరు నమ్మకూడదని అన్నారు. అనంతరం ఆ సూపర్ మార్కెట్ వెళ్లి వారితో మాట్లాడడం జరిగిందన్నారు వారు మున్సిపాలిటీకి సమాచారం అందించి చాకచక్యంగా వ్యవహరించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మేనే జర్ కట్టా స్వామి,వార్డ్ ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి



**దేవరుప్పుల ఏప్రిల్ 4, (ప్రజాజ్యోతి):** మండలంలోని సింగరాజు పల్లి టోల్ గేట్ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెం డు కార్లు ప్రమాదవశాత్తూ ఢీకొన్నాయి. ఈ ఘటనలో కార్లలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరికొందరికి తీవ్ర గాయాలు కాగా అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబందించి పూర్తీ వివరాలు తెలియాల్సి ఉంది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ



**టేకుమట్ల ఏప్రిల్04 ప్రజా జ్యోతి న్యూస్** మండలంలోని ఏంపేడు గ్రామంలో ప్రమాదవశాత్తు కాలు విరిగిన కొత్తపల్లి రాములు ను పరామర్శించి అలాగే మండల కేంద్రంలో ఇటీవల మరణించిన మియాపురం లక్ష్మీబాయి, భూపతి వీరయ్య వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించిన తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి శాసనసభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, మండల నాయకులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, బొడ్డు సదానందం, వెలిశెట్టి సురేష్, పొన్నం చంద్రయ్య, వరదాచారి,అభి రాజు, కిరణ్, పాల శంకర్,తోట సాగర్, ఎండి కాజ్మీయ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించండి

**కలెక్టర్, డిపిఓ కు సర్పంచులు వినతి పత్రం**



**ప్రజాజ్యోతి రేగొండ** మండలం పెండింగ్ బిల్లులు చెల్లించాలని, అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని సర్పంచులు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.రేగొండ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ సొంత పైసల తో అభివృద్ధికి అప్పులు చేసి అభివృద్ధిపనులు చేసిన సర్పంచులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతుండడంతో ఉమ్మడి రేగొండ, గోరికొత్తపల్లి మండలాల సర్పంచులు బిల్లులు ఇప్పించాలంటూ గురువారం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా,డిపిఆర్ఓలకు వినతి పత్రాన్ని అందజేశారు. రేగొండ ఉమ్మడి మండలాల సర్పంచులు గురువారం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దాసరి నారాయణరెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు రేగొండ సర్పంచ్ ఏడునూతుల నిశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరుపుకొని కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లి వినతి పత్రాలను అందజేశారు. ప్రభుత్వ ఆదేశం ప్రకారం అప్పటి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేస్తే నిధులు మంజూరు చేస్తామనీ ఉత్తర్వులు జారీ చేయడంతో పోటీలు పడి గ్రామాల అభివృద్ధికి లక్షల్లో అప్పులు చేసి పాటు పడ్డామన్నారు. ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో ఒక్కొక్కరికి సుమారు రెండు అంకెల చొప్పున లక్షల రూపాయల పెండింగ్లో ఉండిపోయాయని వెంటనే పెండింగ్ బిల్లులను ఇప్పించాలంటు కలెక్టర్ బవేష్ మిశ్రాకు సర్పంచ్ల సంఘం నాయకులు సర్పంచులు మొర పెట్టుకుంటూ వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పెండింగ్ బిల్లుల మంజూరుకు ఇటీవల ప్రభుత్వం నుంచి (పిఎఫ్ఎంఎస్) నిధులు వచ్చిన తమకు అందజేయలేదని సర్పంచులు కలెక్టర్కు మొరపెట్టుకున్నట్లు వారు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసిన సర్పంచ్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని, వెంటనే ప్రభుత్వం పెండింగ్ బిల్లులు ఇవ్వకుంటే ఆత్మహత్యలే శరణ్యమని ఉమ్మడి మండల సర్పంచ్లతోపాటు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నారాయణరెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఫోరం అధ్యక్షులు దాసరి నారాయణరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఏడునూతుల నిశిధర్ రెడ్డి, లింగంపల్లి ప్రసాద్ రావు,బానోతు బిక్యనాయక్, బూడిదల సుధాకర్, పాత పెల్లి సంతోష్, అంబాల చందు గౌడ్ దండబోయిన సంతోష్ మారపెల్లిఇంద్ర బాపురెడ్డి చిగురుమామిడి రజిత రాజు, మెరుగు విజయకుమార్, దగ్గు సంధ్యారాణి వెంకటేశ్వరరావు, బండారి కవిత దేవేందర్, లింగంపల్లి, శ్వేత రాజు, సూదన బోయిన రజిత, తదితర గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు..

# ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి



*డీఎస్పీ ఏ సంపత్ రావు

**చిట్యాల( ప్రజా జ్యోతి )ఏప్రిల్ 4,** ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని డిఎస్పి ఏ సంపత్ రావు అన్నారు. గురువారం మండలంలోని అందుకు తండా( వంటిప తండా )లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు లేని 24 ద్విచక్ర వాహనాలను రెండు ఆటోలను, 25 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబా 1700 లీటర్ల బెల్లం పానకంలో ధ్వంసం చేశారు. కార్యక్రమంలో భాగంగా డీఎస్పీ ఏ సంపత్ రావు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎలాంటి నివాచనీయ సంఘటన జరిగిన 100కు కాల్ చేయాలని సూచించారు. గ్రామాల్లోని యువకులందరూ విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు.గాంజాఇ గుట్కా,గుడుంబా , గ్యాంబ్లింగ్ లాంటి వాటి దూరంగా ఉండాలని వివరించారు.ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ డి మల్లేష్ యాదవ్, ఎస్ఐ జి శ్రావణ్ కుమార్, రేగొండ ఎస్సై రవికుమార్, టేకుమట్ల ఎస్సై ప్రసాద్ , సిబ్బంది,సిఆర్పిఎఫ్ బృందం పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ




**టేకుమట్ల ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి న్యూస్** మండలంలోని ఆశిరెడ్డి పల్లె గ్రామ సమీపంలో వాహనాలు చెక్ చేయడమైనది వాహనదారులకు లైసెన్స్,ఆర్ సి, ఇన్సూరెన్స్,మరియు ఎలిమెంట్ లేని వారికి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ ప్రసాద్ అన్నారు. వాహనానికి సంబంధించిన ఎలాంటి పేపర్స్ లేకపోయినా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది టీఎస్ఎస్పి సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి అండగా

- *అనారోగ్యంతో దొంతి రవి మృతి.
- *ఇద్దరు పిల్లలూ ఐదేళ్ళలోపు వారే..
- *ఆర్థిక చేయూత అందించిన స్నేహితులు



**నర్సంపేట ఏప్రిల్ 04, (ప్రజా జ్యోతి)** నర్సంపేట వారంతా చదువులమ్మ ఒడిలో కలిసి విద్యాబుద్దులు నేర్చుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో చదువుకున్నారు. ఎంతో స్నేహపూర్వకంగా, ఆహ్లాదకరంగా, ఆనందంగా గడిపిన ఆ మిత్రులు కాల క్రమేణా బడి బాట నుంచి కెరీర్ దారిని వెతుక్కుంటూ వెళ్ళారు. ఈ దశలో వారి మిత్రుడు దొంతి రవికుమార్ రెడ్డి అకస్మత్తుగా అనారోగ్యంతో అకాల మరణం తో వారిని విడిచి వెళ్ళాడు. స్నేహితులంతా తమకు తోచినంత సాయంతో ఆ కుటుంబానికి అండగా నిలిచి తామంతా ఒక్కటేనని నిరూపించారు. తమతో చదువుకున్న మిత్రుడు దొంతి రవి కుమార్ రెడ్డి అనారోగ్య తో ఇటీవలే మరణించారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని శ్రీ గురుకుల విద్యాలయంలో 2008 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు రవికుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. 2008 బ్యాచ్ తో సహా పూర్వ విద్యార్థులు కలిసి రూ. 1,22,847 వసూలు చేయగా.. అందులో రూ.100000 లు రవికుమార్ కూతురు దొంతి అద్విక రెడ్డి పేరుపై డిపాజిట్ చేశారు. మిగతా అమౌంట్ను దొంతి రవికుమార్ తల్లికి అందజేశారు. గురువారం ఈ మేరకు డిపాజిట్ బాండ్ ను రవికుమార్ కూతురు దొంతి అద్విక, భార్య భవానిలకు అందించగా.. రూ.25500 లను దొంతి రవికుమార్ తల్లి భాగ్యమ్మ కి 2008 బ్యాచ్ విద్యార్థులు మండల మహేందర్, అల్లి రవి కుమార్ లు అందించారు. కార్యక్రమంలో డ్యాక కిరణ్ పాల్గొన్నారు.

**ఎన్నారై లు సైతం..**

రవికుమార్ మిత్రులు కొందరు ఉద్యోగ నిమిత్తం విదేశాల్లో స్థిరపడ్డారు. విషయం తెలుసుకున్న ఎన్నారైలు సైతం రవి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. అమెరికా నుంచి పొగాకు నరేష్, బొంపెల్లి సుమన్, యాదాండ్ల నాగరాజు, త్రిలోక్, అర్చన, ఆస్ట్రేలియా నుంచి రజనీకర్ రెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి లు తమ వంతు సాయం అందించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిరికొండ

**చిట్యాల (ప్రజా జ్యోతి )** ఏప్రిల్ 4 మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామం లో ఇటీవల మృతి చెందిన జెట్టి మల్లయ్య యాదవ్ కుటుంబాన్ని గురువారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఐదు రోజుల క్రితం మృతి చెందిన మల్లయ్య ప్రాణాపాయ స్థితిలో ఉండగా మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయడం జరిగిందని దురదృష్టవశాస్తూ మల్లయ్య మన నుండి దూరమయ్యాడ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ సిరికొండ మదన్న ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్ ముదిరాజ్ లెంకల రాజిరెడ్డి సదానందం వెంకట్ రాజు వేముల శ్రీనివాస్ తీగల బాలకృష్ణ ఉప్పుల కిరణ్ గురుకుంట్ల కిరణ్ ముసపురి రవీందర్ రజిని వేముల హరీష్ పాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రఘువీర్ రెడ్డి గెలుపుకై యువ నాయకులు సైనికులుగా పనిచేయాలి

– కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మన ఆఫీస్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్



అధ్యక్షతన చెన్నారం, గుమ్మడవెల్లి, కోల్ ముంతల్ పహాడ్ ఎంపీటీసీ పరిధిలోని యువజన కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ యువకుల రాజకీయాల్లో క్రియశిలక పాత్ర వహించాలని తెలిపారు. యువకుల కోసం అన్ని విధాలుగా వారికీ అండగా ఉంటామని వారు తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు యువజన కాంగ్రెస్ నాయకులు సైనికులుగా పనిచేయాలని వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, ఎంపీటీసీ లు రామవత్ జగన్ నాయక్, రాణి రాజు నాయక్, మాజీ ఉప సర్పంచ్ సురేష్ ఎరుకొండ రాము, బచ్చనబోయిన శ్రీను ,పిల్లి కృష్ణ యాదవ్, రామావత్ రమేష్, సరిత, రామకృష్ణ , భాస్కర్, రమేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకులో పడి కోతులు మృతి.. అధికారులపై కేసు నమోదు

నిడమానూరు, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి): నాగార్జునసాగర్ లోని హిల్ కాలనీ త్రాగునీటి వాటర్ ట్యాంకులో పడి పదుల సంఖ్యలో కోతులు మృతిచెందడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ వాటర్ ట్యాంకు నీటిపై దాదాపు 200 కుటుంబాలు



ఆధారపడి ఉన్నాయని.. అలాంటి తాగునీటిపై అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సైతం స్పందించి మున్సిపల్ శాఖ పనితీరు సిగ్గుచేటు, కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిక్ హెల్త్ కంటే రాజకీయాలపైనే ఎక్కువగా దృష్టి పెడుతోందని మండిపడ్డారు. తాజాగా ఈ వాటర్ ట్యాంక్ ను స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సంఘటనపై సీరియస్ అయిన అధికారులు నాగార్జునసాగర్ ఏఈ భిక్షం, మరో ఇద్దరు వర్కర్లపై విజయపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

## రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలలో ప్రతిభ చాటిన కె యన్ యమ్ డిసి విద్యార్థులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 04, ( ప్రజా జ్యోతి ): హైదరాబాద్ లోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కళాశాల జిజ్ఞాస పోటీలలో మిర్యాలగూడ పట్టణంలోని కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు . గణిత శాస్త్రం విభాగం విద్యార్దులు 'అప్లికేషన్స్ ఆఫ్ డిఫరెన్షియల్ ఈక్వేషన్స్' అనే అంశం పైన,




చరిత్ర శాఖ విద్యార్థులు 'నాగార్జున సాగర్ వద్ద బౌద్ధమత స్థలాలు' అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చారు.వారి ప్రతిభతో ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. బిక్షమయ్య జిజ్ఞాస పోటీలలో కళాశాలకు చెందిన విద్యార్థులు రెండు సబ్జెక్టులలో ప్రజెంటేషన్ ఇచ్చి సర్టిఫికెట్స్ అందుకోవటంపై ఆనందం వ్యక్తం చేస్తూ, గురువారం విద్యార్థులను ,చరిత్ర ఉపన్యాసకులు నర్సింగ్ కోటయ్య, గణిత శాస్త్ర ఉపన్యాసకురాలు నాగ రేఖా రాణి లను అభినందించారు.

## చేతిపంపులకు పునర్ వైభవం..

నడిగూడెం ,ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి: గ్రామాలలో నీటి సమస్య ను పరిష్కరించడం కోసం... ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు అక్కరకు రాని చేతి పంపులను రిపేర్ చేయించడం జరుగుతుంది. మండలం లోని రామాపురం గ్రామం లో 6 చేతి పంపులను మండల అధికారుల ఆదేశాల మేరకు తిరిగి పునరుద్ధరిచ్చినట్లు గ్రామ పంచాయతీ సెక్రటరీ కళావతి తెలిపారు...



## కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తం: మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి

నిడమానూరు,ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి): మున్సిపాలిటీ శాఖలో నిర్లక్ష్యం అలుముకుంది. ప్రజలకు త్రాగునీటిని అందించే వాటర్ ట్యాంకులను నిత్యం తనిఖీ చేసే సమయం కూడా అధికారులకు లేదని మాజీ మంత్రి, సూర్యాపేట



ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలకు తాగునీటినందించే వాటర్ ట్యాంకు లను నిత్యం తనిఖీ చేసే సమయం కూడా అధికారులకు లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం నాగార్జునసాగర్ లో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంక్ ను ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, నోముల భగత్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాటర్ ట్యాంకులో పడి కోతులు చనిపోయిన నీళ్లు తాగి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే వారికి వైద్య పరీక్షలు చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు పాలన గాలికి వదిలేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు .తెలగాణలో దోచుకుని ఢిల్లీకి ముడుపులు పంపేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ బిజీగా ఉందని



ఆరోపించారు. ఇప్పటికే గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. సాగుకి నీళ్లు అందించమంటే కూడా ప్రభుత్వానికి చేతకాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ బయటకి రాగానే ప్రాజెక్టుల నుంచి నీళ్లను వదిలారని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో తాగు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు రవీంద్ర కుమార్, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే భగత్, కౌన్సిలర్ జి.రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ జలాలతో చెరువులు, కుంటలను నింపాలి – మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ, ఏప్రిల్ 04, ( ప్రజా జ్యోతి ): తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి ఎడమకాలకు విడుదల చేస్తున్నా నీటితో నల్గొండ జిల్లాలోని చెరువులు, కుంటలు నింపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ



సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, సాగు, తాగునీటి కోసం ప్రజలు కష్టాలు అనేక ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రజల కష్టాలను తెలుసుకొని తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కు ప్రభుత్వం అధికారులు చొరవ చూపి చెరువులు, కుంటలు సాగునీటితో నింపాలన్నారు. ముఖ్యంగా తాగునీటి రిజర్వాయర్లను నింపి సమస్యను పరిష్కరించాలన్నారు. సాగు నీరు లేక ఎండిపోయిన పంట పొలాలను ప్రభుత్వం, అధికారులు పరిశీలించి ఎకరానికి 25 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట ఎండిపోయిన రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్,డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి భవాండ్ల పాండు, వినోద్ నాయక్, తిరుపతి రామ్మూర్తి, పరుశురాములు, గోవింద్ రెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, పిల్లుట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలి: తాటికొండ సీతయ్య

తుంగతుర్తి మార్చి 4 (ప్రజా జ్యోతి) ఈనెల 6న నాగారం మండల కేంద్రంలోని ఆనంద గార్డెన్స్ లో జరిగే నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపి అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్,పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ తో పాటు జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, తడకమల్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న గౌడ్, మురళి,



సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

మండల అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి

నడిగూడెం, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి: త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి రాహుల్ గాంధీ ప్రధాని కావడం



ఖాయమని మండల పార్టీ అధ్యక్షులు భూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 తేదీన హైదరాబాదు తుక్కుగుడా లో జరిగే కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాయ మాటలతో పది సంవత్సరాల నుండి దేశాన్ని అప్పులపాలు చేసి కుబేరులకు దేశాన్ని అమ్మి దేశభక్తి ముసుగులో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని తరిమికొట్టి కాంగ్రెస్ పార్టీని అధికారులకు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొల్లు రామారావు, దేవబత్తిని రమేష్ మండల ఉపాధ్యక్షుడు దున్న శ్రీను మండల కార్యదర్శి వేపూరి సుధీర్ ఎంపీటీసీ శ్రీను నాయకులు బాణాల నాగరాజు మహిళా అధ్యక్షురాలు నలిని రెడ్డి నర్సిరెడ్డి గోవర్ధన్ సోమయ్య గురునాథం పుల్లయ్య రవి విజయ వర్ధన్ రెడ్డి కాసాని వెంకన్న వినయ్ వర్ధన్ బాబు,కత్తి విజయ్ రాము పల్లపు శ్రీను వెంకటేశ్వర్లు మహేందర్ నాగరాజు అంజి చంద్రయ్య నాగరాజు శ్రీను గోవిందు వీరబాబు శివకృష్ణ అబ్బిరెడ్డి బిక్షం స్వామి వెంకటరెడ్డి శ్రీను మాదవరావు. తదితరులు ఉన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డికి సన్మానం

నాంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి నివాసంలో టీపీసీసీ మండల అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వివిధ గ్రామాల నూతనంగా ఎన్నికైన సోషల్ మీడియా విలేజ్ కో–ఆర్డినేటర్ల ముఖ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమం ఉద్దేశించి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియాలో కాకుండా రానున్న ఎన్నికలలో సర్పంచ్,వార్డు మెంబర్, జడ్పిటిసిలకు పోటీ చేయాలని అన్నారు. మీ ప్రతి ఒక్క గ్రామంలో ఉన్న సర్పంచ్ తో మీరు సమానం అని ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలకు న్యాయం చేయాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన కో ఆర్డినేటర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



## దూడల లక్ష్మమ్మకు ఘన నివాళులు

నార్కట్ పల్లి ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం చౌడంపల్లి గ్రామంలో అకాల మరణంతో మృతి చెందిన దూడల సైదులు మాతృమూర్తి లక్ష్మమ్మ మృతదేహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య పూలమాలలు వేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి గోపాల్, చెరుకుపల్లి ఎల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## భారతదేశ అమూల్య రత్నం బాబు జగ్జీవన్ రామ్ జయంతి నేడే

నాంపల్లి,ఏప్రిల్,4(ప్రజాజ్యోతి): ఒకవైపు దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, అలుపెరుగనీ సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు, దళిత వర్గాల, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన యోధుడు, పార్లమెంట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన జగ్జీవన్ రావ్, జనం కోసమే తన జీవితాన్ని సంపూర్ణంగా అంకితం చేసిన గొప్ప మహానుభావుడు బాబు జగ్జీవన్ జయంతి నేడే.. 1908 ఏప్రిల్ 5న బీహార్లోని చాంద్వా గ్రామంలో జన్మించారు. తను చదువుకున్న బాల్య జీవితంలోనే పాఠశాల స్థాయిలో అంటరానితనాన్ని అనుభవించారు. జగ్జీవన్ 50 ఏళ్ల రాజకీయ జీవితం పోరాటానికి అంకితం చేశారు. సామాజిక ఉద్యమాలు, స్వతంత్ర పోరాటాలు 30 ఏళ్ల పాటు కేంద్ర స్థాయిలో ఉన్నత పదవులు పొందారు. బాబు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర ఉద్యమకారుడు రాజకీయవేత్త, జగ్జీవన్ రామ్, స్వతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన గొప్ప మేధావి భారత పార్లమెంటులో 40 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే, కాకుండా భారతదేశ ఉప ప్రధానికి, దేశ రాష్ట్రపతిగా పనిచేశారు .జగ్జీవన్ రామ్ తన తమ్ముడి నుంచి మానవతావాదం,ఆదర్శవాదం, మరియు స్థితిస్థాపకత యొక్క విలువల గురించి తెలుసుకున్నారు.జగ్జీవన్ రామ్ జీవితంలో



తన పట్ల చూపించిన కుల వివక్షత కారణంగా సామాజిక, అసమానత, వివక్షతల పట్ల చాలా గంభీరంగా ఉన్నారు. అంటరానితనం నిర్మించడానికి మహాత్మా గాంధీ చేసిన ప్రయత్నాలలో జగ్జీవన్ రావు పాల్గొన్నారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించారు. భారత రాజ్యాంగపు రూపొందించే సమయంలో ప్రజలకు న్యాయమైన సమాజాన్ని కల్పించడానికి బాబు జగ్జీవన్ రామ్ దళిత జనాభా యొక్క సామాజిక రాజకీయ హక్కుల కోసం ధైర్యంగా వాదించారు. 1946లో జవహర్లాల్ నెహ్రూ యొక్క ప్రాథమిక ప్రభుత్వ అయ్యారు. బాబు జగ్జీవన్ రావు భారతదేశ రాష్ట్రపతిగా కూడా పనిచేశారు. 1952లో కార్మిక మంత్రిగా పనిచేశారు. జగ్జీవన్ రావ్ మొదటిసారి కుల వివక్షత ఎదుర్కొన్నాడు. అయినప్పటికీ అసంపూర్తిగా ఉన్నాడు. గాంధీ మార్గంలో అహింస బాట పట్టిన జగ్జీవన్ రామ్ 1930లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారు. రాజకీయంలో 50 ఏళ్ల పాటు ఓటమి ఎరుగని మహానుభావుడు బాబు జగ్జీవన్ రావ్, ప్రపంచ రికార్డు సొంతం చేసుకున్నారు. రవాణా కమ్యూనికేషన్ రైల్వే ఫుడ్ వ్యవసాయం రక్షణ శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు హరిత విప్లవానికి శ్రీకారం చుట్టారు. దళితుల నుంచి మొదటి ఉప ప్రధానిగా అయినా వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్, పట్టుదల , అంకుచిత దీక్ష, క్రమశిక్షణ అని చెప్పడంలో అతిశక్తి లేదు. బాబు జగ్జీవన్ లో తన జీవితం కాలంలో ఎన్నో పదవులను పొంది దేశ ప్రజలకు ఎన్నో సేవలు చేసిన గొప్ప మహానుభావుడు బాబు జగ్జీవన్ రావ్. 1986 జులై 7న జగ్జీవన్ రావు తుది శ్వాస విడిచారు. స్వాతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలన విధానంలో అఖండ భారతానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప యోధుడికి ఇదే మా నమస్సుమాంజలి...

ప్రచురణకర్త:
గాదెపాక రవీందర్, నాంపల్లి ,9652700324

## నేడు వన్ టౌన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

మిర్యాలగూడ, ఏప్రిల్ 04, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని వన్ టౌన్ పరిధిలో నూతనంగా 5 ఎం.వి.ఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయుట వలన నేడు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 12:00 గంటల వరకు కరెంటు నిలిపివేయడం జరుగుతుందని మిర్యాలగూడ సబ్ డివిజన్ ఎలక్ట్రికల్ ఎ డిఈ కోడిరెక్క రవికుమార్, ఎఈ వెంకట్ రెడ్డి లు గురువారం తెలిపారు.వన్ టౌన్ సబ్ స్టేషన్ పరిధిలోని బంగారుగడ్డ, ఇస్లాంపురం, డాక్టర్ కాలనీ, విద్యానగర్, సీతారాంపురం, అశోక్ నగర్, సంతోష్ నగర్, శాంతినగర్, కృష్ణ కాలనీ ప్రాంతాలలో కరెంటు నిలిపివేయబడుతుందని వినియోగదారులు సహకరించ గలరని కోరారు.

## మూడోసారి మోడీ ప్రధాని కావాలి

బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉప్మాగుల గిరి

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 04, (ప్రజాజ్యోతి) : త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందని మోడీ మూడోసారి ప్రధాని అవుతారని బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉప్మగుల గిరి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల



కేంద్రంలో గురువారం బీజేవైఎం మండల కార్యవర్గ సమావేశం జరిగింది. సందర్భంగా ఉప్మాగుల గిరి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించిందని తెలిపారు. దేశం మరింత అభివృద్ధి చెందడానికి మరో మారు మోడీ ప్రధానమంత్రిగా పనిచేయాలన్నారు. అందుకు అనుగుణంగా పార్లమెంట్ ఎన్నికల్లో యువత 100 శాతము పోలింగ్ జరిగేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్కూరి శ్రీకాంత్, గొల్లూరి సాయి, గంటా రాజు, గంజి ఉమాకాంత్, గూడేల్లి అంబర్నాథ్, సుర్వి వినయ్, చిలువేరు రాజు, బలం శంకర్, గడ్డం చందు, పల్చం రాహుల్, రాపర్తి నవనీత్, గుండు నవీన్, వెలిజాల శ్రీకాంత్, మంచాల ఆకాష్, కోగూరు గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గాను పరిశీలించిన ఎమ్మెల్యే



**రుద్రూర్, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఈద్గాను మాజీ మంత్రి, మాజీ స్పీకర్, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ ఈద్గా నిర్మాణానికి స్పీకర్ గా ఉన్నప్పుడు ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఆ 10 లక్షల రూపాయాలతో చాలా అందంగా సుందరంగా నిర్మించుకున్న మైనార్టీ సోదరులకు పోచారం శ్రీనివాస్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఈద్గా నుండి మెయిన్ రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మించాలని మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సిసి రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంట రుద్రూర్ మండల బి.ఆర్.ఎస్ మైనార్టీ నాయకులు షేక్ సుభాని, ఎండీ. జమీల్, జమీల్, ఇషక్, ఎక్బల్, బాబు, మైమూద్, ఫారూక్, బాసిత్, జాకీర్, మాజీ కో ఆప్షన్ దస్తగిరి తదితరులు ఉన్నారు.

## క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్
# కళాశాలలో విద్యార్థులు ఘనంగా ఫేర్వెల్ పార్టీ





**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) ఏప్రిల్04:** ఆర్మూర్ లోని క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్ లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులచే ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అల్జపూర్ దేవేందర్, ప్రిన్సిపల్ ఆర్.కె పాండే ఈ.సి.ఈ విభాగం హెచ్ ఓ డి కైలాష్,అలాగే ఇతర బీటెక్, ఎంబీఏ హెచ్ వో డి లు, ఫాకల్టీ అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆర్.కె పాండే మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్ కు దిశా నిర్దేశం చేస్తూ,మత్తు పదార్థాలను నిర్మూలించే దిశగా అడుగులు వేయాలని, క్రమశిక్షణ,సత్ ప్రవర్తన,మంచి విద్యతోనే అవి అందుతాయని, క్షత్రియ విద్యార్థులు ఎల్ల వేళల దేశ ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్నారని తెలియజేశారు. అదేవిదంగా సంస్థ సెక్రటరీ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ.. క్షత్రియ విద్యార్తులు అందునా ఈసీఈ విభాగం ఎలా ముందు వరసలో ఉందో చెప్పుకొచ్చారు, ఇప్పుడు ఉన్న ఈసీఈ ఫైనలియర్ స్టూడెన్స్ మినీ, మెజర్ ప్రాజెక్ట్ ల్లో తమ సొంత ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణ లతో స్మార్ట్ డస్ట్ బిన్ తో తడి పొడి వ్యర్థలనే కాకుండా, గాజు వంటి వాటిని,విషపురిత వాయువులను ఎలా వేరు చేయొచ్చు అని ప్రాక్టీకల్ గా చేసి చూపడం తో పాటు కళాశాల అత్యున్నత ఫ్యాకల్టీ సహకారం తో పైతాన్ వంటి ప్రోగ్రాం లను అవలీలగ నేర్చుకుంటు సరికొత్త ఆవిష్కరణలు చేస్తున్నారని, అలాగే మరి కొందరు విద్యార్థులు ఆప్టిమం బాట్ పేరిట తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందే విధంగా ప్రకృతి వైపరీత్యాలు సంబవించినప్పుడు క్షత గాత్రులను రక్షించే విదంగా సొంత నాలెడ్జ్ తో అతి గొప్పదయిన ప్రాణ దాతను ప్రాక్టీకల్ గా ఆవిష్కరించారాని విద్యార్థులను కొనియాడారు, అలాగే ఇటీవల నలుగురు ఈసీఈ విభాగం అమ్మాయిలు ప్రభుత్వ సంస్థ అయిన ఎన్.ఆర్.సి లో ఇంటేన్ షిప్ ద్వారా ఇటు బీటెక్ ఫైనలయర్ చదువుతూనే అటు మంచి శిక్షణ పొందుతున్నారని ఇటువంటి సదవకాశాలెన్నో తమ కళాశాల అందిస్తున్నదని చెప్పడం జరిగింది, అలాగే ఇటీవలే వచ్చిన గేట్ ఎగ్జామ్స్ ఫలితల్లో ఆల్ ఇండియా లెవల్లో ప్రతిభ కనబరిచిన ఈసిఈ ఫైనలియర్ స్టూడెంట్ ఎన్ కళ్యాణ్ ను ప్రత్యేకంగా అభినదించడం జరిగింది, క్షత్రియ కళాశాలలో చదివే విద్యార్థుల్లో అగ్ర భాగం పేద,మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారేనని,కానీ వారు పొందుతున్న అవకాశాలు పెద్ద పెద్ద సిటిల్లో ఏసీ హాళ్ళల్లో చదివే ఉన్నత వర్గాలకంటే పదిరేట్లు ఉన్నంతగా ఉన్నాయని గుర్తు చేశారు, ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులందరిని అభినందిస్తు ఫేర్వెల్ జరుపుకుంటున్న విద్యార్థులకు వారి బంగారు భవిష్యత్ కొరకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం ఆట పాటలతో ప్రోగ్రాం నిర్వహించారు. ఫైనలియర్ స్టూడెంట్స్ తమ అనుభవాలను,కళాశాలతో పెనవేసుకున్న తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ,తమ జూనియర్స్ నుండి వీడ్కోలును పొందారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ ఫ్యాకల్టీ యల్.శివప్రసాద్, ఎమ్.కృష్ణ,షాజియా ఫాతిమా, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ డివిజన్ స్థాయి ఆరోగ్యశాఖ అధికారుల సమావేశం



**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి)ఏప్రిల్04:** ఆర్మూర్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ నందు ఆర్మూర్ డివిజన్ స్థాయి వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మాతా శిశు సంరక్షణ అధికారుల సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. ఆర్మూర్ ఏరియా హాస్పిటల్ నందు 24 గంటలు ప్రసూతి సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వివిధ గ్రామాల నుండి డెలివరీ కొరకు గర్భిణీ స్త్రీలను మోటివేట్ చేస్తూ ఆర్మూర్ ఆసుపత్రికి సిఫార్సు చేయమని తెలియజేశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సమీక్షలు ఏర్పాటు చేసుకొని గవర్నమెంట్ ఆసుపత్రిలో మాత్రమే డెలివరీ జరిగేటట్లు చూడమని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రవి,సిహెచ్ఓ కృష్ణమూర్తి, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ స్రవంతి, డాక్టర్ అపర్ణ, డాక్టర్ గీతా, సబ్ యూనిట్ అధికారి సాయి, వైద్యులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌ను విడుదల చేయండి

– ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్

– ఆర్మూర్ ఏరియా అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆర్డీవోకు వినతి



**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి)ఏప్రిల్04:** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఏం.నరేందర్, ఆర్మూర్ ఏరియా అధ్యక్షులు అనిల్ కుమార్ లు మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చిన నుండి ఇప్పటివరకు కూడా సరైన విధంగా పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ రాక విద్యార్థులకు అనేక అవస్థలకు గురవుతున్నారని పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువు కోవడానికి భారంగా అవుతుందని, ఆ కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని గత ప్రభుత్వం ఉన్న సమయంలో ఎన్నో అనేక ఉద్యమాలు పిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యవ హరించి విద్యార్థులను వారి భవిష్యత్తును పణంగా పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు సరైన బుద్ధి చెప్పారు. ప్రభుత్వాలు విద్యార్థుల పక్షాన ప్రజల తక్షణ ఉండాలని అన్నారు గత ప్రభుత్వం లాగానే ప్రస్తుత ప్రభుత్వం అదే తోవలో నడుస్తున్న విధానాలను కూడా మీ యొక్క వైఖరిని మార్చుకోవాలని ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉద్యమాల నిర్వహిస్తుందని పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్లను రియంబర్స్మెంట్ ఫెల్లోషిప్ లను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో అధిక నిధులు విద్యారంగానికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో మీకు కూడా కేసీఆర్ కు పట్టిన గతే పడుతుందని ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో మీకు గుణపాఠం చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి నిఖిల్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**బాల్కొండ, ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని శాంభవి హైస్కూల్లో గురువారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న యూకేజీ విద్యార్థులు ఈ సంవత్సరం ఒకటో తరగతిలో వెళుతున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నామని చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు తెలిపారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు వేదికపై ప్రదర్శించిన విధానం చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ బొట్ల విజయలక్ష్మి, కరస్పాండెంట్ రవీన్ ప్రసాద్, ప్రిన్సిపాల్ బొట్ల ఇంద్రాణి, వైస్ ప్రిన్సిపాల్ బొట్ల మంజుల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో నూతన
# సాంకేతిక పరిజ్ఞానం దేశానికి అవసరం..

– టీచర్ ప్లస్ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్‌సిటిఈ, సభ్యులు డాక్టర్ పారిపల్లి శంకర్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 4.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టీచర్ ప్లస్ ఆప్ కార్యాలయాన్ని ఎన్ సి టి ఈ సభ్యులు, ఉస్మానియా యూనివర్సిటీ సహాయ ఆచార్యులు డాక్టర్ పారిపల్లి శంకర్ గురువారం సందర్శించడం జరిగింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతనంగా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రకాలైన కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం,వివిధ రకాలైన పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న వారికోసం డిజిటల్ తరగతుల నిర్వహణకు గాను ఈ- లెర్నింగ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన టీచర్ ప్లస్ ఆప్ సీఈఓ డాక్టర్ వేదప్రకాష్ ను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్సిటిఈ సభ్యుడు, ఉస్మానియా యూనివర్సిటీ సహాయ ఆచార్యులు డాక్టర్ పారిపల్లి శంకర్ మాట్లాడుతూ దేశంలో కరోనా తర్వాత ఆన్లైన్ తరగతుల యొక్క ప్రాముఖ్యత ఎంతగానో పెరిగిందని కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాలైన డిప్లమా కోర్సులను అందజేయడం జరుగుతుందని అని అన్నారు. దేశంలో విద్యారంగంలో సాంకేతిక మరింతగా పెరగవలసిన అవసరం ఉందన్నారు. మాసివ్ ఆన్లైన్ ప్లాట్ పామ్ ద్వారా లక్షలాదిమంది విద్యార్థులు ఎన్నో రకాలైన కోర్సులను అభ్యసించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,టీచర్ ప్లస్ అధ్యాపక బృందం కళ్యాణ్ చరణ్,రంగ కిషన్,డాక్టర్ పుట్ల అనిల్,వీరాచారీ,హనీఫ్ పాషా,నాగేందర్ గౌడ్,వికాస్,శైలజ లు పాల్గొనడం జరిగింది.

# వైస్ ఎంపీపీ పై నెగ్గిన అవిశ్వాసం



**నాగిరెడ్డిపేట ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి)** మండల పరిషత్ వైస్ ఎంపీపీ దివిటీ రాజదాస్ పై ఎంపీటీసీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ఆర్డీవో ప్రభాకర్ తెలిపారు. కలెక్టర్ ఆదేశానుసారం మండల పరిషత్ కార్యాలంలో ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ ఆధ్వర్యంలో అవిశ్వాస సమావేశం నిర్వహించారు. మండలంలో మొత్తం 10 మంది ఎంపీటీసీలు ఉండగా రాఘవపల్లి గ్రామానికిని చెందిన కృష్ణవేణి 31-12-2019 నా చనిపోవడంతో మిగతా 09 మంది సభ్యులకు గాను ఒకటి స్వతంత్ర ఎంపీటీసీ మిగతా 08 మంది బిఆర్ఎస్ ఎంపీటీసీలు ఉండగా ఇటీవల ఇద్దరు ఎంపీటీసీలు కాంగ్రెస్ లో చేరారు. దింతో బిఆర్ఎస్ సభ్యులు 06 గురు సమావేశానికి హాజరయ్యారు ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ పై అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టగా 06 మంది ఎంపీటీసీలు అవిశ్వాసానికి మద్దతు తెలుపుతూ చేతులు ఎత్తారు. దీంతో వైస్ ఎంపీపీ రాజదాస్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అనంతరం ఆర్డీవో విలేకరులతో మాట్లాడుతూ గురువారం ఉదయం 11 గంటలకు వైస్ ఎంపీపీపై అవిశ్వాస సమావేశాన్ని నిర్వహించగా ఇందులో మెజార్టీ ఎంపీటీసీలు అవిశ్వానికి అనుకూలంగా ఓటు వేశారని దీంతో అవిశ్వాసం నెగ్గినట్లు ప్రకటించామన్నారు. ఈ నివేదికను కలెక్టర్ కు అందజేస్తామని ఆర్డీవో తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ లక్ష్మణ్ ,ఎండీఓ పర్బన్న తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలలో ప్రజలకు
# ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

– ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ శరత్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 4.** తాగునీటి సరఫరా లో ప్రజలకు ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ. శరత్ అధికారులను ఆదేశించారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం తాగునీటి ఎద్దడి నివారణ పై జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మండల స్థాయిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక ఫిర్యాదుల విభాగం ఏర్పాటుచేసి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కారం చేయాలని సూచించారు. ప్రతి మండలానికి జిల్లా స్థాయి అధికారులను స్పెషల్ అధికారులుగా నియమించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులను క్లస్టర్ అధికారులు గా నియమించి, వారం రోజులకోసారి తాగునీటి ఎద్దడి పై సమీక్ష నిర్వహించాలని చెప్పారు. కామారెడ్డి జిల్లాలో 842 ఆవాస ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. అన్ని ఆవాస ప్రాంతాలకు తాగునీరు అందే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని కోరారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మున్సిపల్ పరిధిలో తాగు నీటి సమస్యపై సమీక్ష నిర్వహించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి ఎద్దడి నివారణ పై తీసుకోవలసిన అంశాలపై చర్చించారు. అనంతరం సదాశివనగర్ మండలం మరికల్ గ్రామ శివారులోని మల్లన్న గుట్ట సమీపంలో ఉన్న మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. తాగునీటికి ఇబ్బందులు రాకుండా తగు చర్యలను చేపట్టాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ సుజాత, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి మండవ



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 04** బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు పరామర్శించడం జరిగింది. మండలంలోని కొత్తపల్లి గ్రామానికీ చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కామ్రేడ్ మువ్వా నాగేశ్వర్ రావు ఇటీవల అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు, నిజామాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజార్ కిషన్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ శ్రీనివాస్, భరత్, విఠల్, సీతారామయ్య, చిన్న, రాజేష్, పుల్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పదోన్నతిపై సూపరింటెండెంట్‌గా చింతపండు రవికుమార్



**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి)ఏప్రిల్04:** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పదోన్నతిపై సూపరింటెండెంట్ గా చింతపండు రవికుమార్ వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం వారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆత్మీయ మిత్రులు జింధం నరహరి, బండి రాజలింగం, గుమ్మడి అశోక్, సామల గంగా సాగర్ వన్నెల్(కే) మాజీ సర్పంచ్, తుకారాం,కట్కం ప్రకాష్ తదితరులు సూపరింటెండెంట్ కార్యాలయంలోని వారి ఛాంబర్ లో పుష్పగుచ్చాన్నిచ్చి శాలువతో సత్కరించి, స్వాగతం పలికారు. ఆత్మీయ మిత్రులు మాట్లాడుతూ నూతన సూపరింటెండెంట్ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎక్స్ ప్లోర టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ




**బాల్కొండ, ప్రజా జ్యోతి** బాల్కొండ మండలం కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన" ఎక్స్ ప్లోర టాలెంట్ టెస్ట్" లో ప్రతిభ కాన బడినట్లు పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ కర్తన్ తెలిపారు. ఈ ప్రతిభ పోటీల్లో రితన్య 2 వ తరగతి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించగా,శ్రీ లాస్య 8 వ తరగతి,రక్షణ్యా 9 వ తరగతి అనే విద్యార్థులు 2 వ బహుమతులు సాధించినట్లు అయిన తెలిపారు. సికింద్రాబాద్ లోని " హరి హర కళాభవన్ లో "బుదవారం విద్యార్థులకు బహుమతులు తో పాటు మెడల్స్ లను అందించారు. ఎక్స్ ప్లోర ప్రతిభ పోటీల్లో మంచి ప్రతిభ సాధించి జిల్లా స్థాయి ప్రథమ,2వ బహుమతులు సాధించిన విద్యార్థులను గురువారం పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భాను చందర్, ఆకుల లక్ష్మణ్ లు అభినందించారు.

# చలివేంద్రం ప్రారంభం




**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 04 :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం కి వచ్చే ప్రజలకు వినియోగదారులకు మంచినీరు అందించాలని ఉద్దేశంతో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శుల నేతృత్వంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో దానిని ఎంపీడీవో ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వచ్చే ప్రజలకు వినియోగదారులకు మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌస్ ఉద్దీన్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్రావు, సీనియర్ అసిస్టెంట్ వెంకటగిరి తదితరులు ఉన్నారు.

# ఈవిఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం
- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- పోలింగ్ సిబ్బందికి పక్కా గా శిక్షణ అందించాలి
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిఓ, ఏ పి ఓ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



ప్రతినిధి మెదక్,04 మార్చి ప్రజాజ్యోతి: ఎన్నికల నిర్వహణ లో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పరిస్థితి రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మెదక్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు పి ఓ ,ఏ పి ఓ ప్రిసైడింగ్ (పి. ఓ),అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏ.పి.ఓ)లకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి కొనసాగుతున్న శిక్షణ విధానాన్ని పరిశీలించారు. ఎన్నికలు నిర్వహణలో అవలంబించాల్సిన విధివిధానాలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాల పై దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ,వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఇట్టి శిక్షణ అధికారులకు అత్యంత ముఖ్యమని, శిక్షణ పొందు ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని, తొలి సారి శిక్షణ పొందుతున్న సిబ్బంది జాగ్రత్తగా నేర్చుకోవాలని, ఎన్నికల శిక్షణ లో భాగంగా తొలి విడత శిక్షణ ఇప్పటికే అందజేయడం జరిగిందని, మొదటి దఫా శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, ఎన్నిక నిర్వహణ విధానం లో భాగం గా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వి.వి.ప్యాట్ ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగివుండాలని, విధి నిర్వహణలో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అందజేయడం జరిగిందని, శిక్షణ పొందు అధికారులు అట్టి ఓటు వినియోగానికి వీలుగా ఇక్కడే ఫెలిటిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి సి సి కెమెరా లు అమర్చడం జరిగిందని, సూచించారు. మొదటి విడత శిక్షణ లో భాగం గా 488 మంది పి. ఓ లు, ఏ.పి. ఓ. లు శిక్షణ పొందినట్లు అధికారులు వెల్లడిస్తు రెండో విడత శిక్షణ ఈనెల 06 తేదీన జరిగే శిక్షణలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎన్నికల అధికారి జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు,స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో తూప్రాన్ జై చంద్రారెడ్డి, తాసిల్దార్లు మెదక్ శ్రీనివాస్ , పాపన్నపేట లక్ష్మణ్ బాబు, హవేలీ ఘనపూర్ నారాయణ , రామాయంపేట రజని, నిజాంపేట్ సురేష్ మాస్టర్ ట్రైనర్స్ ,తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందును విజయవంతం చేయండి

*ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు
*బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్

మెదక్ ప్రజాజ్యోతి: మెదక్ పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ దగ్గర లోని క్రిస్టల్ గార్డెన్స్ లో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఏర్పాటు చేయనున్న ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సాబ్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందుకు భారీ సంఖ్యలో మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, సోదరులు హాజరు కావాల్సిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుగుల గంగాధర్, తాహేర్, సాధిక్, అమీర్, లహిక్, మోజంమిల్ లు పాల్గొన్నారు.

## కల్లకల్‌లో ప్రియా దర్శిని హోటల్ ప్రారంభం

* తెలంగాణ హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి




మనోహరాబాద్,ఏప్రిల్ 04 ( ప్రజా జ్యోతి ) ప్రజలకు నాణ్యతతో, రుచితో కూడిన అల్పాహారం,భోజనం అందించడం లో ప్రియ దర్శిని హోటల్ కి ప్రత్యేక స్థానం ఉందని హోటల్ యాజమాన్యం రామ్మూర్తి, దుర్గరెడ్డి అన్నారు.ఇప్పటి వరకు ఉన్న అన్ని బ్రంచిల్లో మంచి ప్రజల మెన్ను పొందిన సంస్థగా ప్రియ దర్శిని హోటల్ నిలిచిందని తెలిపారు. ప్రజల సాకారం వారి నమ్మకంతోనే కళ్ళకల్ లో గురువారం,నాగపూర్ వెళ్లే 44వ జాతీయ రహదారి పక్కన మరో బ్రాంచ్ ప్రారంభం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అందే ప్రతాప్ రెడ్డి మర్రి లక్ష్మరెడ్డి,తెలంగాణ హోటల్ అసోసియేషన్ ప్రసిడెంట్ వెంకట్ రెడ్డి హాజరై ప్రారంభం చేశారని అన్నారు.అనంతరం బాజా భజంత్రీలు వేద పండితుల సమక్షంలో హోటల్ ప్రారంభం చేశారు.తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అల్పాహారం అందించడమే తమ ధ్యేయమని అన్నారు.హోటల్ మేనేజ్మెంట్ మంజునాత్,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కుటుంబాల ఆరోగ్యం, వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

* ఇఎస్ఐ డిస్పెన్సరీ (హాస్పిటల్) భవనం రెంట్ కట్టకుండా తాళం వేసే పరిస్థితి వరకు రావడం, నిర్లక్ష్యం చేయడం దుర్మార్గం
* వెంటనే డిస్పెన్సరీ తాళం తీపించి వైద్య సదుపాయాలు అందుబాటు లోకి తేవాలి
* స్వంత భవనంతో కూడిన 50 పడకల ఇఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలి
* ఆర్డిఓ ని కలిసి సీఐటీయూ నాయకుల బృందం వినతి



జహీరాబాద్, మార్చ్ 04( ప్రజా జ్యోతి న్యూస్ ) రోజు రోజుకు పారిశ్రామికంగా పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతుందని, కొత్త సంస్థలు పరిశ్రమలు వస్తున్నాయని ఇలాంటి ప్రాంతంలో ఈఎస్ఐ డిస్పెన్సరీలో కనీస సౌకర్యాలు లేకుండా కనీసం అద్దె భవనంలో కొనసాగుతున్న భవనానికి కూడా రెంటు కట్టకుండా తాళం వేసే పరిస్థితి రావడం సరైన పద్ధతి కాదని, దుర్మార్గమని, వెంటనే డిస్పెన్సరీ తెరిపించి కార్మికుల కుటుంబాలకు కార్మికులకు వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఆర్డీవో కి సిఐటియూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ ప్రతినెల లక్షల రూపాయలు ఈఎస్ఐ కి కార్మికులు డబ్బులు చెల్లిస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలతో కూడిన వైద్యం అందడం లేదని, రెండు రోజులుగా ఈఎస్ఐ డిస్పెన్సరీకి తాళం వేయడంతో వందలాది మంది కార్మికులు, కార్మికుల కుటుంబాలు అనారోగ్యాలకు గురైన వారు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం అద్దె భవనంలో కొనసాగుతున్న దానికి అద్దే ఇవ్వక పోవడంతో తాళం వేసే పరిస్థితి రావడం దుర్మార్గమని అన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి, పెరుగుతున్న కార్మికుల సంఖ్యకు అనుగుణంగా స్వంత భవనంతొంకుదిం 50 పడకల హాస్పిటల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా & మహీంద్రా యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి

జగదేవపూర్, ఏప్రిల్4(ప్రజాజ్యోతి): ప్రభుత్వ భూములను, భవనాలను, అన్యా క్రాంతం, కాకుండా కబ్జా కోరుల నుండి కాపాడాలని జగ్దెవపూర్ గ్రామ ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ అధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కృష్ణమోహన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొత్త వెంకట్ నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి, బింగి మల్లేశం,కన్వీనర్ సయ్యద్ మునిర్,సభ్యులు జహంగీర్, కలీమ్, కొత్త భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జీడి పల్లి చిన్న వెంకట్ రెడ్డి, బాల్ నర్సయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు కొత్త వెంకట్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ జగదేవ్ పూర్ లోని అంబారెడ్డి చెరువు రెడ్డమైన చెరువు ధర్మాయకుంట దేవతల చెరువు తదితర కుంటలు చెరువులు ఆక్రమణలకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకో వాలని కోరారు. ఈ క్రమంలో సంబంధిత చెరువు కుంటలు సర్వే చేయించి హద్దులతో పాటు ఆయా ప్రాంతాల్లో చెరువు కుంటల విస్తీర్ణం శిఖం తదితర వివరాలతో కూడిన బోర్డులను పెట్టాలని సూచించారు.

## సామూహిక సత్యనారాయణ వ్రతానికి సర్వం సిద్ధం



* స్వామి వాక్కే వేదం...సిద్దమైన జంటలు
* రంగులతో అందంగా అలంకరించిన శివాలయం
* దాతల వెల్లువ.....ఆధ్యాత్మికం వైపు యువత
* నేడే శ్రీ మాధవ నంద స్వామి నేతృత్వంలో 4 వ వార్షికోత్సవం

కొల్చారం ప్రజాజ్యోతి : శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి పర్యవేక్షణలో మరియు గ్రామ పురోహితుల ఆధ్వర్యంలో నేడు శుక్రవారం నాడు స్థానిక శివాలయంలో 4 వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న సామూహిక సత్యనారాయణ వ్రతాలు 108 కావున అట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంకల్పంతో ఆలయ పర్యవేక్షణ నిర్వహణ కమిటీ సర్వం సిద్ధం చేసింది . అలాగే దాతలు సైతం ఊహించని విధంగా అధిక సంఖ్యలో దాదాపు 70 మంది దాతలు స్పందించి ఆలయ వార్షికోత్సవానికి వారికి తోచిన విదంగా తోడ్పాటు అందిస్తున్నారు. స్పందించిన దాతలు అందరికీ ఆలయ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. గత పది రోజుల క్రితం నుండి అన్ని హంగులతో ఆ సత్యనారాయణ స్వామి వ్రతానికి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు చేపడుతున్నారు.మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని శివా లయంలో శుక్రవారం జరిగే సాము హిక సత్య నారాయణ స్వామి వ్రతాలను భక్తి ప్రవత్తులతో నిర్వహిద్దామని ఆలయ కమిటీ నిర్వహణ కోశాధికారులు జె సంఘమేశ్వర్,ముత్యం రఘు లు పేర్కొన్నారు . సత్యనా రాయణ స్వామి వ్రతం నిర్వహించుకునే భ క్తులు మంగళ హరాతి, కొబ్బరికాయ, విడి పూలు తెచ్చుకో వాలని, పూజా సామాగ్రి కమిటీ సమ కూరుస్తుందని అయన వివరించారు. ఆడవాళ్లు చీర, మగవాళ్లు ధోతి ధరించి వ్రతంలో పాల్గొనాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్

* జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు (రెవెన్యూ)



మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి : జిల్లాలోని రైతాంగానికి తెలియజేయునది ఏమనగా జిల్లాలోని వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు మెదక్ జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 410 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం అయినది. ఐకేపీ గ్రామ సంఘాల ద్వారా 108, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 279, డిసిఎంఎస్ ద్వారా 13 మరియు రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా 10 మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ద్వారా ప్రతీ రైతు పండించే వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయటానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇప్పటికే అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశాం, రెండు నుండి మూడు రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉంటాయి. రైతుల వరి ధాన్యాన్ని ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చి కనీస మద్దతు ధర పొందాలని జిల్లా యంత్రాంగం తరుపున విజ్ఞప్తి చేయటం అయినది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూర్పార పట్టే యంత్రాలు అన్ని సిద్ధంగా ఉంచటం అయినది దీనిని రైతులు సద్వినియోగం చేసుకోగలరు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంట్, అన్ని వసతులు ఏర్పాట్లు పూర్తి చేశాము. కావున రైతులు ఎట్టిపరిస్థితుల్లోనూ దళారులను, మధ్యవర్తులని నమ్మి మోసపోవద్దని తెలియజేస్తూ కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలియజేయటం అయినది. జిల్లాలో రైతుల మరియు కొనుగోలు కేంద్రాల వారి సమస్యల పరిష్కారం కోసం మెదక్ జిల్లా కలెక్టరేట్ నందు కంట్రోల్ రూం ఏర్పాటు చేయటం అయినది. కంట్రోల్ రూం నెంబర్: 9281103685 ఈ అవకాశాన్ని జిల్లా రైతులు మరియు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వినియోగించుకొని మీ సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందగలరని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు (రెవెన్యూ) తెలిపారు.

## ఖేడ్‌లో 13 తేదీన,మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

* రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం ప్రాణమంతా రక్తంలోనే ఉంది



నారాయణ్ ఖేడ్ ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ లో మహనీయులు మహత్మ జ్యోతిరావు పూలే, ప్రపంచ మేధావి భారతరత్న. డాక్టర్. బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ యొక్క జన్మదిన సందర్భంగా సామాజిక ఉద్యమ సేవ, బ్లడ్ డోనర్స్ కార్యకర్తల ఆద్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నరు కాబట్టి ఖేడ్ సామాజిక ఉద్యమకారులు కొటారి నర్సింలు, ఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహెద్ చిస్తీ, సామాజిక సేవ కార్యకర్త బ్లడ్ డోనర్ ఓం ప్రకాష్ అద్వర్యంలో నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని. సామాజిక ఉద్యమకారులు అనుముల తుకారం, జి.వినోద్ పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు, మహనీయుల అభిమానులు,మహనీయులవాదులు, మేధావులు, యువకులు, జాతీయవాదులు గ్రామాల్లోని యువకులు పెద్ద ఎత్తున వచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం ప్రాణమంతా రక్తంలోనే ఉంది రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ ప్రాణదాతలు కావాలని అన్నారు. మీరు ఇచ్చే రక్తం వేరొకరి జీవితం ఒక్కరి దానం మరొక్కరి ప్రాణం నిలబెడుతుందన్నారు. ప్రాణం విలువ తెలిసిన వారే రక్తదానం చేయగలరని ప్రాణాన్ని పోసేందుకు వైద్యుడే అవాలా రక్త దాతలుగా మిరు మారితే సరిపోతుంది రక్తం దానం చేదం నిలపెడదాం నిండు ప్రాణం. మీరు రక్తదానం చేయండి ఇదే బాబా సాహెబ్ అంబేడ్కర్,మరియు మహనీయులందరికీ మీరు ఇచ్చే నిజమైన ఘణనివాళి అని అన్నారు. ఆసక్తి ఉన్నవారు సంప్రదించాల్సిన కాంటాక్ట్ నెంబర్లు 9494 606674,6305 043 932,79898 94520 స్థలం:-ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నారాయణఖేడ్,సమయం :-ఉదయం9గంటలు ముఖ్యగమనిక:-రక్తదానం చేసే ప్రతీ ఒక్కరు తమ తమ ఇంటి వద్దనే భోజనం చేసి రాగలరని అన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



* పెద్దమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ఏప్రిల్4, (ప్రజాజ్యోతి): పట్టణం లోని హనుమాన్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ దేవాలయం లో జరిగిన ప్రతిష్ఠ కార్యక్రమం లో గురువారం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.. ఆలయ అర్చకులు, నిర్వాహకులు హరీష్ రావు ని సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం లోనే ఆలయ నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించి, రూ.32లక్షలు దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. ఆలయం అద్భుతంగా నిర్మించారు అని. అమ్మ దయ దీవెన తో అందరం సుఖసంతోషాలతో ఉండాలని, సుభిక్షంగా ఉండాలని అమ్మవారి ని వేడుకున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని వధూ వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



జహీరాబాద్, మార్చ్ 04( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ కేంద్ర పట్టణంలో శ్రీ మాణిక్ ప్రభు హైస్కూల్ కరస్పాండేంట్ మరెల్లి వెంకటయ్య కుమారుడు మారెల్లి మధుసుధన్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు. ఈ కార్యక్రమంలో ఝారసంగం మండల అధ్యక్షులు వెంకటేశం, నాయకులు నామరవి కిరణ్, బరూర్ దత్తాత్రి ముదిరాజ్, ఎండీ ముర్తుజ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కమిటీ నియామకం

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా సిద్దిపేట జిల్లా కమిటీని గురువారం నియమించినట్లు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్ పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పాంపడిగే వేణు,బత్తిని కనకయ్య గౌడ్,నిమ్మల శ్రీనివాస్,పెండ్యాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులుగా గర్నెపల్లి కృష్ణమూర్తి,సుంకోజు ప్రవీణ్,బాదన్నగారి యాదన్ రావు కార్యదర్శులుగా బండికాడి బిక్షపతి,నీరటి మహేందర్, భోగి శ్రీనివాస్, శాంకరి సంతోష్,బొల్లు సందీప్,కమ్మరి స్వామి అధికార ప్రతినిధులుగా కంపి శంకర్,అన్నబోయిన యాదగిరి కార్యవర్గ సభ్యులుగా రంగసమైన కుమార్,ఎగ్గోజు శ్యాం నియామకం అయినట్టుగురువారం అధ్యక్షుడు పేర్కొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎంపీడీవో జనార్ధన్



చిన్నకోడూర్ ,ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి): పెద్దకోడూర్ గంగాపూర్, రామంచ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీడీవో జనార్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి ఏ .గ్రేడ్ మద్దతు ధర 2203/- రూపాయలు, బీ గ్రేడ్ 2183/- రూపాయలు ప్రకటించిందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకువచ్చే ముందు తేమశాతం 17 మించకుండా ఉండేలా చూడాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల వ్యాప్తంగా 13 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులందరు ముందుగా ఆధార్ కార్డు పట్టాదారు పాస్ బుక్. బ్యాంక్ అకౌంట్. జిరాక్స్ లను ధాన్యం కేంద్రాల వద్ద ఇవ్వాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమం లో ఏపిఎం మహిపాల్ సిసిలు. శ్రీనివాస్ రెడ్డి , కొమురయ్య పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

రాయపోల్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి): రైతులు దళారులను ఆశ్రయించకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని ఎల్కల్ వడ్డేపల్లి రామారం గొల్లపల్లి కొత్తపల్లి తిమ్మక్క పల్లి , గ్రామాల్లో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏపీఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర 2 203 ఏ, సాధారణకు 2180 గ్రేడ్ వర్తిస్తుందని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గ్రామపంచాయతీ కార్యదర్శులు సీసీలు నాగరాజు, ప్రవీణ్, రవీందర్, గ్రామాల రైతులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మండల పార్టీ ప్రెసిడెంట్

యాలాల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి:
యాలాల మండల పరిధిలోని జంటుపల్లి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ రామారావు జోష్ అన్నారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందరెడ్డి వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మృతిని పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు



మాట్లాడుతూ....రామారావు జోష్ లేని లోటు ఎవరు తీర్చలేరన్నారు. టిఆర్ఎస్ మంచి నాయకుని కోల్పోందన్నారు. గతంలో వైస్ ఎంపీపీగా ఉన్న సమయంలో యాలాల మండల అభివృద్ధికి వారు చేసిన కృషి మరువలేదన్నారు. మంచి వ్యక్తిత్వం ఉన్న గొప్ప నాయకుల్ని ఈరోజు కోల్పోవడం ఎంతో బాధాకరంగా ఉందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని కోరుకుంటున్నానన్నారు. ఇట్టి కార్యక్రమం లో పిఎసిఎస్ వైస్ చేర్మెన్ వడ్డే రాములు, మాజీ జెడ్పిటిసి సిద్ధాల శ్రీనివాస్, చెన్నారం అరవింద్ కుమార్ రెడ్డి, చెంద్రశేఖర్ రెడ్డి రఘురెడ్డి, చరణ్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6న కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి

కోడంగల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి న్యూస్ :
ఈనెల ఆరవ తేదీన శనివారం తుక్కుగూడలో తెలంగాణ జన జాతర సభ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్,ఎంపీపీ ముదప్ప దేశ్ముఖ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు లు



పిలుపునిచ్చారు, గురువారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 6న తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కొడంగల్ నుండి పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి మండలం నుండి 5000 మందికి తగ్గకుండా తరలి రావాలన్నారు , తుక్కుగూడ బహిరంగ సభ నుండే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెడుతుందన్నారు, ఈ సభలోనే ఐదు గ్యారంటీల ఎన్నికల మేనిఫెస్టోను సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,మల్లికార్జున్ ఖరిగే లు ప్రారంభిస్తారన్నారు, తుక్కుగూడ బహిరంగ సభకు కోడంగల్ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా టీపీసీసీ ప్రతినిధి ఎండి. యూసుఫ్, గోడల రాంరెడ్డి, చిట్లపల్లి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏనుగుల భాస్కర్, కౌన్సిలర్ శంకర్ నాయక్, రాము, హస్నాబాద్ మల్లేష్, తార్య నాయక్, ఆసిఫ్ ఖాన్, సాయి రెడ్డి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షునిగా గంటి సర్వేష్ నియామకం

కొడంగల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి న్యూస్ ::
వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షునిగా గంటి సర్వేశ్ ను నియమించడం తో పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ నూతన మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడిగా నియమించినందుకు భారతీయ జనతా పార్టీజిల్లా అధ్యక్షుడికి మరియు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షునిగా నియమించడంతో మరింత బాధ్యత పెరిగిందని జిల్లా రాష్ట్ర నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం మరింతగా శ్రమిస్తామని పార్టీని ప్రజలలో విస్తృతంగా తీసుకువెళ్లి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి ని గెలిపించుకుంటామని భారతీయ జనతా పార్టీకి 400 నరేంద్ర మోడీ సారథ్యంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ హైట్రిక్ కొట్టడం ఖాయం అని తెలియజేశారు.



### గ్రామాలలో మంచినీటి సమస్య రాకుండా చూడాలి

ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్

బషీరాబాద్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం రోజు సాధారణ సర్వసభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ అధ్యక్షతన వివిధ శాఖల సంబంధించిన అధికారులు పలు అంశాల మీద మాట్లాడడం జరిగింది ఈ సందర్భంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా, మురుగు కాలువలను శుభ్రపరచడం, ప్రత్యేకంగా గ్రామ కార్యదర్శి చూసుకోవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. కరెంటు కోతలు లేకుండా చూడాలని అన్నారు.తీవ్రమైన ఎండలు ఉన్నాయి కాబట్టి ఉపాధి పనులు చేసేవారు చాలా జాగ్రత్తగా పనులు చేసుకోవాలని వారి దగ్గర ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో రమేష్, ఉప తాసిల్దార్ వెంకటేశం, పంచాయతీరాజ్ ఏఈ వంశీ,విజయ్ కుమారి, షేర్ ఖాన్, వివిధ శాఖ అధికారులు, గ్రామ కార్యదర్శిలు, వివిధ గ్రామ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.




# 8న తుక్కుగుడలో కాంగ్రెస్ జన జాతర సభ...

- సభలో జాతీయ కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో విడుదల
- వరుస రాజీనామాలతో దిక్కుతోచని స్థితిలో బిఆర్ఎస్
- ప్రజల హక్కులను హరిస్తున్న బిజెపి
- డిసిసి అద్యక్షుడు ఎమ్మెల్యే, డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

పరిగి, ఏప్రిల్ 04 : (ప్రజా జ్యోతి)
పరిగి పట్టణం లో గురువారం డిసిసి అద్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి వారి నివాసంలో మీడియా ఏర్పాటు చేసారు. ఈ పత్రిక సమావేశంలో రాష్ట్ర ఎస్సి సెల్ కార్పొరేషన్ ఛైర్మెన్ నాగరిక ప్రీతం తో కలిసి లో మాట్లాడుతూ తెలంగాణ టిపిసిసి అద్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 08 వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఏఐసిసి అద్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, అగ్ర నేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిలుగా తుక్కుగుడ ప్రాంగణంలో గతః అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధి ప్రాంగణం లో జన జాతర సభ పేరిట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాద యాత్ర చేసి అనంతరం భారత న్యాయ యాత్ర చేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో ను ప్రవేశ పెట్టాలని సంకల్పంతో తుక్కుగుడా లో జన జాతర సభ పేరిట జాతీయ కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో ను విడుదల చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సభ 10 లక్షల మంది తో



భారీ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులను ప్రకటించిన తర్వాత కూడా బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామాలు చేస్తున్నారని తెలిపారు. నీళ్ళు నిధులు నియామకాల కల్పనలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం అయిందని, అధికారం కోల్పోయిన తర్వాత పార్టీ దిక్కు లేని స్థితి లో వున్నదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పు చేసి ప్రజలను ముంచారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రాజకీయ నాయకులు, సినిమా వాళ్ళ ఫోన్ ట్యాపింగ్ చేసి ప్రజల హక్కులను హరించారని, చేసిన పనులకు కాంట్రాక్టర్ లకు డబ్బులు ఇవ్వక ఉద్యోగులకు జీతాలు సమ కాలంలో ఇవ్వక పాలనను అస్తవ్యస్తం చేశారని అన్నారు. రాబోయే కాలంలో అభివృద్ధి దిశలో పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన 6 హామీల పేరిట అమలు చేస్తున్నామని, ఇప్పటికే 200 యూనిట్లు ఉచితంగా, 500 కే సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, లాంటి అన్ని హామీలు అమలు చేశామని తెలిపారు. 94 శాతం రైతు భరోసా ద్వారా రైతులకు జమ చేశామని, నేవీ రాడార్, రైల్వే లైన్ మంజూరు చేయించి సుమారు 5000 కోట్లు మంజూరు అయ్యాయని, రాబోయే రోజుల్లో మరిన్ని పరిశ్రమలు తెచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. బిజెపి ప్రభుత్వం మళ్ళీ వస్తే రాజ్యాంగం మార్చేస్తారు అని అన్నారు. అదేవిధంగా ప్రజల హక్కులను హరిస్తున్నరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. రంజీత్ రెడ్డి కి అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.రాష్ట్ర ఎస్సి సెల్ కార్పొరేషన్ ఛైర్మెన్ నాగరిక ప్రీతం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి ఉద్యోమం ఐన రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది జనాలు తరలి విజయ వంతం చేశారని తెలిపారు. తుక్కుగూడ జన జాతర సభ లో కాంగ్రెస్ పార్టీ 5 గ్యారెంటీ లు ప్రకటించ బోతున్నరని తెలిపారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని నన్ను పార్టీలో గుర్తించి ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించారని తెలిపారు. సభకు రామ్మోహన రెడ్డి ఆధ్వర్యంలో వేలాది గా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశం అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

అధికారులకు సూచన చేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

పటాన్ చెరు/ప్రజాజ్యోతి
వేసవిలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి తదితకుండా చర్యల తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం జిల్లాలోని పటాన్ చెరు మండలం పాటి గ్రామపంచాయతీ కార్యాలయం, ముత్తంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని , గ్రామంలో మిషన్ భగీరథ కనెక్షన్ లు , త్రాగునీటి సమస్యల ను అధికారులను అడిగి తెలుసుకున్నారు . త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, త్రాగునీటి సమస్యలు వస్తే ఈ నెంబర కు ఫోన్ చేయాలని 08455 276155 ఫోన్ నెంబర్ ను డ్రింకింగ్ వాటర్ కంట్రోల్ రూమ్ నెంబర్ అందరికి తెలిసేలా ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణతో త్రాగునీటి సమస్యను అధిగమించాలని సూచించారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్ల చేసేందుకు సన్నద్ధం కావాలని అన్నారు,గ్రామం లో వడదెబ్బపై విస్తృత ప్రచారం చేయాలి , ఎవరైనా వడదెబ్బకి గురైతే వెంటనే వారిని అత్యవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి.
పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని , గ్రామాలలో %ాా=ాా% ప్యాకెట్లు పంపిణీ చేయాలనీ అన్నారు . 05-లోపు పిల్లలు , 60 సంవత్స పెద్దలు , వృద్దులు , ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అన్నారు. ఉపాధి హామీ కూలీలు 12 గంటలలోపు పనులు పూర్తీ చేసుకోవాలి వాటర్ ఎక్కువగా తీసుకోవాలి , %ాా=ాా% పాకెట్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అక్కడ నుండి ముత్తంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు . ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. వేసవి వడదెబ్బకు సంబంధించిన మందుల కొరత లేకుండా చూడాలని అధికారుల ను ఆదేశించారు . వేసవి లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నంతన వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఆశ కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు



సూచించారు,ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా అధికారి శ్రీనివాస్ , %ాజుా% శ్రీనివాస్ , ఎంపిడిఓ యాదగిరి గౌడ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర గామిగా నిలబెట్టిన ఘనత కేసీఆర్ దే...

మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యం...
కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) :
మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు సూచించారు.



గురువారం నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి ని పరిచయం చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ ఎంపీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నోవేల కోట్ల రూపాయలతో బిఆర్ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర గామి రాష్ట్రంగా నిలబెట్టారని గుర్తు చేశారు. శాంతిభద్రతలు విషయంలో అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ కంట్రోల్ రూమ్, ఎక్కడికి అక్కడ ఫ్లైఓవర్లు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ తో పాటు సిసి రోడ్లు, పార్కులు ఇంకా ఎంతో అభివృద్ధి చేశారని, అంతేకాకుండా మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని, ఇందుకు నిదర్శనమే ఫతేనగర్ లో నిర్మించిన ఎస్టిపి ప్లాంటును చూస్తే అభివృద్ధికి ఆ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంత కృషి చేశారో అర్థం అవుతుందని అన్నారు. చేసిన అభివృద్ధికి మనం ఓట్లు వేసి బీ ఆర్ ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజారిటీ ఇద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డిని రెండు లక్షల మెజారిటీతో గెలిపించుకోవాలి

బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) :
మే 13 న జరిగే పార్లమెంట్ ఎలక్షన్లో బిజెపి అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని రెండు లక్షల మెజార్టీతో గెలిపించుకోవాలని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తీర్చే నాయకుడు కిషన్ రెడ్డి అని అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రాణాల సైతం లెక్కచేయకుండా ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని తల్లి బిడ్డ క్షేమాన్ని కోరుకుని 'హెల్తీ బేబీ షో' అనే కార్యక్రమం నిర్వహించి వారికి పౌష్టికాహారం అందించిన నాయకుడు కిషన్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ పరిధిలోని యువతీ యువకుల్లో క్రీడోత్సవాలు నిర్వహించి పదివేల మంది క్రీడాకారులను వెలుగులోకి తెచ్చిన నాయకుడు కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సికింద్రాబాద్ పార్లమెంట్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను ఎప్పటికప్పుడు తెప్పించి అభివృద్ధిపరిచి మరోసారి పార్లమెంట్ ఎలక్షన్ లో సికింద్రాబాద్ అభ్యర్థిగా పోటీలో నిలబడుతున్నారన్నారు. కాబట్టి ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి కిషన్ రెడ్డిని గెలిపించాల్సిందిగా కోరారు. హైదరాబాద్ నగరంలో పోలింగ్ శాతం చాలా తక్కువగా జరుగుతుందని, ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. భారత దేశాన్ని ప్రపంచంలోనే అగ్ర దేశంగా చేయడానికి నిరంతరం పనిచేస్తున్న నరేంద్ర మోడీ పక్షాన నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎలక్షన్లు దేశం కోసం జరిగే ఎలక్షన్లు ఎవరికి ఓటు వేస్తే దేశం భద్రంగా ఉంటదో మన భారతదేశ గౌరవం పెరుగుతుందో మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందో ఆలోచించి ఓటు వేయాలని కోరారు.



## మృతుని కుటుంబానికి 15 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి..!

ఎఐటియుసి మండల అధ్యక్షుడు గడ్డం జంగయ్య

నందిగామ, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):
హెచ్ బి ఎల్ పరిశ్రమలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 15లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఎఐటియుసి మండల అధ్యక్షులు గడ్డం జంగయ్య డిమాండ్ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%ాా%. హెచ్ బి ఎల్ పరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు ఇటీవలే మృతి చెందాడు. కార్మికుడి కుటుంబానికి పరిశ్రమ యాజమాన్యం 15లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించకపోతే ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.



## రేవంత్ రెడ్డి మాదిగ సమాజానికి ద్రోహం..!

పార్లమెంటులో మాదిగలకు సంస్థానం కల్పించాలి
షాద్నగర్ ఎంఆర్పీఎస్ ఇంచార్జ్ పెంటనోళ్ల రవి కుమార్ మాదిగ

నందిగామ, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):
పార్లమెంటులో మాదిగలకు సంస్థానం కల్పించాలి షాద్ నగర్ నియోజకవర్గ ఎంఆర్పీఎస్ ఇంచార్జ్ పెంటనోళ్ల రవి కుమార్ మాదిగ



డిమాండ్ చేసారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు కేటాయించిన మూడు సీట్లు అత్యధిక జనాభా కలిగిన మాదిగ సమాజానికి ద్రోహం చేశాడు అన్నారు. మాదిగలను అవమాన పరుస్తున్న కాంగ్రెస్ పార్టీ పై సీఎం రేవంత్ రెడ్డి మొండి వైఖరిని వెత్తిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కుమార్ యాదవ్ నియామకం..

కూకట్ పల్లి, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) :
బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన కుమార్ యాదవ్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గం నియమించింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా నియమింపబడిన కుమార్ యాదవ్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ కూడా కుమార్ యాదవ్ కు అభినందనలు తెలిపి పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలుపారని కుమార్ యాదవ్ అన్నారు. అలాగే రాష్ట్ర కమిటీలో అవకాశం దొరికినందుకు సంతోషమని ఇచ్చిన బాధ్యతను గొప్ప అవకాశం గా భావించి పార్టీ పటిష్టత కోసం రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. అలాగే అందరి సహకారంతో ముందుకు సాగడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు.



# "ఆపరేషన్ గరుడ" ప్రారంభం

– డ్రోన్‌లతో పట్టణంలో పెట్రోలింగ్





**పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 3:** పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రోజున రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., "ఆపరేషన్ గరుడ" పేరుతో డ్రోన్ పెట్రోలింగ్ ప్రారంభించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ... అసాంఘీక శక్తుల నిర్మూలనకు, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, లా అండ్ ఆర్డర్ దృష్ట్యా పెద్దపల్లిలో ప్రయోగాత్మకంగా ఆపరేషన్ గరుడ మొదలు పెట్టమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలియజేశారు. సిపి రామగుండంలో చార్జ్ తీసుకున్న తర్వాత మొదటిసారి పెద్దపల్లి పోలీస్ స్టేషన్ సందర్శనకు వచ్చినప్పుడు సిబ్బంది వివిధ డ్యూటీ లో ఉండి కొన్ని సందర్భలలో ప్రత్యేక నిఘా ఉంచడం ఇబ్బంది ఉంటుంది కనుక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోలిసింగ్ కి సహాయం పొందేవిధంగా డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే చేయాలనే ఉద్దేశ్యం తో "ఆపరేషన్ గరుడ" కార్యక్రమం అనుకోవడం జరిగింది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక పట్టణం ను పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయడం తక్కువ సమయం లో డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుంది. ఎవరైనా గొడవలకు పాల్పడిన, చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన వీడియోలు, ఫోటోల ఆధారాలతో వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంతోపాటు శివారు ప్రాంతాల్లో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ఉండెదుకు ఆపరేషన్ గరుడ పేరిట డ్రోన్‌లతో పెట్రోలింగ్ నిర్వహించి ప్రత్యేక నిఘా ఉంటుందని భవిష్యత్తు లో కమిషనరేట్ వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ లో భాగంగా పోలీస్ వారికీ తమ వంతు సహాయం గా లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ చెగొండ వెంకటేష్ గారు ఆపరేషన్ గరుడ కోసం ఉపయోగించే డ్రోన్ కోసం ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు రావడం జరిగింది. వారిని సీపీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసిపి కృష్ణ, సీఐ కృష్ణ,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, మల్లేష్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రవేట్ కార్పొరేట్ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలి: డీఈవోకి వినతి



**ప్రజా జ్యోతి కరీంనగర్ బ్యూరో :** ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రవేటు,కార్పొరేట్ కళాశాలల పైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి బామండ్ల నందు డీఈవో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ నగర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రవేటు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ర్యాంకులే లక్ష్యంగా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఇంటర్మీడియట్ అధికారులు స్పందించకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం వేసవి దృష్టా సెలవులను ప్రకటించినప్పటికీ కళాశాల యాజమాన్యం మాత్రం లాభార్జనే -ధ్యేయంగా విద్యార్థులను ఒత్తిడి గురిచేస్తూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరులకు క్లాసులు నిర్వహిస్తున్నారు. ర్యాంకులే లక్ష్యంగా నాడుస్తున్న కార్పొరేట్ (నారాయణ, శ్రీచైతన్య వంటి కళాశాలలపైన చర్చలు తీసుకోవాలి. వాటి గుర్తింపును రద్దు చేయాలి. రాబోయ సంవత్సరానికి గాను ముందస్తు అడ్మిషన్లు పేరిట వేలు,లక్షలు ఫీజులు వసులు చేస్తూ ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయన్నారు. ఈ సమస్యల పట్ల స్పందించి తగిన చర్చలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ నాగరాజు ,నగర ఉపాధ్యక్షులు సాయి కృష్ణ ,నగర సంయుక్త కార్యదర్శి వంశీ ,అభిరామ్ నాగరాజు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట వర్తక సంఘ భవన అభివృద్ధి పనులకు శ్రీకారం

- త్వరలో ఏసీ కళ్యాణ మండపం అందుబాటులోకి
- భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అయిత మహేష్



**జమ్మికుంట, ఏప్రిల్5( ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణ వర్తక సంఘం నూతన కళ్యాణమండపం నిర్మాణం కొరకు గురువారం నిర్మాణ కమిటీ అధ్యక్షులు అయితా మహేష్ సీనియర్ సభ్యులు పాపయ్య ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన వర్తక సంఘం కళ్యాణ మండపం గత కొన్ని నెలలుగా మూతపడి ఉండగా సభ్యులందరూ నిర్ణయించుకుని నూతన ఏసీ కళ్యాణ మండపం నిర్మాణం కొరకు పాత భవనాన్ని మార్పులు చేర్పులు చేస్తూ కొత్త ఏసి కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామని దీనికి ప్రతి ఒక్క సభ్యులు సహకరించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వర్తక సంఘ భవనానికి కొత్త రూపం తీసుకురాబోతున్నామని ఇది పట్టణ వైశ్యుల కోరిక అని త్వరలోనే అందరికీ అందుబాటులోకి ఆధునిక హంగులతో నిర్మాణాన్ని చేపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయిత మహేష్, సీనియర్ సభ్యులు కొండ్లె పాపయ్య, అయిత ఓంకారం,రావికంటి నీలకంఠం,ప్రధాన కార్యదర్శి రావికంటి రాజు కుమార్, రావికంటి రవీందర్, కోశాధికారి గంగిశెట్టి శివశంకర్, సీనియర్ సభ్యులు దేవా లక్ష్మీనారాయణ, అనంతుల రమేష్, గౌరిశెట్టి యుగేందర్, గౌరిశెట్టి రమేష్, మంచాల లింగమూర్తి, రావికంటి రవీందర్, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కొండ్లె నగేష్,గంగిశెట్టి హరి శంకర్, అయిత రమేష్, యాంసాని సంపత్ కుమార్, చందా శ్రీనివాస్,కాసం శ్రావణ్ కుమార్, సంఘ సభ్యులు ఐతు గంగాధర్, సూధం శివ, సంకీస గోపి, సూధం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## 'విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసేందుకే క్విజ్ పోటీలు'



**కథలాపూర్, ఏప్రిల్ 4(ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు తోడ్పడుతాయనీ కథలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అర్జున్, ఎం.ఈ.ఓ ఆనందరావు పేర్కొన్నారు. గురువారం భూషణ్రావుపేట ఎంపీపీఎస్ పాఠశాలలో కథలాపూర్ కాంప్లెక్స్ లెవల్ క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి ఉట్పెల్లి ఎంపీపీఎస్ పాఠశాల, ద్వితీయ బహుమతి పోసానిపేట ఎంపియుపిఎస్ పాఠశాల, తృతీయ బహుమతి దుంపేట ఎంపియుపిఎస్ పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు కథలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అర్జున్, మండల విద్యాధికారి ఆనంద్ రావు, ఏ.ఎం.ఓ రాజేష్, నోడల్ అధికారి శ్రీనివాస్ బహుమతులు ప్రధానం చేసి ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలను ఏయే స్థాయిలో ఉన్నాయో అంచనా వేసేందుకు క్విజ్ పోటీలు ఉపయోగపడు తాయన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు గెలుపొందిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని జవిడి సంతోష్ రెడ్డి, ముష్కు శ్రీనివాస్ రెడ్డి అందించారు. కార్యక్రమములో జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాజయ్య, రవి, కిషన్ రావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విష్ణు, శ్రీనివాస్ రెడ్డి, పరమేశ్వర్, కృష్ణారావు, రవి, రాజశేఖర్, సాయిదివ్య, నాగరాణి, అరుణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు అసెస్మెంట్ కార్డులు అందజేత



**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో గురువారం ఆన్యువల్ డే గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలలో శారీరక మానసిక మేదో వికాసం బడికి సంసిద్ధత సామాజిక భాషాభివృద్ధిపై పిల్లలు చేసినటువంటి కృత్యాల ఆధారంగా వాళ్లకు స్టార్లు కేటాయించి అసెస్మెంట్ కార్డులను ఐసీడీఎస్ సూపర్ వైజర్ ప్రతిభ అందజేశారు. అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాలకు 3 నుండి 6 సంవత్సరాల పిల్లలందరూ హాజరయ్యేలా చూడాలని, ప్రైవేట్ స్కూల్ కన్నా నాణ్యమైన విద్యను అంగన్వాడి కేంద్రాలలో అందించడం జరుగుతుందని, ఆట పాటలతో కూడిన విద్యతో పాటు పిల్లలకు ఆట పాట సంభాషణ సృజనాత్మకత శాస్త్రీయ పరిజ్ఞానం మంచి అలవాట్లతో పాటు అన్ని రకాల విద్యను అందించి పిల్లల యొక్క అభివృద్ధిలను గుర్తించడం జరుగుతుందని సూపర్ వైజర్ ప్రతిభ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఇందిరా, ప్రమీల, రాజ కళ, రమాదేవి, మంజుల, రాధ, భాగ్యలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడి స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## పేదలకు ఆసరాగా హిరా ఫౌండేషన్ కరీంనగర్ సేవలు

– పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు బియ్యం, వంట సామగ్రి పంపిణీ
– గ్రామాల్లో మసీదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన
– పేద విద్యార్థులకు విద్యాభ్యాసం, ఉచిత వసతి
– చైర్మన్ షేక్ అబూబకర్ ఖాలీద్ తోపాటు పలువురు దాతల ఆర్థిక మద్దతు
– హిరా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ వెల్లడి




**కరీంనగర్, ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి:-** పేదలకు ఆర్థిక చేయూతనం దిస్తూ, వారి ముఖాల్లో కొత్త వెలుగులు తీసుకొస్తోంది హిరా ఫౌండేషన్ కరీంనగర్.. ముస్లింలు అత్యంత పర్వదినంగా భావించే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆ నెలంతా పండగలా భావిస్తారు. కానీ తామున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కరోజు పండుగ జరుపుకోవడమే కష్టంగా భావించే పేద వర్గాలకు రంజాన్ మాసానికి సరిపడా నిత్యావసర వస్తువులను అందించి వారి ముఖాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. ఈ సంస్థ... ముఖ్యంగా గ్రామీణ ప్రాం తాల్లోని పేద కుటుంబాలకు ఆసరగా నిలుస్తూ గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు, ఇప్పటికే ఉన్న మసీదుల్లో మంచినీరు తదితర మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటునందిస్తోంది. సంస్థ స్థాపించిన 18 సంవత్సరాలుగా హిరా ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు, ఫౌండేషన్ చైర్మన్ షేఖ్ అబూ బకర్ ఖాలీద్ తో పాటు పలువురు దాతలు ఆర్థిక సాయం అందిస్తూ తోడ్పాటు నందిస్తున్నట్లు ట్రస్టీ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ తెలిపారు.

**రంజాన్ మాసంలో**

నిరు పేదలు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసంలో పేద కుటుంబాల వారికి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరకులు అందిస్తున్నారు. 2005లో సంస్థ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు గత 18 సంవత్సరాల్లో ఏటా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 2 వేల కుటుంబాలకు చేయూ తనందిస్తున్నారు.

**మస్జిద్లలో మౌలిక వసతుల కల్పన**

ప్రతి రంజాన్ మాసం పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాల్లోని మసీదుల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నారు. మసీదులే లేని గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు సైతం చేపడుతున్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో పనిచేసే ఇమామ్లకు వేతనాలందిస్తున్నారు.

**వింతంతు, దివ్యాంగులకు పింఛన్లు**

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద వర్గాలకు చెందిన వితంతువులు, దివ్యాంగులతో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలను గుర్తించి నెల, నెలా కొంత మొత్తాన్ని వారికి పింఛన్లుగా అందించి వారికి ఆర్థిక చేయూత నందిస్తూ అండగా నిలుస్తున్నారు.

**ఉచిత విద్య, వసతి:**

గ్రామీణ ప్రాంతా ల్లో నివసించే పేద కుటుంబాలకు చెందిన బాలబాలికలతో పాటు, పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద కుటుం బాలకు చెందిన విద్యార్థులకు ఉచిత విద్య నందిస్తు న్నారు. ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి యువతకు ఉచిత కుట్టు శిక్షణ ఇప్పిస్తున్నారు. బాలబాలికలకు విద్యతో పాటు అవసరమైన వారికి ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తున్నారు.

**జకాత్ ద్వారా ఆర్థిక వెసులుబాటు :**

రంజాన్ సందర్భంగా సంపన్న కుటుంబాల వారు జకాత్ పాటిస్తారు. జకాత్ అంటే తాము సంపాదించిన దాంట్లో రెం డున్నర శాతం పేద వర్గాలకు ఖర్చు చేయాలి. ఇలా జకాత్ ద్వారా ఏటా సంస్థకు కొంత నిధులు వస్తాయని, హిరా సంస్థ చైర్మన్ సహా పలువురు దాతలు సంస్థ నిర్వహణకు ఇతోధికంగా ఆర్థిక సాయం అందిస్తున్నారని మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ తెలిపారు.

**ఉచితంగా అన్నదాన కార్యక్రమం..**

అంతేకాకుండా ప్రతీ సోమ, గురువారాల్లో నగరంలోని మాతాశిశుసంక్షేమ ప్రసూతి ఆస్పత్రిలో గర్భిణుల కోసం సహాయంగా వచ్చే సుమారు 300 మంది కుటుంబసభ్యులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుస్తారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



**ఇల్లంతకుంట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)** మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో గురువారం రోజున ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ పార్లమెంటరీ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టుపక్కల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం పట్లా శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నారు. మారుమూల గ్రామాల్లో ప్రజలకు ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారికి చికిత్స అందించాలని ఉద్దేశంతో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు ఈసిజి, సీఆర్ బీఎస్, టూడిఈకో పరీక్షలు ఉచితంగా చేసి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. మీ ఆరోగ్య శిబిరంలో 633 మంది పాల్గొన్నారు. ఇందులో 192 మందికి పలురకాల వైద్య పరీక్షలు ఆరోగ్య రథం ద్వారా అందించడం జరిగింది. 53 మందిని తదుపరి వైద్య పరీక్షల కొరకు ప్రతి మా ఆస్పత్రికి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బోయినపల్లి మాధవి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అన్యువల్ డే వేడుకలు



**జగిత్యాల రూరల్, ఏప్రిల్ 4 ( ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని తారకరామ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో బుధవారం ప్రీ స్కూల్ ఇస్సిసిఈ అన్యువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరిని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ కార్యక్రమాలకు హాజరు అయ్యేలా చూడాలని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్ల కంటే మంచి విద్యను అందించేందుకు అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లలకు సిల్వర్స్ బుక్, డిపార్ట్మెంట్ సిబ్బందిని అందించడం జరిగిందని అన్నారు. మూడు సంవత్సరాల పిల్లలకు ఎల్కేజీ బుక్స్, నాలుగు సంవత్సరాలు నిండిన పిల్లలకు యూకేజీ బుక్స్ అంగన్వాడి కేంద్రాల్లో ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మూడు నుండి నాలుగు సంవత్సరాల పిల్లలకు ప్రతి సంవత్సరం జూలై, డిసెంబర్, ఏప్రిల్ నెలలలో శారీరక వికాసం, భాష నేర్చుకునే విధానంపై పిల్లల తల్లులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వనిత, రజిత, వసంత, ప్రీ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా పెద్దెల్లి ప్రకాష్ నియామకం



**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి) :**రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ గా టిపిసిసి సెక్రటరీ గా పెద్దల్లి ప్రకాష్ ను, నియమించినట్లు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు , కాగా తన నియామకానికి కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డికి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లకు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు లకు ప్రకాష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ మేరకు బ్లాక్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఐదు శాతం రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్




**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 4 ( ప్రజాజ్యోతి) :** ఇంటి పన్ను చెల్లింపుదారులకు ఇంటి పన్నుపై ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు ఐదు శాతం రాయితీని ఇస్తున్న సందర్భంగా పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెలాఖరు వరకు ఇస్తున్న 5% రీబెట్ ను మున్సిపల్ అధికారులకు పట్టణ ప్రజలు చెల్లించిసద్వినియోగంచేసుకోవాలని కోరారు.ప్రతి సంవత్సరము లాగా ఈ సంవత్సరం 2024 -2025 సంవత్సరం ఈ నెలలో 30 తారీఖు వరకు ఇంటి పన్ను చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 5% రిబేట్ టరాయితీఊ నిసద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ నెల ఆఖరి వరకు ఇంటి పన్ను చెల్లించి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బర్ధీపూర్ ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన మోహన్ యోగీ

**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 04 ( ప్రజా జ్యోతి) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం బర్ధీపూర్ గ్రామంలో బుధవారం రాత్రి బర్దిపూర్ ముస్లిం లకు భోలేనాథ్ కర్బల సేవ సమితి



అధ్యక్షుడు మోహన్ యోగి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ను ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఒకటేనని కులమతబేధాలు లేని సమాజం నిర్మించడమే నా లక్ష్యం అన్నారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని అందరూ నా అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు కనూక వారికోసం ఎలవేళల తోడు ఉంటానన్నారు.మంచిలో ముందుండి అన్నిట్లో నా వంతు సహకారంగా ఉంటానన్నారు. అనంతరం విందులో పాల్గోవడం జరిగింది. విందులో ముస్లిం సోదరులు గ్రామ నవ యువకులు, గ్రామ మాజీ సర్పంచ్ సంగం సాగర్, ముత్యాల మల్లేష్, భీంకర్, గంగాధర్, రమణారెడ్డి, తిపిరి అశోక్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పాస్ యంత్రాల ద్వారా ఎరువులు విక్రయించాలి



**కొడిమ్యాల,ఏప్రిల్ 04,(ప్రజాజ్యోతి):** వ్యవసాయ ఇన్ పుట్ డీలర్లు ఈ-మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించి స్టాక్ నిల్వలో పారదర్శకత పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి వాణి డీలర్లను ఆదేశించారు.గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలోన రైతువేదిక భవన్ లో ఫర్టిలైజర్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ డీలర్లు ఈ పాస్ యంత్రాల ద్వారానే ఎరువులు అమ్మాలన్నారు.విత్తన,ఎరువుల మందుల స్టాక్ రిజిస్ట్రర్లు వాటికి సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా మెయింటైన్ చేస్తూ,నిబంధనలకు అనుగుణంగా అమ్మకాలు జరపాలని సూచించారు.అనంతరం రామకిష్టాపూర్ గ్రామంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి,ఏఈఓ మంజుల,రైతులు పాల్గొన్నారు.

## వెంకట రామమ్మకు నివాళులర్పించిన ప్రముఖులు

కారేపల్లి, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుడిపూడి నర్సయ్య మాతృమూర్తి వెంకటరామమ్మ(90) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆమె దశదిన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ



ఎంపీపీ బానోతు దేవదానాయక్, తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, కారేపల్లి సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు ముత్యాల సత్యనారాయణ, బానోతు రామ్మూర్తి, అజ్మీర వీరన్న, మండే పూడి వెంకటయ్య, మండేపూడి నాగయ్య, కొల్లి కోటేశ్వరరావులు వెంకటరామమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గేట్ కారేపల్లి మాజీ ఉపసర్పంచ్ వల్లభనేని చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు సాయిని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, ఎన్ఆర్ఐ గుడిపూడి తిరుమలరావు, దుగ్గినేని రామారావు, సాయిని తిరుపతిరావు, యువజన నాయకులు బాణోత్ కోటి, గుగులోత్ హారు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సందర్శించిన డిఆర్డిఓ ఏపీ డి శ్రీదేవి

కారేపల్లి, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పనులను గురువారం ఏపీ డి శ్రీదేవి సందర్శించి పలు సూచనలు సలహాలను




అందజేసినారు. ఎండాకాలం దృష్ట్యా ఉపాధి హామీ పనులకు కూలీలకు రోజుకి 300 చొప్పున చెల్లించడం జరుగుతుందని ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఏ జి వసంత్, ఎఫ్ ఏ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ భద్రునాయక్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దయాకర్ రెడ్డి, బొర్రా రాజశేఖర్

కారేపల్లి, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామానికి చెందిన బాణోతు వీరభద్రమ్ కూతురు నందిత, కుమార్ వివాహం గురువారం జరిగింది. ఈ వివాహానికి



రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిఏ తుంబురు దయాకర్ రెడ్డి.మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ హాజరై నూతన వధువులను ఆశీర్వదించారు. పేరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బండారి నాగేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోతు దేవలనాయకు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు,మల్లెల నాగేశ్వర్ రావు,భాగ్యనగర్ ఏం.పి. టీ. సి.ఈశ్వరి నందరాజ్,గుగులోత్ శ్రీన,అజ్మీర నరేష్, గణపరపులక్ష్మి నారాయణ, హెమ లా నాయక్, షేరు,మల్లేష్, తొగర.శ్రీను,ధోనీ, కిషన్,సురేష్,మధ్యనపు సుధాకర్,వీరన్న,కిరణ్,దిలీప్,శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేసిను జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి.
ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లో నిర్వహించబడుచున్న ఎన్నికల కంట్రోల్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి,



కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను పరిశీలించారు. సి విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 30 ఫిర్యాదులు రాగా, పరిష్కరించినట్లు, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 40 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఎపిక్ కార్డులకు సంబంధించి 12, ఫారం-6 కు సంబంధించి 10, ఫారం-8 కు సంబంధించి 15, ఫారం-18 కు సంబంధించి 2, ఇతరాలు 1 ఉన్నట్లు వారు తెలిపారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్ట్, స్ట్రాంగ్ రూమ్ లపై నిఘా పెట్టాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రభుత్వ వాహనాలు, పోలీస్, అంబులెన్స్, అభ్యర్థుల, రాజకీయ పార్టీ ప్రతినిధుల వాహనాలు తనిఖీ చేసేలా చూడాలన్నారు.

ఈ సందర్భంగా శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.

# భక్తులే లక్ష్యంగా భద్రాద్రిలో ఆశీల దందా

**నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న వారిని ప్రశ్నించే భక్తులపైనే దాడులు,**

**ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారి?**

**ఎంట్రీ పాస్ కి డబ్బులు వసూలు చేస్తారు కానీ పార్కింగ్ కి స్థలం చూపించరు.**

**కాంట్రాక్టర్లు రింగ్ అవ్వటం కోసం రింగు తిప్పిన ఓ అధికారి?**

**పంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్న కొంతమంది అధికారుల తీరును వ్యతిరేకిస్తున్న భద్రాద్రి ప్రాంతవాసులు..**

భద్రాచలం నియోజకవర్గం లోని పర్ణశాల గ్రామ పంచాయతీ మరియు భద్రాచలం గ్రామ పంచాయతీకి ప్రతి సంవత్సరం నిర్వహించే అశీల వసూలు వేలంపాట గత కొద్ది రోజుల క్రితం ముగియనుండటంతో మార్చి 22న వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయా పంచాయతీ కార్యదర్శులు తెలియజేసిన నేపథ్యంలో ఆశావాహులు దరఖాస్తు చేసుకుని, దానికి సంబంధించిన డీడీలు బ్యాంకుల ద్వారా తీసి ఉన్నారు. కానీ భద్రాచలం పంచాయతీ సెక్రటరీ మార్చి 22న జరగాల్సిన పాటని కొన్ని అనివార్య కారణాల వలన అదే నెల 27వ తారీకు కి మార్చడం జరిగిందని ప్రకటించిన నేపథ్యంలో అందరూ ఆయన చెప్పిన సమయానికి పాట నిర్వహిస్తారని భావించారు. కానీ అనూహ్యంగా మరల 27వ తారీకు రోజున నిర్వహించే వేలం పాట కూడా రద్దు చేస్తున్నట్లు పాటకి ఒక రోజు ముందు రోజైనా 26వ తారీఖున తెలియజేశారు. దానికి కారణం ఎన్నికల కోడ్ అని వివరణ ఇచ్చుకున్నారు.ఇక్కడే ప్రజలకు కొన్ని అనుమానాలు తలెత్తడానికి కారణమయింది. మార్చి 22న వేలంపాట నిర్వహిస్తామన్నారు 27న నిర్వహిస్తామన్నారు ఈ రెండు తేదీలు ఎలక్షన్ కోడ్లోనే పంచాయతీ అధికారి ప్రకటించడం జరిగింది .రద్దు చేసింది కూడా ఎన్నికల కోడ్ లోనే. మరి వేలం పాట పెడతామన్న అధికారికి ప్రకటించినప్పుడు ఎన్నికల కోడ్ ఉంది తెలియదా అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పర్ణశాల పంచాయతీలో జరగవలసిన అశీల పాట యధావిధిగా అదే సమయానికి జరగడం, పాట దక్కించుకున్న గుత్తేదారుడు తన పనులు ప్రారంభించడం చూస్తే పర్ణశాలకు వర్తించని ఎన్నికల కోడ్ ,ఒకటే జిల్లాలో ఉన్న భద్రాచలానికి ఎలా వర్తిస్తుంది అని భద్రాద్రి ప్రాంతవాసులు ప్రశ్నిస్తున్నారు..దీనికి తోడు ఎన్నికల కోడ్ పూర్తి అయ్యేంతవరకు వేలం పాట జరగదని ఒక నిర్ణయానికి వచ్చిన ఆశావాహులు అనూహ్యంగా ఎవరికి సమాచారం ఇవ్వకుండా గతంలో అశీల పాట పాడుకున్న కాంట్రాక్టర్ ని కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం బయటకు పొక్కడంతో పలువురు పత్రికా విలేకరులు ఆరా తీయగా తెలిసిన విషయం ఏమిటంటే 40% అదనంగా ప్రస్తుతం కొనసాగుతున్న కాంట్రాక్టర్ ద్వారా పంచాయతీకి కట్టే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసి వచ్చింది .ఒకవేళ కొనసాగించాలన్న లేదా వేలంపాట పెట్టాలన్న పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయాల్సి ఉంది. అంతేకాకుండా గతంలో పాటలో పాల్గొని ప్రస్తుతం కాంట్రాక్ట్ దక్కించుకున్న కాంట్రాక్టర్ కి తర్వాత స్థానంలో ఉన్నవారికి మరల సంబంధించిన పనులను అప్పజెప్పాల్సి ఉంటుంది.కానీ ఈ తతంగం అంతా పూర్తిస్థాయిలో నిబంధనలకు లోబడి జరగలేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్ మరియు అతని తర్వాత

> **"ఇది నా కాలే... ఇది కూడా నా కాలే ...నా కాలు నా ఇష్టం. ఎక్కడైనా వేసుకుంటా... ఎలాగైనా దోచుకుంటా...." అనే విధంగా ఒక సినిమాలో ఒక హీరో చెప్పిన డైలాగ్ ఎంత ఫేమస్ అయిందో అదే తరహాలో భద్రాచలం నియోజకవర్గం లో జరుగుతున్న అశీల అక్రమ దందా కి సంబంధించిన విషయాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుంటే అసలు లోగుట్టు ఏంటో సామాన్యుడికి కూడా ఇట్టే అర్థమవుతుంది.**

స్థానంలో ఉన్న కాంట్రాక్టర్ని ఇద్దరిని కలిపి రింగుగా చేసి అశీల వసూలు పనులను ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్ కి కట్ట చెప్పటంలో ఒక అధికారి చక్రం తిప్పినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో పెద్ద మొత్తంలోనే డబ్బులు చేతులు మారాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు శ్రీరామనవమి సమీపించిన వేళ,రామాలయ దర్శనానికి వచ్చే భక్తులను ముక్కుపిండి వసూలు చేసి లక్షలు ఘటించాలని భావిస్తూ పాటని సొంతం చేసుకున్న కాంట్రాక్టర్ కి అధికారులే ఊతమిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది . నిబంధనలో చూపించిన రేట్ల కంటే అధికంగా వసూలు చేస్తూ, వాహనం పార్కింగ్ చేసిన దగ్గరకెళ్ళి మాత్రమే రసీదు ఇచ్చి డబ్బులు కట్టించుకునే నిబంధన ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి భద్రాచలం పట్టణంలో సీతారామచంద్ర స్వామి ఆలయానికి నలువైపులా ఐదు చోట్ల వసూలు చేసేందుకు కౌంటర్లు ఏర్పాటు చేసుకున్న తీరును చూస్తే అధికారుల యొక్క అండదండలు మెండుగానే ఉన్నట్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్న రామభక్తులు.

దక్షిణ అయోధ్య గా పేరుగాంచిన భద్రాచలంలో నిత్యం అనేక వేల మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని భక్తిపారవశ్యమవుతుంటారు. అటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు



కలగకుండా ఆలయ రమాదేవి అనేక సౌకర్యాలు కల్పిస్తూ, వివిధ విభాగాలను ప్రక్షాళన చేస్తూ ఆలయ అభివృద్ధికి మరియు భద్రాచలం ఖ్యాతి పెంచే ప్రయత్నం చేస్తుంటే, మరోపక్క భద్రాచలం పంచాయతీ పరిధిలో నిర్వహించిన అశీల పాటను పొందిన గుత్తేదారులు నిర్ణయించిన రుసుము కంటే



అధికంగా వసూలు చేస్తూ ,ప్రశ్నించిన భక్తుల పైన దాడులు చేపించడం నిత్యకృతిగా మారింది . పేరుకి పంచాయతీ అశీలు . కానీ వసూలు చేసేది ఆలయానికి నాలుగు వైపులా ఉన్న ప్రధాన మార్గాలను తమ అడ్డాలుగా చేసుకొని ,ప్రైవేటు వ్యక్తుల ద్వారా ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలను లక్ష్యంగా చేసుకొని, వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నారు. వాహనదారుడు కి ఇచ్చే రసీదులో ఎంట్రీ పాస్ రుసుము అని ఉంటుంది. కానీ ఆ ఎంట్రీ పాస్ తీసుకున్న వాహనదారుడు కి పార్కింగ్ స్థలం ఎక్కడుందో ఎవరు చూపించరు.

ఎందుకంటే పార్కింగ్ స్థలాన్ని ఎక్కడ కేటాయించలేదు .దీనివలన ఆలయ పరిసరాల్లో వాహనాలు ఎక్కడపడితే అక్కడ ఒక పద్ధతి లేకుండా దర్శనమిస్తూ ఉంటాయి. దీనివల్ల సాధారణ భక్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

దానికి సంబంధిత స్థానిక పంచాయతీ ఈవోని వివరణ కోరే ప్రయత్నం చేస్తే ఆయన ఎటువంటి స్పష్టమైన వివరణ ఇవ్వకపోగా, మీడియా వారికి ఎవరికీ నేను ఎటువంటి వివరణ అఫీషియల్ గా ఇవ్వలేను, అంటూ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. ఇకపోతే నిబంధనలతో







మాకేం పని అంటూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అశీల కాంట్రాక్టర్ వలన దేవస్థానానికి మరియు భద్రాచలానికి ఉన్న ఖ్యాతి దిగజారే ప్రమాదం ఉన్నందున గతంలోనే దేవాదాయ శాఖకి, జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసేటందుకు కూడా సిద్ధమైన భద్రాచల ఆలయ ఈవో రమాదేవి . అయినప్పటికీ మరల అదే కాంట్రాక్టర్ ని కొనసాగించడానికి అధికారులు అవలంబిస్తున్న విధానాల పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# గుప్త నిధుల కలకలం

- -కొమరారంలో తవ్వకాలు
- -గత 4 ఏళ్లుగా జరుగుతున్న తంతు..!
- -రూ. లక్షలు ఖర్చు..?
- -తూతుమంత్రంగా బైండోవర్ చేశారా...?
- -అసలు సూత్రదారులు ఎవరు...!
- -అమాయకులను తెర మీదకు తీసుకొచ్చరా..?
- -బడబాబులను తప్పిస్తున్నారా..?
- -ఓ పార్టీ నేత, ఓ కాంట్రాక్టర్ ఉన్నట్టు ప్రచారం..!
- -ఆ ప్రదేశంలో జంతువులను బలి ఇచ్చారా..?
- -పూర్తి స్థాయిలో విచారణ తప్పనిసరేనా..?

ఇల్లందు, ఏప్రిల్ 4, ప్రజాజ్యోతి:
మనిషి ఆశా జీవి అనేది వాస్తవం కానీ ఎలాంటి కష్టపడకుండా రూ. లక్షలు పెడితే రూ.కోట్లు వస్తాయంటే ఎంతటి సాహసానికైనా వెనుకాడడు. గత కొన్ని ఏళ్లుగా ఎదో ఒక చోట గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుగుతున్నాయానే విషయం మనం వింటూనే ఉన్నాము. ఇదే తరహాలో ఇల్లందు మండలంలోనీ కొమరారం గ్రామ సమీపంలో ఓ మామిడి తోటలో గుప్త నిధుల తవ్వకాలు జరిగినట్టు పక్కా సమాచారం. ఆ గుప్త నిధుల కోసం తవ్వకాలు ఉదయం పూటో... సాయంత్రం సమయంలో చేస్తే వేరే అనుకోవచ్చు.. కానీ అర్ధరాత్రి ఆ మామిడి తోటలో పూజలు చేయడంతో పాటు ఆ ప్రదేశంలో జంతువులను సైతం బలి చేసినట్టు జోరుగా ప్రచారం జరుగుతుంది. అనోటా.. ఈ నోటా బయటకు పోక్కడంతో ఘటన స్థలానికి పోలీసులు రంగప్రవేశం చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేయడం జరిగింది. అసలు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతుంటే ఘటన స్థలంలో దొరికిన వారిపై కేసు నమోదు చేయకుండా బైండోవర్ చేయడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు ఈ గుప్త నిధుల తవ్వకాలు వెనుక 3గురితో పాటు రాజకీయ నేతలు, కాంట్రాక్టర్లు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. అధికారులు సైతం వారిని



ఏమైనా కాపాడేందుకే బైండోవర్ చేసారా అనే అనుమానాలు ఆ గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా ఇలాంటి గుప్త నిధుల తవ్వకాలు పేరుతో చేస్తున్న పూజల వల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలుస్తుంది. ముఖ్యంగా గుప్త నిధుల తవ్వకాలకు అసలు సూత్రదారులు ఎవరనేది స్పష్టత రావాల్సి ఉంది. గుప్త నిధుల తవ్వకాలు కోసం రూ. లక్షల్లో ఖర్చు చేసినట్టు పక్కా సమాచారం. గుట్టుగా కొనసాగుతున్న గుప్త నిధుల తవ్వకాల రట్టు కావడంతో ఉన్నతాదికారులు పూర్తి స్థాయిలో విచారణ నిర్వహిస్తే మరిన్ని నిజాలు బహిర్గతం అవుతాయని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అంతరాష్ట్ర చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి.
చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, పోలీసు కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కల్లూరు మండలం పేరువంచ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ స్టేట్ (తెలంగాణ-ఏపీ సరిహద్దు) చెక్‌పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు. సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపీఎస్ పి. మౌనిక, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఏసీపీ రఘు, కల్లూరు మండల తహశీల్దారు సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్ అధికారులు, తదితరులు ఉన్నారు.



## పెసర పంట పరిశీలించిన వ్యవసాయ అధికారి బాలాజీ

కొణిజర్ల ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి
కొణిజర్ల మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామం లో వ్యవసాయ అధికారి బాలాజీ పెసర పంటను పరిశీలించారు. కొణిజర్ల మండలం కపరాలు పంట పెసర వేసి మంచి దిగుబడులు పొంది.జిల్లాకే ఆదర్శం గా నిలిచారు అని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా కొణిజర్ల రైతులు వానకాలం పెసరా, మినుములు వేసి రెండో పంట గా మొక్కజొన్న వేసే వారు అని. ఈ సంవత్సరం ఎన్ఎస్పి నీళ్లు రాకపోయినా పెసర వేసి మంచి దిగుబడులు పొందుతున్నారు, జిల్లాలో లోనే అత్యదికంగా అపారలు పండించే మండలం అంటే కొణిజర్ల అని చెప్పుకొనే విదంగా రైతులకు పెసర పండించారు అని వివరించారు. కొణిజర్ల మండలం లో సుమారుగా 1500 ఎకరాలు వరకు పెసర వేసినారు , జిల్లాలో అన్నీ మండలాలలో పెసర విత్తనాలకు %యూ% సీడ్ ఖమ్మం, లేదా ప్రవేట్ డీలర్స్ దెగ్గర విత్తనాలు కొంటారు కానీ కొణిజర్ల మండలం లో రైతులు రైతు నుండి ఇంకొక రైతు కొనుకుంటారు అని. దీని వలనా అమ్మే రైతుకు కూడా మంచి లాభం వస్తుంది, కొన్న రైతుకు కూడా మంచి విత్తనాలు కొనుకున్నట్టు ఉంటుంది వివారించారు. మండలం



లో 60% రైతులు విత్తనాలు ఒక రైతు నుండి ఇంకొక రైతు కొనుకుంటారు, పెసర కు పెట్టుబడి కూడా చాలా తక్కువ అవుతుంది..ఒక ఎకరాకు పెట్టుబడి సుమారుగా 9000 అవుతుంది... ఒక ఎకరాకు దిగుబడి 5 నుండి 7 క్యూంటాల్ వరకు దిగుబడులు వస్తున్నాయి, ఒక రైతుకు 5 క్యూంటాల్ వచ్చిన ఇప్పుడు మార్కెట్ లో ఒక క్యూంటాల్ పెసర 7800వరకు వుంది, అంటే ఒక రైతుకు పెట్టుబడి 9000 పోయిన ఎకరాకు 30000 నికర ఆదాయం మిగిలింది..80 నుండి 100 రోజులలో తక్కువ పెట్టుబడి తో మంచి లాభం చేకూరే పంట అంటే ఒక్క పెసర మాత్రమే, ఇప్పుడు వున్నా వాతావరణం పరిస్తులలో పంట మార్పిడిలో మంచి దిగుబడులు వచ్చే పంట ఒక్క పెసర మాత్రమే, అందుకే రైతులు వానాకాలం ప్రతి ని కూడా పక్కన పెట్టి పెసర వేశారు, మళ్ళీ వానకాలం వేసిన పెసర విత్తనాలను మళ్ళీ వేసంగి కి ఉంచాకొని మళ్ళీ తోట రైతులకు విత్తనాలు అమ్ముకొని మళ్ళీ ఆదాయం పోదు తున్నారు, అందుకే కొణిజర్ల రైతులు పెసర పంట వేసి జిల్లాకు ఆదర్శం గా నిలిచారు, ఇప్పుడు వున్నా పరిస్తులలో అపరాలు కి మంది డిమాండ్ వున్నా కూడా కొంత మంది రైతులు వానిధ్య పంటలకు మొగ్గు చూపి అధిక పెట్టుబడులు పెట్టి, దిగుబడులు రాక ఇబంది పడ్డ రైతులు వున్నారు.కానీ పెసర వేసినాక తక్కువ పెట్టుబడి తో మంచి దెగుబడులు పొందుతున్నారు, ఖమ్మం జిల్లాలో మొత్తం 8800 ఎకరాలు పెసర వేస్తే ఒక్క కొణిజర్ల లోనే 1500 ఎకరాలు పెసర వేసి పంట మంచి దిగుబడులు పొంది జిల్లాకే ఆదర్శం గా నిలిచారు అని వివరించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కొండమల్లేపల్లి ఎంపీపీ

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల పరిధిలోని కె.యం.ఆర్ గార్డెన్స్ వీరమళ్ళ



ఎల్లయ్య -జయమ్మ కుమార్తె రేఖ - మోహన్ గౌడ్ ల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ సురేష్, రమేష్ నాయక్ , నవకాంత్ ,జానీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యము అమ్మండి

### రైతులకు తహసిల్దార్ కృష్ణ సూచన

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 04, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తహసిల్దార్ ఎం కృష్ణ రైతులకు సూచించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు



కేంద్రాన్ని గురువారం తహసిల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు దళారీలకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని అన్నారు. మధ్య దళారీలు తక్కువ ధర ఇస్తారని, తూకంలో మోసం చేస్తారని దానివలన రైతులకు నష్టం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిర్ణయించిన ఎక్కువ ధరలు రైతులకు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో కార్యదర్శి బొడ్డుపల్లి శేఖర్, సిబ్బంది చిలువేరు శంకర్ యాదయ్య వెంకటేష్ రవి రైతులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

రాజ్యసభకు ఎంపిక చేసింది. 77 ఏళ్ల వయసులో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం కష్టమని భావించిన ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. యూపీలోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ ఎంపీగా ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్‌కి ఈ నియోజకవర్గం కంచుకోటలాంటిది. అయితే...ఈ సారి ఇక్కడ ఎవరిని బరిలోకి దింపాలన్న తర్జనభర్జన కొనసాగుతోంది. కాంగ్రెస్‌కి సొంతమైన ఈ నియోజకవర్గంలో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్‌కి వచ్చిన ఒకే ఒక సీటు రాయ్‌బరేలి మాత్రమే. ఇప్పుడు అది కూడా దక్కకుండా పోతుందేమోనన్న అనుమానాలు



వ్యక్తమవుతున్నాయి.
సోనియా ప్రమాణ స్వీకారంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఆమె కొత్త ప్రయాణం సాఫీగా సాగిపోవాలని కోరుకుంటున్నట్టు వెల్లడించారు. పార్టీ పార్లమెంటరీ వ్యవహారాల గురించి ఆమె విలువైన సలహాలు ఇస్తారని విశ్వసిస్తున్నట్టు తెలిపారు. లోక్‌సభ సభ్యురాలిగా దాదాపు 25 ఏళ్ల పాటు సేవలందించినట్టు గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యులుగా రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర గురువారం ప్రమాణస్వీకారం చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం ఉదయం ఆయన చేత ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ధనఖర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి పీయూష్ గోయల్, రాజ్యసభ సభ్యులు పలువురు రవిచంద్రకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇనుగుర్తి గ్రామంలో 1964 మార్చి 22న జన్మించిన వద్దిరాజు.. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వరంగల్ ఈస్ట్ స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. గతంలో బండ ప్రకాశ్ రాజ్యసభకు రాజీనామా చేయడం వల్ల ఖాళీ అయిన రాజ్యసభ సీటు వద్దిరాజును వరించిన విషయం తెలిసిందే. 2022 మే 24న ఈ పదవికి ఎన్నికైన వద్దిరాజు కేవలం రెండేండ్లే ఎంపీగా కొనసాగారు. ఇటీవలే వద్దిరాజు పదవీకాలం పూర్తవడంతో ఆయనకు మరోసారి కేసీఆర్ అవకాశం కల్పించారు.

## పలు జిల్లాలకు కొత్త కలెక్టర్లు,ఎస్పీలు

### పల్నాడు ఎస్పీగా బిందు మాధవ్

అమరావతి,ఏప్రిల్4( : ఏపీలో ముగ్గురు కలెక్టర్లు, ఐదుగురు ఎస్పీలపై ఎలక్షన్ కమిషన్ బదిలీ వేటు వేసిన నేపథ్యంలో ఆయా స్థానాల్లో కొత్తవారిని నియమించారు. అధికార వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న విపక్షాల ఫిర్యాదుతో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా బదిలీ అయినవారి స్థానంలో కొత్తవారిని నియమిస్తూ ఇసి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సాయంత్రంలోగా విధుల్లో హాజరు కావాలని ఆదేశించింది. కృష్ణా జిల్లా కలెక్టర్ గా డీకే బాలాజీ, అనంతపురం కలెక్టర్ గా వి.వినోద్ కుమార్, తిరుపతి కలెక్టర్ గా ప్రవీణ్ కుమార్ లను నియమించింది. కొత్త ఎస్పీల జాబితాలో చిత్తూరు ఎస్పీగా మణికంఠ, గుంటూరు రేంజ్ ఐజీగా సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ప్రకాశం ఎస్పీగా సునీల్, పల్నాడు ఎస్పీగా బింధు మాధవ్, అనంతపురం ఎస్పీగా అమిత్ బర్దార్,నెల్లూరు ఎస్పీగా ఆరీఫ్ లను నియమించింది ఈసీ. కొత్తగా నియమించబడ్డ కలెక్టర్లు, ఎస్పీలు ఏప్రిల్ 4వ తేదీ సాయంత్రం 8గంటల లోగా విధులకు హాజరు కావాలని ఆదేశించింది.

# నల్లగొండలో త్రిముఖపోరు!



మొదటిపేజీ తరువాయి..

కొనసాగింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 వేల 682 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు సెగ్మెంట్‌లకు గాను బిఆర్ఎస్ నుండి ఆరుగురు ఎంఎల్ఎలు గెలవగా, కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ ఒక్కరే గెలిచారు. అయినప్పటికీ ఎంఎల్ఎగా గెలిచిన ఉత్తమ్ నల్గొండ ఎంపిగా పోటీ చేసి విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెంగ్మెంట్‌లకుగాను ఆరు సెగ్మెంట్‌లలో ఎంఎల్ఎ గెలవగా, ఒక్క సెంగ్మెంట్‌లో మాత్రమే బిఆర్ఎస్ విజయం సాధించింది. ఇదిలా వుంటే బిజెపి సైతం సంప్రదాయానికి భిన్నంగా హుజూర్‌నగర్ బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎ శానంపూడి సైదిరెడ్డికి పార్టీ కండువా కప్పి నల్గొండ ఎంపి అభ్యర్థిగా ప్రకటించింది.ఈ అనూహ్య ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సైదిరెడ్డి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో కాంగ్రెస్ సీనియర్ నేత, పిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్గొండ ఎంపిగా ఎన్నియ్యారు. దీంతో ఆయన తన హుజూర్‌నగర్ ఎంఎల్ఎ సీటుకు రాజీనామా చేయడంతో వచ్చిన ఉప ఎన్నికలో అదే పార్టీ నుంచి ఉత్తమ్ సతీమణి పద్మావతి రెడ్డిని బరిలో నిలిపారు. అయితే గులాబీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి దాదాపు 44 వేల మెజార్టీతో పద్మావతి రెడ్డిపై గెలుపొంది రికార్డు సృష్టించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా ఓటమి చెందిన శానంపూడి సైదిరెడ్డిని బిజెపిలోకి ఆహ్వానించిన మరుచటిరోజే ఆయనకు నల్గొండ ఎంపి టికెట్ ప్రకటించారు. అయితే పార్టీ పెద్దల జోక్యంతో సైదిరెడ్డి పార్టీలోని అందరు నేతలను కలుపుకొని వెళ్ళడమే కాకుండా నల్గొండ మేనిఫెస్టోను రూపొందించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన గులాబీ పార్టీకి కీలకమైన పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయడానికి ముఖ్యమైన నాయకులందరూ ముఖం చాటేస్తున్నారు. కాగా, మాజీ ఎంఎల్ఎ కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డి ఎన్నికల బరిలో దిగేందుకు ముందుకు వచ్చారు. అంతకుముందు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా సొంత పార్టీ నేతలే తీవ్రంగా వ్యతిరేకించడంతో ఆయన వెనక్కి తగ్గారు. తరువాత మాజీ ఎంఎల్‌సి తేరా చిన్నపరెడ్డి పేరు వినిపించినా లిక్కర్ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అరెస్టు సహా ఇతర రాజకీయ పరిణామాలతో ఆయన ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ప్రస్తుతం తేరా చిన్నపరెడ్డి బిజెపి వైపు చూస్తున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే కంచర్ల కృష్ణారెడ్డిని నల్గొండ ఎంపి అభ్యర్థిగా గులాబీ అధినేత కెసిఆర్ ప్రకటించారు. 2022లో మునుగోడు ఉప ఎన్నికలో, ఆ తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు టికెట్ కోసం కంచర్ల కృష్ణా రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. అప్పటి రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఆయనకు టికెట్ దక్కలేదు. మొత్తానికి నల్గొండ పార్లమెంటు అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిని ప్ర కటించడంతో ఇకపై ముఖ్య కార్యకర్తల సమావేశాలు సహా నియోజకవర్గాల వారీగా సభలు, సమావేశాలతో ముందుకెళ్ళాలని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి.

## జపాన్‌లో భారీ భూకంపం..

మొదటిపేజీ తరువాయి..
భాగంగా బుధవారం ఉదయం తెల్లవారుజామున తైవాన్ లో ఓ శక్తిమంతమైన భూకంపం వణికించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా జపాన్ దేశంలో కూడా భూకంపం సంభవించింది. నేటి ఉదయం హొన్షు తూర్పు తీరంలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు యూరోపియన్ %--% మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ వివరాలను వెల్లడించింది. ఈ భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.3గా నమోదైనట్లు వెల్లడించింది.తాజాగా సమభావనిచ్చిన ఈ భూకంపం భూమికి 32 కి.మీ. లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఇకపోతే, ఈ సంఘటనలో ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు. జపాన్ రాజధాని 'టోక్యో' నగరంలో కూడా ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు అక్కడి స్థానిక మీడియా వెల్లడించింది. ఇక, తైవాన్ లో బుధవారం ఉదయం నాడు భారీ భూకంపం సంభవించిన విషయం మనకు తెలిసిందే. ఈ భూకంపం రిక్టర్ స్కేలుపై 7.2 తీవ్రతతో సంభవించినట్టు తైవాన్ భూకంప పరిశీలన సంస్థ తెలపగా, 7.4 తీవ్రతతో నమోదైనట్టు అమెరికా జియాలాజికల్ సర్వే మరో రిపోర్ట్ ఇచ్చింది.

## మద్యం కేసులో అసలు సూత్రధారి కవితే

మొదటిపేజీ తరువాయి..
పూర్తయ్యాయి అని ఈడీ తెలిపింది. వాదనల అనంతరం రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వు చేసింది. సోమవారం తీర్పు వెలువరించనున్నట్టు న్యాయమూర్తి తెలిపారు. ఏప్రిల్ 20న రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు వింటామని కోర్టు తెలిపింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఎమ్మెల్సీ కవిత అని ఆరోపించారు. కుమారుడికి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఒక పిటిషన్, మధ్యంతర బెయిల్‌పై ఒక పిటిషన్‌పై విదానలు వినిపిస్తున్నారు అభిషేక్ మను సింఘ్వి. బెయిల్ పిటిషన్‌పై వాదనల సందర్భంగా ఈడీ తన వాదనలు బలంగా వినిపించింది. అవినీతి కార్యకలాపాల్లో ఉన్న మహిళకు బెయిల్ ఇవ్వకూడదని ఈడీ బలంగా వాదించింది. ఒకవేళ బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలియజేసింది. కవితకు వ్యతిరేకంగా అనేక ఆధారాలు ఉన్నాయని ఈడీ స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్‌ను ప్లాన్ చేసిందే కవిత అని ఆరోపించారు. ఫోన్ డేటా మొత్తాన్ని డిలీట్ చేశారని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేదన్నారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారని ఆరోపించారు. అంతేకాదు.. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను ఈడీ తరపు న్యాయవాది జడ్జికి సమర్పించారు. తిహార్ జైలులో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో ఊరట లభించింది. జైలులో ఉన్న ఆయనను సీఎం పదవి నుంచి తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు గురువారం రోజున తిరస్కరించింది. సీఎం పదవిలో కొనసాగాలా వద్ద అనే అంశం కేజ్రీవాల్ వ్యక్తిగతంగా నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది కోర్టు తెలిపింది.
ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ కస్టడీలో ఉన్నందున కేజ్రీవాల్‌ను సీఎం పదవి నుంచి తొలగించాలని కోరుతూ వారం రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది.హిందూ సేన జాతీయ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త విష్ణు గుప్తా ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ అంశంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. దీనిపై దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ లేదా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోడాతో కూడిన బెంచ్ తెలిపింది. దీంతో జైలు నుంచే బాధ్యతలు నిర్వర్తించే అవకాశం కేజ్రీవాల్‌కు కలిగింది. కాగా ఢిల్లీ సీఎంగా కేజ్రీవాల్‌ను తొలగించాలంటూ పిల్ దాఖలు కావడం ఇది రెండోసారి కావడం గమనార్హం. . సూరజ్ సింగ్ యాదవ్ అనే వ్యక్తి మార్చి28న పిటిషన్ దాఖలు చేయగా దానిని న్యాయస్థానం కొట్టివేసింది.

## పవన్ కార్యకర్తలను కలుసుకోరు

### ముద్రగడ పద్మానాభం ఆరోపణలు

కాకినాడ,ఏప్రిల్4 ): జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం మండిపడ్డారు. కార్యకర్తలను ఆయన దగ్గరకు కూడా రానివ్వడని చెప్పారు. పవన్‌కు కార్యకర్తలు వచ్చి షేక్‌హ్యాండ్ ఇవ్వకూడదని.. వారిని అడ్డుకునేందుకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున జీతాలిచ్చి బౌన్సర్లను పెట్టుకున్నారని తెలిపారు. రోజుకు మూడు షిఫ్టుల్లో ఆ బౌన్సర్లు పనిచేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ముట్టుకోకూడదని.. షేక్‌హ్యాండ్ ఇవ్వకూడదనే పవన్ కళ్యాణ్.. బ్లేడ్‌బ్యాచ్ వచ్చేస్తోందంటూ పవన్ నెపం వేయడం హాస్యాస్పదంగా ఉందని ఆరోపించారు. ప్రజల దగ్గరకు రాలేనప్పుడు పవన్ కళ్యాణ్‌కు రాజకీయాలు ఎందుకని ప్రశ్నించారు. తామంతా ప్రజల్లోనే తిరుగుతున్నాం కాదా.. తమపై బ్లేడ్ బ్యాచ్ దాడులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పిరికితనం, చేతకానితనంతోనే పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు. కార్యకర్తలను దగ్గరకు కూడా రానివ్వడని చెప్పారు. పవన్ చుట్టూ రోజుకు మూడు షిఫ్టుల్లో బౌన్సర్లు పనిచేస్తున్నారని తెలిపారు. చుట్టూ బౌన్సర్లను పెట్టుకున్న పవన్ కళ్యాణ్.. బ్లేడ్ బ్యాచ్ అంటూ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. పిరికితనం, చేతకానితనంతోనే పవన్ వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు.

## సందేశ్‌ఖాళీ ఘటనపై హైకోర్టు ఆగ్రహం

**ప్రభుత్వానికి ఇది సిగ్గుచేటన్న ధర్మాసనం**
**టీఎంసీ నేత షేక్ షాజహాన్ అకృత్యాలపై మండిపాటు**
**నిందితుడిని పట్టుకునేందుకు 55 రోజులు కాలయపాన**
**మమతా బెనర్జీ ప్రభుత్వ తీరుపై ఆక్షేపణ**

కోల్‌కతా,ఏప్రిల్4: పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై కోల్‌కతా హైకోర్టు గురువారం నాడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సందేశ్‌ఖాళి ఘటనకు సంబంధించి అఫిడవిట్లపై చీఫ్ జస్టిస్ టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. సందేశ్‌ఖాళిలో టీఎంసీ నేత షేక్ షాజహాన్, అతని అనుచరులు దోపిడీ, భూ కబ్జా, లైంగిక వేధింపుల గురించి బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. షాజహాన్ నుంచి టీఎంసీ ప్రభుత్వం కాపాడటం సరికాదని అభిప్రాయ పడింది. 'సందేశ్ ఖాళిలో జరిగిన దారుణాలపై దాఖలైన ఒక్క అఫిడవిట్ నిజమైనా సరే సిగ్గుచేటు. పశ్చిమ బెంగాల్‌లో అసలు మహిళలకు రక్షణ ఉందా..? మహిళల వేధింపులకు సంబంధించి ఒక్క అఫిడవిట్ రుజువు అయినా సరే రాష్ట్రానికి ఉన్న పేరు పోతుంది. ఇందుకు సందేశ్ ఖాళి జిల్లా యంత్రాంగం, అధికార పార్టీ నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుంది అని' చీఫ్ జస్టిస్ టీఎస్ శివజ్ఞానం ఆగ్రహం వ్యక్తం చేశారు. సందేశ్ ఖాళిలో జరిగిన దారుణాలు వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రధాన నిందితుడు షేక్ షాజహాన్‌ను అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా ఉన్నారు. అన్ని వర్గాల నుంచి ఒత్తిడి రావడంతో 55 రోజుల తర్వాత



అరెస్ట్ చేశారు. ఆ అంశంపై సీజే శివజ్ఞానం మండిపడ్డారు. 'నిందితుడుని పట్టుకునేందుకు ఇంత సమయం ఎందుకు పట్టింది. షాజహాన్‌ను పట్టుకునేందుకు 55 రోజులు ఎక్కడ పరుగెత్తారు. దాగుడు మూతలు ఎక్కడ ఆడారు. మీరు కళ్లు మూసుకుంటే ప్రపంచం నల్లగా మారదు అని' సీజే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ లోని సందేశ్‌ఖాలీ గ్రామం ఇటీవల వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. అధికార తృణమూల్ కాంగ్రెస్ కు చెందిన షాజహాన్ షేక్, అతడి అనుచరులు.. మహిళలపై అకృత్యాలకు పాల్పడటమే గాక, వారి భూములను బలవంతంగా లాక్కొన్నట్లు వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ ఘటనలపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై కలకత్తా హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. పౌరుల భద్రతకు ముప్పు ఏర్పడితే.. అందుకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని స్పష్టంచేసింది. ఈ వివాదంపై దర్యాప్తు జరిపించాలని దాఖలైన అఫిడవిట్‌లపై స్పందిస్తూ.. 'అఫిడవిట్ లో పేర్కొన్న ఒక్క విషయం నిజమైనా, అందులో ఒక శాతం వాస్తవమున్నా అది సిగ్గుచేటు. అధికార పార్టీ, స్థానిక యంత్రాంగం అందుకు పూర్తి నైతిక బాధ్యత వహించాలి' అని ఘాటు వ్యాఖ్యలు చేసింది. అలాగే అరెస్టు తప్పించుకునేందుకు షాజహాన్ షేక్ కొంతకాలంపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. 55 రోజుల పాటు షాజహాన్ పరారీలో ఉండడంపై కోర్టు అసహనం వ్యక్తంచేసింది. ఫిబ్రవరి నెలలో పోలీసులు అతడిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఇదిలాఉంటే, షాజహాన్ అకృత్యాలకు ఎదురొడ్డి నిలిచిన రేఖా పత్రా.. అక్కడి మహిళలు చేపట్టిన ఆందోళనలకు నాయకత్వం వహించారు. అతడి అనుచరుల బెదిరింపులకు లొంగకుండా ధైర్యంగా ముందుకొచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడమే గాక.. కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ఆమెకు బెంగాల్‌లోని బసిర్‌హట్ స్థానం నుంచి భాజపా టికెట్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## ఆర్టికల్ 370 పునరుద్ధరిస్తాం

మొదటిపేజీ తరువాయి..
మేనిఫెస్టోలో పౌరసత్వ సవరణ చట్టంని కూడా రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. బీజేపీని ఓడించాలని, వామపక్షాలను బలోపేతం చేయాలని, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సీపీఎం ఓటర్లను కోరింది. పార్టీ తన మేనిఫెస్టోలో రాజకీయాల నుంచి మతం వేరు అనే సూత్రానికి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించింది. క్రూరమైన చట్టాల రద్దుకు సీపీఎం అండగా నిలుస్తుందని ప్రకటించింది. ద్వేషపూరిత ప్రసంగాలు, నేరాలకు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చేందుకు పోరాడుతామని తెలిపింది. అతి సంపన్నులపై పన్ను విధిస్తామని, సాధారణ సంపద పన్ను, వారసత్వ పన్నుపై చట్టాన్ని ప్రవేశపెడతామని హామీ ఇచ్చింది. ఉపాధి హామీ పథకం కోసం బడ్జెట్ కేటాయింపులు తప్పనిసరిగా రెట్టింపు చేయాలని మరియు పట్టణ ఉపాధికి హామీ ఇచ్చే కొత్త చట్టాన్ని తప్పనిసరిగా చట్టబద్ధం చేయాలని పార్టీ పేర్కొంది. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ, రాష్ట్రాల హక్కులకు హామీ ఇవ్వడంతో పాటు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు, ఎన్నికల సంస్కరణలు చేస్తామని పేర్కొంది. కేంద్రం విధించే సర్‌ఛార్జీలు మరియు సెస్‌ల వాటాతో సహా మొత్తం కేంద్ర పన్నుల వసూళ్లలో 50 శాతం రాష్ట్రాలకు పంపిణీ చేస్తామని పేర్కొంది. ముఖ్యమంత్రి ప్రతిపాదించిన ముగ్గురు వ్యక్తుల ప్యానెల్ ఆధ్వర్యంలో గవర్నర్ ఎంపిక చేస్తామని చెప్పింది. దేశంలో ఓబీసీలపై కులగణన నిర్వహిస్తామని, మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్ తక్షణమే అమలు చేస్తామని, నేరాల బాధితులైన మహిళలకు న్యాయప్రక్రియను బలోపేతం చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించింది. రాజకీయ పార్టీలకు కార్పొరేట్ విరాళాలనను నిషేధిస్తామని చెప్పింది.




## మరో రెండు స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన

**అవనగిడ్డ నుంచి మండలికి చోటు**
**రైల్వేకోడూరులో యనమల స్థానంలో అరవ శ్రీధర్ ఎంపిక**
**అధికారిక ప్రకటన విడుదల చేసిన జనసేన**

అమరావతి,ఏప్రిల్4 : ఎన్నికలు దగ్గరపడుతుంటంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొన్ఇన స్థానాల్లో మార్పులు చేర్పులు చేపట్టారు. తాజాగా తన పార్టీ నుంచి పోటీ చేయనున్న మరో ఇద్దరు అభ్యర్థుల పేర్లను ఖరారు చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ పేరును ప్రకటించారు. అలాగే రైల్వే కోడూరు అభ్యర్థిగా అరవ శ్రీధర్‌ను ఎంపిక చేశారు. వీరిద్ది ఎంపికపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. వీరి ఎంపికను ధృవీకరిస్తూ జనసేన అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, రైల్వే కోడూరు స్థానానికి ఇప్పటికే యనమల భాస్కరరావు పేరును ప్రకటించారు.
ఈయన అభ్యర్థిత్వంపై సర్వే నిర్వహించగా.. వ్యతిరేక ఫలితాలు వచ్చాయి. దాంతో అభ్యర్థి పేరును మార్చేశారు. భాస్కరరావు స్థానంలో అరవ శ్రీధర్‌ను ఎంచుకున్నారు. కాగా, మిగిలిపోయిన పాలకొండ అసెంబ్లీ స్థానానికి ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని జనసేన నాయకులు చెబుతున్నారు. అభ్యర్థిపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలను సేకరిస్తున్నారని, దాదాపు ఒక నిర్ణయానికి వచ్చేశారని అంటున్నారు. వీలైనంత త్వరగా పాలకొండ అభ్యర్థిని ప్రకటించేందుకు పార్టీ చీఫ్ సిద్ధంగా ఉన్నట్లు నేతలు చెబుతున్నారు. జనసేన, బీజేపీ, టీడీపీ పొత్తులో భాగంగా ఏపీలో 21 అసెంబ్లీ స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఒక్క స్థానానికి మినహా మిగిలిన అన్ని స్థానాలకు అభ్యర్థులను జనసేన ప్రకటించింది.

## వైసీపీకి ఆమంచి రాజీనామా

చీరాల,ఎప్రిల్4 : ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్ది.. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరింత రక్తికట్టిస్తున్నాయి. ముఖ్యంగా నేతల కప్పదాట్లు ఊపందుకున్నాయి. ఇప్పటికే అధికార పార్టీకి చెందిన కీలక నేతలు ఆ పార్టీని వీడగా.. మరికొందరు ఆ బాటలో నడుస్తున్నారు. తాజాగా వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్. వైసీపీకి రాజీనామా చేశారు. చీరాల వైసీపీ టిక్కెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆమంచి, అప్పటి నుంచి ఆయన పార్టీ మారాలని యోచిస్తున్నారు. తాజాగా తన నిర్ణయాన్ని ఖరారు చేసుకున్నారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు.. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆమంచి కృష్ణ మోహన్ తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967